

State Council of Educational Research and Training
Andhra Pradesh

GOVERNMENT OF ANDHRA PRADESH Democratic Politics-I TEXTBOOK CLASS-10 SCERT

DEPARTMENT OF SCHOOL EDUCATION
GOVERNMENT OF ANDHRA PRADESH

# Democratic Politics-II

## ప్రజాస్వామ్య రాజకీయాలు – II

TEXTBOOK

**CLASS-10**




विद्यया ऽमृतमश्नुते

एन सी ई आर टी
NCERT

1072

**Free distribution by Samagra Shiksha, Government of Andhra Pradesh**

Social Science

# Democratic Politics - II

## Textbook in Political Science for Class X


**Text Book Development Committee**

Sri **Praveen Prakash** IAS
Principal Secretary to Government
Department of School Education, AP

Sri. **S. Suresh Kumar** IAS
Commissioner of School Education , AP

Sri. **B. Srinivasa Rao** IAS
State Project Director, Samagra Shiksha, AP

Sri. **K. Ravindranath Reddy** MA., B.Ed.
Director, Government Textbook Press, AP

Dr. **B. Pratap Reddy** MA., B.Ed., Ph.D.
Director, SCERT, AP

**Programme Co-ordinator**

Dr. **G. Kesava Reddy,** MSc, MSc, MEd, MPhil, PhD
Prof. C&T, SCERT, AP

**Overall Subject Co-ordinator**

Dr. **K. Saritha** M.A, M.A, M.Sc, M.Ed, M.Phil, PhD
Prof. T.E, SCERT, AP

**Subject Co-ordinator**

Smt. **T.L Sailaja** M.A(Pol), M.A(Eng), B.Ed, M.Phil., M.L.I.Sc
Faculty, SCERT-AP



**State Council of Educational Research & Training**
**Andhra Pradesh**

**Published by Government of Andhra Pradesh, Amaravati.**

© Government of Andhra Pradesh, Amaravati

*First Published 2024*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copyright holder of this book is the Commissioner of School Education, Amaravati, Andhra Pradesh.

This book has been printed on 70 G.S.M. SS Maplitho
Title Page 200 G.S.M. White Art Card

**Free distribution by Samagra Shiksha, Government of Andhra Pradesh**

Printed in India
at the A.P. Govt. Text Book Press
Amaravati
Andhra Pradesh

## Technical Co-ordinator

Dr. **Ch.V.S. Ramesh Kumar**
Faculty, SCERT-AP

## Translation Editors

Sri **Manyam Murali** (SA)
ZPHS, Billalavalasa, Bondapalli (M),
Vizianagaram Dist.

Sri **B.V. Sridhar Babu** SA
ZPHS, Narasapuram, Vissannapeta
Mandal, Krishna Dist.

Smt **G.K. Padmaja**
Faculty, SCERT-AP

## Translators

Smt. **Y. Annapurna Mahalakshmi**
Gr-II GHM"VZPHS, Ithavaram,
Nandigama Mandal

Sri **R. Raghavaiah**
ZPHS, Mutukula, Pullalacheruvu (M),
Prakasam Dist

Sri **K. Suresh**
SA (Social Studies), ZPHS, Urandur,
Srikalahasti (M),Tirupati Dist

Sri **P. Pushpendra Reddy**
SA (Social Studies), ZPHS, Chintayapalem,
Karlapalem (M), Bapatla Dist

Sri **MVR Narasimha Rao**
SA (Social Studies), ZPHS, Penugolanu,
Gampalagudem (M), NTR Dist

Smt. **V. Latha**
Crt -(Social studies),
KGBV, yerravaripalem,
Thirupathi Dist



**DTP & Layout Designing : Durga Graphics, Bapatla.**

# Foreword

The National Curriculum Framework (NCF), 2005, recommends that children's life at school must be linked to their life outside the school. This principle marks a departure from the legacy of bookish learning which continues to shape our system and causes a gap between the school, home and community. The syllabi and textbooks developed on the basis of NCF signify an attempt to implement this basic idea. They also attempt to discourage rote learning and the maintenance of sharp boundaries between different subject areas. We hope these measures will take us significantly further in the direction of a child-centred system of education outlined in the National Policy on Education (1986).

The success of this effort depends on the steps that school principals and teachers will take to encourage children to reflect on their own learning and to pursue imaginative activities and questions. We must recognise that given space, time and freedom, children generate new knowledge by engaging with the information passed on to them by adults. Treating the prescribed textbook as the sole basis of examination is one of the key reasons why other resources and sites of learning are ignored. Inculcating creativity and initiative is possible if we perceive and treat children as participants in learning, not as receivers of a fixed body of knowledge.

These aims imply considerable change in school routines and mode of functioning. Flexibility in the daily timetable is as necessary as rigour in implementing the annual calendar so that the required number of teaching days is actually devoted to teaching. The methods used for teaching and evaluation will also determine how effective this textbook proves for making children's life at school a happy experience, rather than a source of stress or boredom. Syllabus designers have tried to address the problem of curricular burden by restructuring and reorienting knowledge at different stages with greater consideration for child psychology and the time available for teaching. The textbook attempts to enhance this endeavour by giving higher priority and space to opportunities for contemplation and wondering, discussion in small groups, and activities requiring hands-on experience.

The National Council of Educational Research and Training (NCERT) appreciates the hard work done by the textbook development committee responsible for this book. We wish to thank the Chairperson of the advisory group in Social Sciences, Professor Hari Vasudevan. We also wish to thank the Chief Advisors for this book, Professors Yogendra Yadav and Suhas Palshikar along with Advisor for this book, Professor K. C. Suri for guiding the work of this committee. Several teachers contributed to the development of this textbook; we are grateful to their principals for making this possible. We are indebted to the institutions and organisations which have generously permitted us to draw upon their resources, material and personnel. We are especially grateful to the members of the National Monitoring Committee, appointed by the Department of Secondary and Higher Education, Ministry of Human Resource Development under the Chairmanship of Professor Mrinal Miri and Professor G.P. Deshpande, for their valuable time and contribution. As an organisation committed to systemic reform and continuous improvement in the quality of its products, NCERT welcomes comments and suggestions which will enable us to undertake further revision and refinement.

Director
National Council of Educational
Research and Training

# Foreword

The Government of Andhra Pradesh has ushered in a new era in school education with comprehensive curricular reforms implemented from the academic year 2020-21. The primary goal is to enhance children's learning outcomes by focusing on building a robust foundational understanding and fostering an environment conducive to effective teaching and learning. To achieve this, the government has adopted the NCERT curriculum from Class 8th onwards, aligning with global standards.

As part of these curriculum reforms, NCERT textbooks have been translated into Telugu and printed as bilingual textbooks, ensuring accessibility for all students. QR codes have been incorporated at the beginning of each lesson to enrich the content and facilitate learning beyond the classroom. The lessons are structured around themes such as Power Sharing, Federalism, Gender, Religion and Caste, Political Parties and Outcomes of Democracy, provide students with a nuanced understanding of governance structures, societal dynamics, and political processes, empowering them to engage critically with the complexities of democratic systems. To reinforce concepts, various projects and activities are included to instill a research-oriented approach. Each lesson is adorned with eye-catching illustrations to engage students, and key vocabulary is presented under "Key Words," while salient features are summarized under the title "What You Have Learnt" for a quick review of essential concepts. Recapitulation questions are framed for each lesson to ensure a solid understanding of concepts and to develop competencies necessary for project works and mapping exercises. An effort has been made to connect the concepts with real-life events, promoting a deeper understanding of geographical resources through "Extended Learning - Activities and Projects."

We are grateful to Honourable Chief Minister, Government of Andhra Pradesh,Sri Y.S. Jagan Mohan Reddy for being our source of inspiration to carry out this extensivereform in the education department. We extend our gratitude to Hon'ble Minister forEducation, Government of Andhra Pradesh, Sri Botcha Satyanarayana for striving towards qualitative education. Our special thanks to Sri Praveen Prakash IAS, Principle Secretary to Government, School Education Department, Andhra Pradesh and Sri S. Suresh Kumar, IAS, Commissioner of School Education, Andhra Pradesh, Sri B. Srinivas Rao IAS, State Project Director, Samagra Shiksha, Andhra Pradesh.

We convey our special thanks to the NCERT for their cooperation and assistance in adopting their curriculum. We also thank our co-ordinators, editors, translators and layout designers for their contribution in the development of this textbook. We inviteconstructive feedback from the teachers and the parents in further refinement of the textbook.

***Dr. B. Pratap Reddy***
Director
SCERT – Andhra Pradesh

# Textbook Development Committee

Chairperson, Advisory Committee for Textbooks at the Secondary Level

Hari Vasudevan, Professor, Department History, University of Calcutta, Kolkata

Chief Advisors

Yogendra Yadav, Senior Fellow, Centre for the Study of Developing Societies, Delhi

Suhas Palshikar, Professor, Department of Politics and Public Administration, University of Pune, Pune

Advisor

K. C. Suri, Professor, Department of Political Science, University of Hyderabad, Hyderabad

# Members

Sanjyot Apte, Senior Lecturer, Department of Politics, S. P. College, Pune

Rajeev Bhargava, Senior Fellow, Centre for the Study of Developing Societies, Delhi

Peter R. deSouza, Senior Fellow, Centre for the Study of Developing Societies, Delhi

Alex M. George, Independent Researcher, Eruvatty, District Kannur, Kerala

Malini Ghose, Nirantar, Center for Gender and Education, New Delhi

Manish Jain, Researcher, University of Delhi, Delhi

Suman Lata, Senior Lecturer, Department of Education, Gargi College, University of Delhi, Delhi

Pratap Bhanu Mehta, President and Chief Executive, Center for Policy Research, New Delhi

Nivedita Menon, Reader, Department of Political Science, Faculty of Arts, University of Delhi, Delhi

Radhika Menon, Lecturer, Department of Education, Mata Sunderi College, University of Delhi, Delhi

Sanjeeb Mukherjee, Senior Lecturer, Department of Political Science, Calcutta University, Kolkata

Priyavadan Patel, Professor, Department of Political Science, M. S. University, Vadodara

Malla V. S. V. Prasad, Lecturer, DESSH, NCERT, New Delhi

Pankaj Pushkar, Senior Lecturer, Lokniti, Centre for the Study of Developing Societies, Delhi

Madan Lal Sawhney, PGT (Pol. Sc.), Govt. Sr. Sec. School, Sec. VII, R.K. Puram, New Delhi

Anuradha Sen, Principal, The Srijan School, Model Town III, Delhi

Meenakshi Tandon, PGT (Pol. Sc.), Sardar Patel Vidyalaya, Lodhi Road, New Delhi

## Coordinator

Sanjay Dubey, Reader, DESSH, NCERT, New Delhi

# Contents


## Unit I

### Chapter 1
Power-sharing 2
అధికార విభజన

### Chapter 2
Federalism 26
సమాఖ్యవాదం

## Unit II

### Chapter 3
Gender, Religion and Caste 58
లింగం, మతం మరియు కులం

## Unit III

### Chapter 4
Political Parties 92
రాజకీయ పార్టీలు

## Unit IV

### Chapter 5
Outcomes of Democracy 126
ప్రజాస్వామ్య ఫలితాలు




N8S7X6

Teacher corner

X5G7B5

Student corner



Chapter 1.indd 1 2/21/2024 12:04:15 PM

# Power-sharing

1072CH01

## Chapter 1

## Overview

With this chapter, we resume the tour of democracy that we started last year. We noted last year that in a democracy all power does not rest with any one organ of the government. An intelligent sharing of power among legislature, executive and judiciary is very important to the design of a democracy. In this and the next two chapters, we carry this idea of power-sharing forward. We start with two stories from Belgium and Sri Lanka. Both these stories are about how democracies handle demands for power-sharing. The stories yield some general conclusions about the need for power-sharing in democracy. This allows us to discuss various forms of power-sharing that will be taken up in the following two chapters.


Chapter 1.indd 2 2/21/2024 12:04:16 PM

# అధికార విభజన

P3K1Y6

అధ్యాయం 1

## అవలోకనం

ఈ అధ్యాయంతో మనం గత సంవత్సరం ప్రారంభించిన ప్రజాస్వామ్యం గురించిన అంశాలను కొనసాగిద్దాం. ప్రజాస్వామ్యంలో అన్ని అధికారాలూ ప్రభుత్వంలోని ఏ ఒక్క అంగానికీ ఇవ్వబడవని గత ఏడాదే తెలుసుకున్నాం. ప్రజాస్వామ్య రూపకల్పనకు శాసన నిర్మాణ శాఖ, కార్యనిర్వాహక శాఖ మరియు న్యాయ శాఖల మధ్య సరైన పద్ధతిలో అధికార విభజన చేయడం చాలా అవసరం. ఈ అధ్యాయంలోనూ, తరువాత వచ్చే రెండు అధ్యాయాలలోనూ ఈ అధికార విభజన అనే భావనను ముందుకు తీసుకువెళ్దాం. మనం బెల్జియం, శ్రీలంక దేశాల కథనాలతో దీనిని ప్రారంభిద్దాం. ఈ రెండు కథనాలు అధికార విభజన డిమాండ్‌ను ప్రజాస్వామ్యాలు ఎలా ఎదుర్కొన్నాయనే దాని గురించి ఉంటాయి. ఈ కథనాలు ప్రజాస్వామ్యంలో అధికార విభజన అవసరాన్ని గూర్చి కొన్ని సాధారణ నిర్ధారణలను అందిస్తాయి. ఇది మనకు వివిధ రకాల అధికార విభజనల గురించి చర్చించడానికి అవకాశం కల్పిస్తుంది. రాబోయే రెండు అధ్యాయాలలో దానిని గురించి తెలుసుకుంటాం.



Chapter 1.indd 3 2/21/2024 12:04:16 PM


# Belgium and Sri Lanka

Belgium is a small country in Europe, smaller in area than the state of Haryana. It has borders with France, the Netherlands, Germany and Luxembourg. It has a population of a little over one crore, about half the population of Haryana. The ETHNIC composition of this small country is very complex. Of the country's total population, 59 per cent lives in the Flemish region and speaks Dutch language. Another 40 per cent people live in the Wallonia region and speak French. Remaining one per cent of the Belgians speak German. In the capital city Brussels, 80 per cent people speak French while 20 per cent are Dutch-speaking.

The minority French-speaking community was relatively rich and powerful. This was resented by the Dutch-speaking community who got the benefit of economic development and education much later. This led to tensions between the Dutch-speaking and French-speaking communities during the 1950s and 1960s. The tension between the two communities was more acute in Brussels. Brussels presented a special problem: the Dutch-speaking people constituted a majority in the country, but a minority in the capital.


Let us compare this to the situation in another country. Sri Lanka is an island nation, just a few kilometres off the southern coast of Tamil Nadu. It has about two crore people, about the same as in Haryana. Like other nations in the South Asia region, Sri Lanka has a diverse population. The major social groups are the Sinhala-speakers (74 per cent) and the Tamil-speakers (18 per cent). Among Tamils there are two sub-groups. Tamil natives of the country are called 'Sri Lankan Tamils' (13 per cent). The rest, whose forefathers came from India as plantation workers during

I have a simple equation in mind. Sharing power = dividing power = weakening the country. Why do we start by talking of this?




**Glossary**

*Ethnic*: A social division based on shared culture. People belonging to the same ethnic group believe in their common descent because of similarities of physical type or of culture or both. They need not always have the same religion or nationality.




Communities and regions of Belgium

*Look at the maps of Belgium and Sri Lanka. In which region, do you find concentration of different communities?*

For more details, visit https://www.belgium.be/en


Chapter 1.indd 4 2/21/2024 12:04:16 PM


## బెల్జియం, శ్రీలంక


బెల్జియం ఐరోపాలోని ఒక చిన్న దేశం. హర్యానా రాష్ట్రం కంటే విస్తీర్ణంలో చిన్నది. దీనికి ఫ్రాన్స్, నెదర్లాండ్స్, జర్మనీ మరియు లక్సెంబర్గ్ దేశాలతో సరిహద్దులు ఉన్నాయి. ఇది ఒక కోటి కంటే కొంచెం ఎక్కువ జనాభాను, హర్యానా జనాభాలో సుమారుగా సగం జనాభాను కలిగి ఉంది. ఈ చిన్న దేశం యొక్క **జాతుల** కూర్పు చాలా క్లిష్టమైనది. దేశం మొత్తం జనాభాలో 59 శాతం మంది ఫ్లెమిష్ ప్రాంతంలో నివసిస్తూ, డచ్ భాష మాట్లాడతారు. మరో 40 శాతం మంది ప్రజలు వాలోనియా ప్రాంతంలో నివసిస్తూ, ఫ్రెంచ్ భాష మాట్లాడతారు. మిగిలిన ఒక శాతం బెల్జియన్లు జర్మన్ భాష మాట్లాడతారు. రాజధాని నగరమైన బ్రస్సెల్స్‌లో 80 శాతం ప్రజలు ఫ్రెంచ్ భాష మాట్లాడితే, 20 శాతం మంది డచ్ భాష మాట్లాడతారు.

అల్ప సంఖ్యాకులైన ఈ ఫ్రెంచ్ భాష మాట్లాడే సమూహం మిగతావారి కంటే ధనవంతులు, శక్తివంతులు. దీని వలన చాలా ఆలస్యంగా ఆర్థిక అభివృద్ధి, విద్యను పొందిన డచ్ భాష మాట్లాడే ప్రజలు ఆగ్రహానికి లోనయ్యారు. ఇది 1950లలో, 1960లలో, డచ్ భాష మాట్లాడే, ఫ్రెంచ్ భాష మాట్లాడే ప్రజల మధ్య ఉద్రిక్తతలకు దారితీసింది. బ్రస్సెల్స్‌లో రెండు సమూహాల మధ్య ఉద్రిక్తత మరింత తీవ్రంగా ఉండేది. బ్రస్సెల్స్‌లో ఒక ప్రత్యేక సమస్య ప్రారంభమైంది: డచ్ భాష మాట్లాడే ప్రజలు దేశంలో అధిక సంఖ్యాకులు కాగా రాజధాని నగరంలో మాత్రం అల్ప సంఖ్యాకులు.

మనం వేరే దేశంలోని పరిస్థితులతో దీన్ని పోల్చి చూద్దాం. శ్రీలంక ఒక ద్వీప దేశం. ఇది తమిళనాడు యొక్క దక్షిణ తీరానికి కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉంది. హర్యానాలో మాదిరిగానే ఈ దేశంలో కూడా దాదాపు రెండు కోట్ల మంది జనాభా ఉన్నారు. దక్షిణాసియా ప్రాంతంలోని ఇతర దేశాల మాదిరిగానే శ్రీలంకలో కూడా వైవిధ్యంతో కూడిన జనాభా ఉంది. సింహళ భాషీయులు (74 శాతం), తమిళ భాషీయులు (18 శాతం) ఇక్కడి ప్రధాన సామాజిక సమూహాలు. తమిళులలో రెండు ఉప సమూహాలు ఉన్నాయి. దేశంలోని తమిళ స్థానికులను 'శ్రీలంక తమిళులు' (13 శాతం) అని అంటారు. మిగిలినవారి పూర్వీకులు వలస పాలనా కాలంలో తోటలలో కార్మికులుగా పనిచేయడానికి భారతదేశం నుండి

నా దృష్టిలో ఒక సాధారణ సమీకరణం ఉంది.
అధికార భాగస్వామ్యం = విభజించే శక్తి = దేశాన్ని బలహీనపరచడం.
మనం దీని గురించి మాట్లాడటాన్ని ఎందుకు ప్రారంభించాలి?





బెల్జియంలోని సమూహాలు, వారు నివసించిన ప్రాంతాలు

*బెల్జియం, శ్రీలంక పటాలను చూడండి. వివిధ సమూహాల ప్రజలు ఏ ప్రాంతంలో ఎక్కువగా నివసిస్తున్నారు?*

మరిన్ని వివరాల కోసం https://www.belgium.be/en ని సందర్శించండి.

### పద కోశం

***జాతి:*** ఉమ్మడి సంస్కృతిపై ఆధారపడిన సామాజిక విభజన. ఒకే జాతీయ సమూహానికి చెందిన ప్రజలు తాము ఒకే సంతతికి చెందిన వారిమని భావిస్తారు. వారి భౌతిక మరియు సాంస్కృతిక లేక రెండింటిలోనూ పోలికలు ఉండడమే దీనికి కారణం. వారు ఒకే మతం లేదా జాతివారు అయి ఉండనవసరం లేదు.





Chapter 1.indd 5 2/21/2024 12:04:16 PM

colonial period, are called 'Indian Tamils'. As you can see from the map, Sri Lankan Tamils are concentrated in the north and east of the country. Most of the Sinhala-speaking people are Buddhists, while most of the Tamils are Hindus or Muslims. There are about 7 per cent Christians, who are both Tamil and Sinhala.


Just imagine what could happen in situations like this. In Belgium, the Dutch community could take advantage of its numeric majority and force its will on the French and German-speaking population. This would push the conflict among communities further. This could lead to a very messy partition of the country; both the sides would claim control over Brussels. In Sri Lanka, the Sinhala community enjoyed an even bigger majority and could impose its will on the entire country. Now, let us look at what happened in both these countries.

## Majoritarianism in Sri Lanka

Sri Lanka emerged as an independent country in 1948. The leaders of the Sinhala community sought to secure dominance over government by virtue of their majority. As a result, the democratically elected government adopted a series of MAJORITARIAN measures to establish Sinhala supremacy.

In 1956, an Act was passed to recognise Sinhala as the only official language, thus disregarding Tamil. The governments followed preferential policies that favoured Sinhala applicants for university positions and government jobs. A new constitution stipulated that the state shall protect and foster Buddhism.

All these government measures, coming one after the other, gradually increased the feeling of alienation among the Sri Lankan Tamils. They felt that none of the major political parties led by the Buddhist Sinhala leaders was sensitive to their language and culture. They felt that the constitution and government policies denied them equal political rights, discriminated against them in getting jobs and other opportunities and ignored their interests. As a result, the relations




For more details, visit https://www.gov.lk

**Glossary**

*Majoritarianism:* A belief that the majority community should be able to rule a country in whichever way it wants, by disregarding the wishes and needs of the minority.


Chapter 1.indd 6 2/21/2024 12:04:16 PM

వచ్చినందున వారిని 'భారతీయ తమిళులు' అంటారు. మీరు పటంలో చూస్తునట్లుగా శ్రీలంక తమిళులు దేశంలోని ఉత్తర, తూర్పు ప్రాంతాలలో ఎక్కువగా నివసిస్తూ ఉన్నారు. సింహళ భాష మాట్లాడే ప్రజల్లో ఎక్కువ మంది బౌద్ధులు. తమిళుల్లో ఎక్కువ మంది హిందువులు లేదా ముస్లింలు. తమిళుల్లో, సింహళీయుల్లో కలిపి 7 శాతం మంది క్రైస్తవులు ఉన్నారు.


ఇలాంటి పరిస్థితుల్లో ఏం జరుగుతుందో ఊహించండి. బెల్జియంలోని డచ్ భాష మాట్లాడేవారు తమ సంఖ్యాపరమైన ఆధిక్యతను తమకు అనుకూలంగా ఉపయోగించుకోవచ్చు, తమ ఇష్టాన్ని ఫ్రెంచ్, జర్మన్ భాషీయ జనాభాపై బలవంతంగా రుద్దవచ్చు. ఇది తరువాత వివిధ సమూహాల మధ్య సంఘర్షణను మరింత పెంచుతుంది. ఇది చాలా దారుణమైన దేశ విభజనకు దారితీయవచ్చు; ఇరు పక్షాలు బ్రస్సెల్స్‌పై నియంత్రణకు ప్రయత్నించవచ్చు. శ్రీలంకలో సింహళ జాతీయుల ఆధిక్యత మరింత ఎక్కువ. వారు మొత్తం దేశంపై తమ అభిప్రాయాలను రుద్దవచ్చు. ఈ రెండు దేశాల్లో ఏం జరిగిందో ఇప్పుడు చూద్దాం.

## శ్రీలంకలో అధిక సంఖ్యాకుల వాదం

శ్రీలంక 1948లో స్వతంత్ర దేశంగా ఏర్పడింది. ఇక్కడ సింహళీయులు అధిక సంఖ్యాకులు కాబట్టి వారి నాయకులు ప్రభుత్వంపై ఆధిపత్యం చెలాయించాలనుకున్నారు. ఫలితంగా ప్రజాస్వామికంగా ఎన్నికైన ప్రభుత్వం సింహళీయుల ఆధిపత్యాన్ని సుస్థిరపరిచేందుకు అధిక సంఖ్యాక అనుకూల చర్యల పరంపరను చేపట్టింది.

1956లో తమిళ భాషను విస్మరిస్తూ సింహళ భాషను ఏకైక అధికార భాషగా గుర్తించడానికి ఒక చట్టాన్ని ఆమోదించింది. విశ్వవిద్యాలయాల నియామకాలు, ప్రభుత్వ ఉద్యోగాలలో సింహళ భాష దరఖాస్తుదారులకు అనుకూలంగా ప్రభుత్వం ప్రాధాన్యతా విధానాలను అనుసరించింది. నూతన రాజ్యాంగం బౌద్ధమతాన్ని రక్షించి, ప్రోత్సహించాలని నిబంధన విధించింది.

ఒక్కొక్కటిగా చేపట్టిన ఈ ప్రభుత్వ చర్యల ఫలితంగా శ్రీలంక తమిళుల్లో క్రమంగా తాము పరాయివారమనే భావన ఏర్పడింది. బౌద్ధ సింహళ నాయకుల నేతృత్వంలోని ప్రధాన రాజకీయ పార్టీలు ఏవీ తమ భాష, సంస్కృతి పట్ల సానుకూలంగా లేవని శ్రీలంక తమిళులు భావించారు. రాజ్యాంగం, ప్రభుత్వ విధానాలు తమకు సమాన రాజకీయ హక్కులను నిరాకరించాయని, ఉద్యోగాలు, ఇతర అవకాశాలను పొందడంలో తమ పట్ల వివక్ష చూపుతున్నాయని, తమ ప్రయోజనాలను విస్మరించాయని వారు భావించారు. ఫలితంగా సింహళ, తమిళ సమూహాల మధ్య



మరిన్ని వివరాల కోసం, https://www.gov.lk ని సందర్శించండి.

**పద కోశం**

***అధిక సంఖ్యాక వాదం*** : అల్ప సంఖ్యాకుల కోరికలు, అవసరాలను విస్మరిస్తూ అధిక సంఖ్యాకులు తాము కోరుకున్న విధంగా దేశాన్ని పాలించాలనే నమ్మకం.





Chapter 1.indd 7 2/21/2024 12:04:16 PM

What's wrong if the majority community rules? If Sinhalas don't rule in Sri Lanka, where else will they rule?



between the Sinhala and Tamil communities strained over time.

The Sri Lankan Tamils launched parties and struggles for the recognition of Tamil as an official language, for regional autonomy and equality of opportunity in securing education and jobs. But their demand for more autonomy to provinces populated by the Tamils was repeatedly denied. By 1980s, several political organisations were formed demanding an independent Tamil Eelam (state) in northern and eastern parts of Sri Lanka.

The distrust between the two communities turned into widespread conflict. It soon turned into a CIVIL WAR. As a result thousands of people of both the communities have been killed. Many families were forced to leave the country as refugees and many more lost their livelihoods. You have read (Chapter 1 of Economics textbook, Class X) about Sri Lanka's excellent record of economic development, education and health. But the civil war has caused a terrible setback to the social, cultural and economic life of the country. It ended in 2009.

## Accommodation in Belgium

The Belgian leaders took a different path. They recognised the existence of regional differences and cultural diversities. Between 1970 and 1993, they amended their constitution four times so as to work out an arrangement that would enable everyone to live together within the same country. The arrangement they worked out is different from any other country and is very innovative. Here are some of the elements of the Belgian model:

- Constitution prescribes that the number of Dutch and French-speaking ministers shall be equal in the central government. Some special laws require the support of majority of members from each linguistic group. Thus, no single community can make decisions unilaterally.
- Many powers of the Central Government have been given to State Governments of the two regions of the country. The State Governments are not subordinate to the Central Government.
- Brussels has a separate government in which both the communities have equal representation. The French-speaking people accepted equal representation in Brussels because the Dutch-speaking community has

Glossary


*Civil war:* A violent conflict between opposing groups within a country that becomes so intense that it appears like a war.




© Wikipedia

*The photograph here is of a street address in Belgium. You will notice that place names and directions in two languages – French and Dutch.*

What kind of a solution is this? I am glad our Constitution does not say which minister will come from which community.





Chapter 1.indd 8 2/21/2024 12:04:17 PM

అధిక సంఖ్యాక సమూహం పాలిస్తే తప్పేంటి? సింహళీయులు శ్రీలంకలో పాలించకపోతే మరెక్కడ పాలిస్తారు?



సంబంధాలు కాలక్రమంలో దెబ్బతిన్నాయి. తమిళ భాషను అధికార భాషగా గుర్తించాలని, ప్రాంతీయ స్వయం ప్రతిపత్తి కల్పించాలని, విద్య, ఉద్యోగాల కల్పనలో సమాన అవకాశాలు కల్పించాలని కోరుతూ శ్రీలంక తమిళులు పార్టీలను ప్రారంభించి పోరాటాలు చేసారు. కానీ తమిళ భాషీయులు అధిక సంఖ్యలో నివసించే ప్రాంతాలకు అధిక స్వయం ప్రతిపత్తి కల్పించాలన్న వారి డిమాండ్ పలుమార్లు తిరస్కరించబడింది. 1980ల నాటికి స్వతంత్ర 'తమిళ ఈలం' (రాష్ట్రం) కోరుతూ శ్రీలంక ఉత్తర, తూర్పు ప్రాంతాలలో అనేక సంఘాలు ఏర్పడ్డాయి.

రెండు సమూహాల ప్రజల మధ్య గల అపనమ్మకం విస్తృత సంఘర్షణగా మారింది. ఇది **అంతర్యుద్ధానికి** దారితీసింది. ఫలితంగా ఇరు సమూహాలకు చెందిన వేలాది మంది ప్రజలు చంపబడ్డారు. అనేక కుటుంబాలు కాందిశీకులుగా దేశాన్ని వదిలి వెళ్ళవలసి వచ్చింది, అనేక మంది తమ జీవనోపాధిని కోల్పోయారు. ఆర్థికాభివృద్ధి, విద్య, ఆరోగ్య రంగాలలో శ్రీలంక సాధించిన అద్భుత ప్రగతి గణాంకాలను (X తరగతి అర్థశాస్త్ర పాఠ్య పుస్తకం 1వ అధ్యాయంలో) మీరు చదివారు. కానీ ఈ **అంతర్యుద్ధం** దేశ సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక జీవనాన్ని దారుణంగా దెబ్బతీసింది. ఇది 2009లో ముగిసింది.

## బెల్జియంలో సర్దుబాటు

బెల్జియం నాయకులు భిన్నమైన విధానాన్ని అనుసరించారు. దేశంలో ఉన్నటువంటి ప్రాంతీయ అసమానతలు, సాంస్కృతిక భిన్నత్వాలను వారు గుర్తించారు. అదే దేశంలో ప్రతి ఒక్కరూ కలసి జీవించటానికి అనువైన పరిస్థితులు కల్పించటానికి వారు 1970, 1993 మధ్య తమ రాజ్యాంగాన్ని నాలుగుమార్లు సవరించారు. వారు చేసిన ఏర్పాట్లు సృజనాత్మకంగానూ, ఇతర దేశాలకు భిన్నంగానూ ఉన్నాయి. బెల్జియం నమునాలోని కొన్ని అంశాలు ఇలా ఉన్నాయి:

- కేంద్ర ప్రభుత్వంలో డచ్, ఫ్రెంచ్ భాషలు మాట్లాడే మంత్రులు సమాన సంఖ్యలో ఉండాలని రాజ్యాంగం నిర్దేశించింది. కొన్ని ప్రత్యేకమైన చట్టాలు తేవడానికి ప్రతి భాషా సమూహంలోని అధిక శాతం సభ్యుల మద్దతు అవసరం. అలా ఏ ఒక్క సమూహమూ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోలేదు.
- కేంద్ర ప్రభుత్వ అధికారాల్లో చాలా వాటిని దేశంలోని రెండు ప్రాంతాలలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండవు.
- రెండు సమూహాలకు సమాన ప్రాతినిధ్యం ఉండే ప్రత్యేక ప్రభుత్వాన్ని బ్రసెల్స్ కలిగి ఉంది. డచ్ భాష మాట్లాడే సమూహం కేంద్ర ప్రభుత్వంలో సమాన ప్రాతినిధ్యానికి అంగీకరించినందున ఫ్రెంచ్ భాష మాట్లాడే

**పద కోశం**

అంతర్యుద్ధం: దేశంలోని ప్రత్యర్థి సమూహాల మధ్య జరిగే హింసాత్మక సంఘర్షణ. ఇది చాలా తీవ్రంగా మారి యుద్ధంలా కనిపిస్తుంది.




*పై ఫోటో బెల్జియంలోని వీధి చిరునామా. ఆ ప్రదేశం పేరు, దిశలు ఫ్రెంచ్, డచ్ భాషలు రెండింటిలోను ఉండటం మీరు గమనించవచ్చు.*

ఇదేం పరిష్కారం? ఏ సమూహం నుండి ఏ మంత్రి వస్తారో మన రాజ్యాంగం చెప్పనందుకు సంతోషిస్తున్నాను.



accepted equal representation in the Central Government.

- Apart from the Central and the State Government, there is a third kind of government. This 'community government' is elected by people belonging to one language community – Dutch, French and German-speaking – no matter where they live. This government has the power regarding cultural, educational and language-related issues.


You might find the Belgian model very complicated. It indeed is very complicated, even for people living in Belgium. But these arrangements have worked well so far. They helped to avoid civic strife between the two major communities and a possible division of the country on linguistic lines. When many countries of Europe came together to form the European Union, Brussels was chosen as its headquarters.


*European Parliament in Brussels, Belgium*




Read any newspaper for one week and make clippings of news related to ongoing conflicts or wars. A group of five students could pool their clippings together and do the following:

- Classify these conflicts by their location (your state, India, outside India).
- Find out the cause of each of these conflicts. How many of these are related to power sharing disputes?
- Which of these conflicts could be resolved by working out power sharing arrangements?




What do we learn from these two stories of Belgium and Sri Lanka? Both are democracies. Yet, they dealt with the question of power sharing differently. In Belgium, the leaders have realised that the unity of the country is possible only by respecting the feelings and interests of different communities and regions. Such a realisation resulted in mutually acceptable arrangements for sharing power. Sri Lanka shows us a contrasting example. It shows us that if a majority community wants to force its dominance over others and refuses to share power, it can undermine the unity of the country.





Chapter 1.indd 10 2/21/2024 12:04:17 PM

ప్రజలు బ్రసెల్స్ లో సమాన ప్రాతినిధ్యానికి అంగీకరించారు.

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కాకుండా అక్కడ మూడవ రకమైన ప్రభుత్వం కూడా ఉంది. ఇది 'సమూహ ప్రభుత్వం'. ఒకే భాష మాట్లాడే ఒక సమూహ ప్రజలు దీనిని ఎన్నుకుంటారు. ఇలా ఇక్కడ డచ్, ఫ్రెంచ్, జర్మన్ భాషల సమూహాలకు వారు ఏ ప్రాంతంలో నివసిస్తున్నప్పటికీ ఈ ప్రభుత్వాలు ఉన్నాయి. సాంస్కృతిక, విద్య, భాషా సంబంధిత అంశాలపై ఈ ప్రభుత్వానికి అధికారం ఉంటుంది.

బెల్జియం నమూనా చాలా సంక్లిష్టంగా ఉన్నట్లు మీకు అనిపించవచ్చు. నిజానికి ఇది బెల్జియంలో నివసిస్తున్న ప్రజలకు కూడా చాలా క్లిష్టంగానే ఉంది. అయితే ఈ ఏర్పాట్లు ఇప్పటి వరకు బాగానే పనిచేశాయి. అవి రెండు ప్రధాన సమూహాల మధ్య పౌర సంఘర్షణలను నివారించడానికి, భాషాపరంగా దేశం విడిపోకుండా ఉండటానికి సహాయపడ్డాయి. యూరప్ లోని అనేక దేశాలు కలిసి యూరోపియన్ యూనియన్ గా ఏర్పడినపుడు బ్రసెల్స్ ను దానికి ప్రధాన కేంద్రంగా ఎంచుకున్నాయి.



బెల్జియంలోని బ్రసెల్స్‌లో గల యూరోపియన్ పార్లమెంట్

కాబట్టి అధికార విభజన మనల్ని మరింత శక్తివంతం చేస్తుందని మీరు అంటున్నారు. వింతగా ఉంది కదా! నన్ను ఆలోచించ నివ్వండి.






ఏదైనా వార్తాపత్రికను ఒక వారం పాటు చదవండి. ప్రస్తుతం కొనసాగుతున్న సంఘర్షణలకు లేదా యుద్ధాలకు సంబంధించిన వార్తా కథనాలను సేకరించండి. ఐదుగురు విద్యార్థుల బృందంగా ఏర్పడి వారి కథనాలను గ్రూపులుగా చేసి, ఈ క్రింది విధంగా చేయండి:

- ఈ సంఘర్షణలను అవి జరుగుతున్న ప్రదేశాల ఆధారంగా వర్గీకరించండి (మీ రాష్ట్రం, భారతదేశంలో, భారతదేశం వెలుపల).
- ఈ ప్రతి సంఘర్షణకూ గల కారణాన్ని తెలుసుకోండి. వీటిలో అధికార విభజనకు సంబంధించిన వివాదాలు ఎన్ని?
- అధికార విభజన ఏర్పాట్ల ద్వారా వీటిలో ఏ వివాదాలను పరిష్కరించవచ్చు?

బెల్జియం, శ్రీలంకల కథనాల నుండి మనం ఏమి నేర్చుకుంటాం? రెండూ ప్రజాస్వామిక దేశాలే. అయితే 'అధికార విభజన ఎలా' అనే ప్రశ్నను ఎదుర్కోవడంలో అవి భిన్నంగా వ్యవహరించాయి. విభిన్న సమూహాల, మతాల నమ్మకాలు, ప్రయోజనాలను గౌరవించినప్పుడే దేశ ఐక్యత సాధ్యమని బెల్జియంలో నాయకులు గుర్తించారు. ఈ అవగాహన కారణంగా అధికార విభజనకు ఆమోదయోగ్యమైన ఏర్పాట్లు చేసుకున్నారు. శ్రీలంక దీనికి విరుద్ధమైన ఉదాహరణ. అధిక సంఖ్యాక సమూహం అధికారాన్ని విభజించడానికి నిరాకరిస్తూ, తన ఆధిపత్యాన్ని ఇతరులపై రుద్దాలని ప్రయత్నిస్తే అది దేశ ఐక్యతను దెబ్బతీయగలదని ఇది మనకు నిరూపించింది.





Chapter 1.indd 11 2/21/2024 12:04:17 PM




© Tab - *The Calgary Sun*, Cagle Cartoons Inc.

*The cartoon at the left refers to the problems of running the Germany's grand coalition government that includes the two major parties of the country, namely the Christian Democratic Union and the Social Democratic Party. The two parties are historically rivals to each other. They had to form a coalition government because neither of them got clear majority of seats on their own in the 2005 elections. They take divergent positions on several policy matters, but still jointly run the government.*
*For details about the German Parliament, visit* https://www.bundestag.de/en

## Why power sharing is desirable?

Thus, two different sets of reasons can be given in favour of power sharing. Firstly, power sharing is good because it helps to reduce the possibility of conflict between social groups. Since social conflict often leads to violence and political instability, power sharing is a good way to ensure the stability of political order. Imposing the will of majority community over others may look like an attractive option in the short run, but in the long run it undermines the unity of the nation. Tyranny of the majority is not just oppressive for the minority; it often brings ruin to the majority as well.

There is a second, deeper reason why power sharing is good for democracies. Power sharing is the very spirit of democracy. A democratic rule involves sharing power with those affected by its exercise, and who have to live with its effects. People have a right to be consulted on how they are to be governed. A legitimate government is one where citizens, through participation, acquire a stake in the system.

Let us call the first set of reasons PRUDENTIAL and the second moral. While prudential reasons stress that power sharing will bring out better outcomes, moral reasons emphasise the very act of power sharing as valuable.

**Let us revise**

Annette studies in a Dutch medium school in the northern region of Belgium. Many French-speaking students in her school want the medium of instruction to be French. Selvi studies in a school in the northern region of Sri Lanka. All the students in her school are Tamil-speaking and they want the medium of instruction to be Tamil.

- If the parents of Annette and Selvi were to approach respective governments to realise the desire of the child who is more likely to succeed? And why?

**Glossary**

***Prudential:*** Based on prudence, or on careful calculation of gains and losses. Prudential decisions are usually contrasted with decisions based purely on moral considerations.



Chapter 1.indd 12 2/21/2024 12:04:17 PM




**ఉత్తమ జర్మన్ ఇంజనీరింగ్**

*జర్మనీలో క్రిస్టియన్ డెమోక్రటిక్ యూనియన్, సోషల్ డెమోక్రటిక్ పార్టీలతో కూడిన పెద్ద సంకీర్ణ ప్రభుత్వాన్ని నడపడంలో గల ఇబ్బందులను ఎడమ వైపు ఇవ్వబడ్డ వ్యంగ్య చిత్రం తెలియచేస్తుంది. ఈ రెండు పార్టీలు చారిత్రకంగా పరస్పర ప్రత్యర్థులు. 2005 ఎన్నికల్లో ఎవరికీ సొంతంగా స్పష్టమైన మెజారిటీ సీట్లు రాకపోవడంతో వారు సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చింది. వారు అనేక విధానపరమైన అంశాలపై భిన్నమైన నిర్ణయాలను తీసుకునేవారు. కానీ ఇప్పటికీ సంయుక్తంగా ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. జర్మన్ పార్లమెంట్ గురించి ఇతర వివరాల కోసం: https://www.bundestag.de/en ని సందర్శించండి.*

## అధికార విభజన ఎందుకు ఆశించదగింది?

ఇలా అధికార విభజనను సమర్థిస్తూ రెండు భిన్న రకాల వాదనలను ఇవ్వవచ్చు. ముందుగా, అధికార విభజన మంచిదే. ఎందుకంటే ఇది సామాజిక సమూహాల మధ్య సంఘర్షణ ఏర్పడే అవకాశాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. సామాజిక సంఘర్షణ చాలాసార్లు హింసకు, రాజకీయ అస్థిరతకు దారి తీస్తుంది కాబట్టి రాజకీయ స్థిరత్వాన్ని సాధించడానికి అధికార విభజనే మంచి మార్గం. అధిక సంఖ్యాకుల సమూహపు ఇష్టాన్ని ఇతరులపై బలవంతంగా రుద్దడం అనేది స్వల్పకాలంలో ఆకర్షణీయమైన ఎంపికగా కనిపించవచ్చు. కానీ దీర్ఘకాలంలో ఇది దేశ ఐక్యతను బలహీనపరుస్తుంది. అధిక సంఖ్యాకుల నియంతృత్వం కేవలం అల్ప సంఖ్యాకులను అణచివేసేదే కాదు; ఇది చాలాసార్లు అధిక సంఖ్యాకుల వినాశనానికి కూడా దారితీస్తుంది.

ప్రజాస్వామ్యాలకు అధికార విభజన మంచిది అనడానికి ఇంకొక లోతైన రెండవ కారణం కూడా ఉంది. అధికార విభజన ప్రజాస్వామ్యానికి ప్రధాన స్ఫూర్తి. ప్రజాస్వామ్యం అధికార విభజన కారణంగా ప్రభావితులైన వారితో, ఆ ప్రభావ ఫలితాలను అనుభవిస్తూ జీవిస్తున్నవారితో కూడి ఉంటుంది. తాము ఎలా పరిపాలించబడాలనే విషయంపై తమను సంప్రదించాలని కోరుకునే హక్కు ప్రజలకు ఉంది. పాలనలో పౌరులు భాగస్వాములైనప్పుడే అది చట్టబద్ధమైన ప్రభుత్వం అవుతుంది.

మొదటి రకపు కారణాలను **సముచితమైనవి**గానూ, రెండవ వాటిని నైతికమైనవిగానూ పిలుద్దాం. అధికారాలను విభజించడం ద్వారా మెరుగైన ఫలితాలను సాధించవచ్చని సముచిత కారణాలు నొక్కిచెబుతాయి. విభజన చాలా విలువైనదని నైతిక కథనాలు నొక్కిచెబుతాయి.




బెల్జియం దేశపు ఉత్తర ప్రాంతంలోని డచ్ మీడియం పాఠశాలలో అన్నెట్ చదువుతున్నది. ఆమె పాఠశాలలో చాలా మంది ఫ్రెంచ్ భాషలో మాట్లాడే విద్యార్థులు ఫ్రెంచ్ భాష బోధనా మాధ్యమంగా ఉండాలని కోరుకుంటారు. శ్రీలంక ఉత్తర ప్రాంతంలోని పాఠశాలలో సెల్వి చదువుతున్నది. ఆమె పాఠశాలలోని విద్యార్థులందరూ తమిళ భాషీయులు. వారు బోధనా మాధ్యమంగా తమిళ భాష ఉండాలని కోరుకుంటున్నారు.

- పిల్లల కోరికను గ్రహించిన అన్నెట్, సెల్వి తల్లిదండ్రులు సంబంధిత ప్రభుత్వాలను సంప్రదించినట్లయితే ఎవరు విజయవంతమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి? ఎందుకు?

### పద కోశం

**సముచితమైన:** తెలివైన చర్య లేదా లాభ నష్టాలను జాగ్రత్తగా బేరీజు వేసుకోవడం. సాధారణంగా సముచితమైన నిర్ణయాలు కేవలం నైతికతపై ఆధారపడి తీసుకోబడిన నిర్ణయాలతో విభేదిస్తాయి.





Chapter 1.indd 13 2/21/2024 12:04:17 PM

# Khalil's dilemma

As usual, Vikram was driving the motorbike under a vow of silence and Vetal was the pillion rider. As usual, Vetal started telling Vikram a story to keep him awake while driving. This time the story went as follows:

"In the city of Beirut, there lived a man called Khalil. His parents came from different communities. His father was an Orthodox Christian and mother a Sunni Muslim. This was not so uncommon in this modern, cosmopolitan city. People from various communities that lived in Lebanon came to live in its capital, Beirut. They lived together, intermingled, yet fought a bitter civil war among themselves. One of Khalil's uncles was killed in that war.

At the end of this civil war, Lebanon's leaders came together and agreed to some basic rules for power sharing among different communities. As per these rules, the country's President must belong to the Maronite sect of Catholic Christians. The Prime Minister must be from the Sunni Muslim community. The post of Deputy Prime Minister is fixed for Orthodox Christian sect and that of the Speaker for Shi'a Muslims. Under this pact, the Christians agreed not to seek French protection and the Muslims agreed not to seek unification with the neighbouring state of Syria.When the Christians and Muslims came to this agreement, they were nearly equal in population. Both sides have continued to respect this agreement though now the Muslims are in clear majority.

Khalil does not like this system one bit. He is a popular man with political ambition. But under the present system, the top position is out of his reach. He does not practise either his father's or his mother's religion and does not wish to be known by either. He cannot understand why Lebanon can't be like any other 'normal' democracy. "Just hold an election, allow everyone to contest and whoever wins maximum votes becomes the president, no matter which community he comes from. Why can't we do that, like in other democracies of the world?" he asks. His elders, who have seen the bloodshed of the civil war, tell him that the present system is the best guarantee for peace…"

The story was not finished, but they had reached the TV tower where they stopped every day. Vetal wrapped up quickly and posed his customary question to Vikram: "If you had the power to rewrite the rules in Lebanon, what would you do? Would you adopt the 'regular' rules followed everywhere, as Khalil suggests? Or stick to the old rules? Or do something else?" Vetal did not forget to remind Vikram of their basic pact: "If you have an answer in mind and yet do not speak up, your mobike will freeze, and so will you!"



**Can you help poor Vikram in answering Vetal?**



Chapter 1.indd 14 2/21/2024 12:04:18 PM

# ఖలీల్ సందిగ్ధత

ఎప్పటిలాగానే విక్రమ్ మౌనంగా మోటర్ బైక్‌ను నడుపుతున్నాడు. వెటల్ వెనుక సీటులో కూర్చున్నాడు. అలాగే డ్రైవింగ్ చేస్తున్నప్పుడు విక్రమ్‌కి నిద్ర రాకుండా ఉండేందుకు వెటల్ కథ చెప్పడం ప్రారంభించాడు. ఈసారి ఆ కథ ఇలా సాగింది:

"బీరూట్ నగరంలో ఖలీల్ అనే వ్యక్తి ఉండేవాడు. అతని తల్లిదండ్రులు వేర్వేరు సామాజిక సమూహాలకు చెందిన వారు. అతని తండ్రి సంప్రదాయ క్రైస్తవుడు, తల్లి సున్నీ ముస్లిం. ఈ ఆధునిక విశ్వ నాగరిక నగరంలో ఇది అసాధారణ విషయమేమీ కాదు. లెబనాన్‌లోని వివిధ సమూహాల ప్రజలు రాజధాని బీరూట్ లో ఉంటారు. అయినప్పటికీ వారు ఒకేచోట ఉంటారు, కలిసి జీవిస్తారు. అయినప్పటికీ వారి మధ్య తీవ్రమైన అంతర్యుద్ధం జరిగింది. ఆ యుద్ధంలో ఖలీల్ మేనమామల్లో ఒకరు చనిపోయారు.

ఈ అంతర్యుద్ధం ముగిసిన తర్వాత లెబనాన్ నాయకులంతా సమావేశమై వివిధ సమూహాల మధ్య అధికార విభజనకు సంబంధించి కొన్ని మౌలిక సూత్రాలను ఆమోదించారు. ఈ నియమాల ప్రకారం దేశాధ్యక్షుడు తప్పనిసరిగా కాథలిక్ క్రైస్తవులలోని మారోనైట్ సమూహానికి చెందినవారై ఉండాలి. ప్రధానమంత్రి తప్పనిసరిగా సున్నీ ముస్లిం సమూహానికి చెందినవారై ఉండాలి. ఉప ప్రధానమంత్రి పదవి సంప్రదాయ క్రైస్తవ సమూహానికి, స్పీకర్ పదవి షియా ముస్లింలకు కేటాయించబడింది. ఈ ఒప్పందం ప్రకారం క్రైస్తవులు ఫ్రాన్స్ రక్షణను కోరకూడదు, ముస్లింలు పొరుగు దేశమైన సిరియాతో కలిసిపోతామని కోరకూడదు. క్రైస్తవులు, ముస్లింలు ఈ ఒప్పందానికి వచ్చినప్పుడు ఇరు సమూహాల జనాభా దాదాపు సమానంగా ఉంది. ఇప్పుడు ముస్లింలు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ ఇరువర్గాలు ఈ ఒప్పందాన్ని గౌరవిస్తూ కొనసాగుతున్నాయి.

ఖలీల్ కు ఈ వ్యవస్థపై కొద్దిగా వ్యతిరేకత ఉంది. అతడు రాజకీయ అధికార కాంక్ష కలిగిన పేరెన్నిక గల వ్యక్తి. ప్రస్తుత వ్యవస్థలో అతడు అత్యున్నత పదవిని చేపట్టే అవకాశం లేదు. అతను తన తండ్రి లేదా తల్లి మతాన్ని గాని ఆచరించడం లేదు, ఆ రెండింటిలో దేని ద్వారాను గుర్తించబడాలని కోరుకోవడం లేదు. మిగిలిన 'సాధారణ' ప్రజాస్వామ్యాల లాగా లెబనాన్ ఎందుకు ఉండదో అతనికి అర్థం కావడంలేదు. " ఎన్నికలు నిర్వహించాలి. ప్రతి ఒక్కరినీ పోటీ చేయడానికి అనుమతించండి. ఎవరికి ఎక్కువ ఓట్లు వస్తే వారు అధ్యక్షులవుతారు. అతడు ఏ సమూహం నుండి వచ్చారు అనేది ముఖ్యం కారాదు. ప్రపంచంలోని ఇతర ప్రజాస్వామ్య దేశాల మాదిరిగా మనం ఎందుకు ఈ పని చేయకూడదు?" అని అయన అన్నాడు. అంతర్యుద్ధంలో రక్తపాతాన్ని చూసిన అతని పెద్దలు శాంతికి ఉత్తమమైన భరోసా ప్రస్తుత వ్యవస్థే అని అతనికి చెబుతున్నారు.

ఈ కథ ఇంతటితో పూర్తి కాలేదు, వారు ప్రతిరోజూ ఆగే టీవీ టవర్ వద్దకు వచ్చారు. వెటల్ త్వరగా తన వస్తువులను సర్దుకుని, విక్రమ్‌ని రోజూలాగే ఇలా అడిగాడు: "లెబనాన్‌లో నియమాలను మార్చగలిగే అధికారం నీకు ఉంటే, నీవు ఏమి చేస్తావు? ఖలీల్ సూచించినట్లుగా ప్రతిచోటా అనుసరించే 'ఈ సాధారణ' నియమాలనే నీవూ అనుసరిస్తావా? లేదా పాత నియమాలకు కట్టుబడి ఉంటావా? లేదా ఇంకేమైనా చేస్తావా?" వారి ప్రాథమిక ఒప్పందాన్ని విక్రమ్‌కి గుర్తు చేయడం వెటల్ మరచిపోలేదు: "నీ మనసులో సమాధానం తెలిసి కూడా మాట్లాడకపోతే నీ స్కూటర్ ఆగిపోతుంది, అలాగే నువ్వు కూడా!"




**వెటల్‌కి సమాధానం ఇవ్వడంలో మీరు పాపం విక్రమ్‌కు సహాయం చేయగలరా?**

## Forms of power-sharing

The idea of power-sharing has emerged in opposition to the notions of undivided political power. For a long time, it was believed that all power of a government must reside in one person or group of persons located at one place. It was felt that if the power to decide is dispersed, it would not be possible to take quick decisions and to enforce them. But these notions have changed with the emergence of democracy. One basic principle of democracy is that people are the source of all political power. In a democracy, people rule themselves through institutions of self-government. In a good democratic government, due respect is given to diverse groups and views that exist in a society. Everyone has a voice in the shaping of public policies. Therefore, it follows that in a democracy, political power should be distributed among as many citizens as possible.

*Reigning the Reins*




© Olle Johansson - Sweden, Cagle Cartoons Inc., 25 Feb. 2005

*In 2005, some new laws were made in Russia giving more powers to its president. During the same time, the US president visited Russia. What, according to this cartoon, is the relationship between democracy and concentration of power? Can you think of some other examples to illustrate the point being made here?*

**In modern democracies,** power sharing arrangements can take many forms. Let us look at some of the most common arrangements that we have or will come across.

1 Power is shared **among different organs of government,** such as the legislature, executive and judiciary. Let us call this horizontal distribution of power because it allows different organs of government placed at the same level to exercise different powers. Such a separation ensures that none of the organs can exercise unlimited power. Each organ checks the others. This results in a balance of power among various institutions. Last year, we studied that in a democracy, even though ministers and government officials exercise power, they are responsible to the Parliament or State Assemblies. Similarly, although judges are appointed by the executive, they can check the functioning of executive or laws made by the legislatures. This arrangement is called a system of checks and balances.

2 Power can be shared **among governments at different levels –** a general government for the entire country and governments at the provincial or regional level. Such a general government for the entire country is usually called federal government. In India, we refer to it as the Central or Union Government. The governments at the provincial or regional level are called by different names in different countries.




Chapter 1.indd 16 2/21/2024 12:04:18 PM

# అధికార విభజన – రూపాలు

అవిభాజ్య రాజకీయ అధికార భావనకు వ్యతిరేకంగా అధికార విభజన అనే ఆలోచన ఉద్భవించింది. చాలా కాలంగా ప్రభుత్వాధికారాలన్నీ ఒక ప్రాంతంలో నివసిస్తున్న ఒకే వ్యక్తి లేదా వ్యక్తుల సమూహానికి మాత్రమే ఉండాలని నమ్మేవారు. ఒకవేళ అధికారం విభజించాలని నిర్ణయిస్తే త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవడం, వాటిని అమలు చేయడం సాధ్యం కాదని భావించబడేది. కానీ ప్రజాస్వామ్య రాజ్యాల ఆవిర్భావంతో ఈ ఆలోచనా ధోరణి మారింది. రాజకీయ అధికారాలన్నింటికి ప్రజలే మూలం అనేది ప్రజాస్వామ్య ప్రాథమిక సూత్రం. ప్రజాస్వామ్యంలో స్వపరిపాలన సంస్థల ద్వారా ప్రజలు తమను తాము పాలించుకుంటారు. మంచి ప్రజాస్వామ్య ప్రభుత్వంలో సమాజంలోని విభిన్న వర్గాల వారికి, విభిన్న అభిప్రాయాలకు తగిన గౌరవం ఇవ్వబడుతుంది. ప్రభుత్వ విధానాల రూపకల్పనలో ప్రతి ఒక్కరి మాటకు విలువ ఉంటుంది. అందువలన ప్రజాస్వామ్యంలో పాలనాధికారం వీలైనంత ఎక్కువ మంది పౌరుల మధ్య పంపిణీ చేయబడుతుంది.

***పగ్గాలు పట్టుకున్న వాడి పగ్గాలు పట్టుకోవడం***




© Olle Johansson - Sweden, Cagle Cartoons Inc., 25 Feb. 2005

*2005లో రష్యా అధ్యక్షుడికి మరిన్ని అధికారాలు ఇస్తూ కొన్ని కొత్త చట్టాలు చేసారు. అదే సమయంలో అమెరికా అధ్యక్షుడు రష్యాను సందర్శించాడు. ఈ వ్యంగ్య చిత్రం ప్రకారం ప్రజాస్వామ్యానికి మరియు అధికార కేంద్రీకరణకు మధ్య సంబంధం ఏమిటి? ఇక్కడ ఉదహరించిన విషయానికి మరికొన్ని ఉదాహరణలు ఇవ్వడం గురించి ఆలోచించగలరా?*

**ఆధునిక ప్రజాస్వామ్యాలలో** అధికార విభజన ఏర్పాట్లు అనేక రూపాలలో జరుగుతాయి. మనం అనుసరిస్తున్న లేదా కనిపించే సాధారణ రూపాలలో కొన్నింటిని చూద్దాం.

1. శాసన నిర్మాణ శాఖ, కార్యనిర్వాహక శాఖ మరియు న్యాయశాఖ వంటి **వివిధ ప్రభుత్వ అంగాల మధ్య** అధికారం పంచబడుతుంది. మనం దీనిని సమాంతర అధికార పంపిణీ అని పిలవవచ్చు. ఎందుకంటే ఒక స్థాయిగల వివిధ ప్రభుత్వ శాఖలు విభిన్నమైన తమ అధికారాలను ఉపయోగించుకోవడానికి ఇది అనుమతిస్తుంది. అటువంటి విభజన వల్ల ఏ శాఖ కూడా అపరిమిత అధికారాలను ఉపయోగించలేదు. ప్రతి శాఖకు ఇతర శాఖలపై నియంత్రణ ఉంటుంది. దీని వల్ల వివిధ సంస్థల మధ్య అధికార సమతౌల్యం ఏర్పడుతుంది. ప్రజాస్వామ్యంలో మంత్రులు, ప్రభుత్వ అధికారులు అధికారం చెలాయిస్తున్నప్పటికి, వారు పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభలకు బాధ్యత వహిస్తారని గత సంవత్సరం మనం చదువుకున్నాం. అదేవిధంగా న్యాయమూర్తులు కార్యనిర్వాహక శాఖచే నియమించబడినప్పటికీ, వారు కార్యనిర్వాహక శాఖ పని తీరును, శాసన నిర్మాణ శాఖలు రూపొందించిన చట్టాలను నియంత్రించవచ్చు. ఈ ఏర్పాటునే నిరోధాలు, సమతౌల్యాలు అంటారు.

2. **వివిధ స్థాయిలలో ప్రభుత్వాల మధ్య** అధికార విభజన జరుగుతుంది. అంటే దేశమంతటికీ ఒక సాధారణ ప్రభుత్వం, రాష్ట్ర లేదా ప్రాంతీయ స్థాయిలలో ఉండే ఆయా ప్రభుత్వాల మధ్య అధికార విభజన జరుగుతుంది. దేశమంతటికీ ఉండే అటువంటి సాధారణ ప్రభుత్వాన్ని సమాఖ్య ప్రభుత్వం అంటారు. భారతదేశంలో దీనిని మనం కేంద్ర లేదా యూనియన్ ప్రభుత్వంగా వ్యవహరిస్తాం. రాష్ట్ర లేదా ప్రాంతీయ స్థాయిల్లో గల ప్రభుత్వాలను వివిధ దేశాలలో వివిధ పేర్లతో పిలుస్తారు.





Chapter 1.indd 17 2/21/2024 12:04:18 PM

In India, we call them State Governments. This system is not followed in all countries. There are many countries where there are no provincial or state governments. But in those countries like ours, where there are different levels of government, the constitution clearly lays down the powers of different levels of government. This is what they did in Belgium, but was refused in Sri Lanka. This is called federal division of power. The same principle can be extended to levels of government lower than the State government, such as the municipality and panchayat. Let us call division of powers involving higher and lower levels of government vertical division of power. We shall study these at some length in the next chapter.

3 Power may also be shared **among different social groups,** such as the religious and linguistic groups. 'Community government' in Belgium is a good example of this arrangement. In some countries, there are constitutional and legal arrangements, whereby socially weaker sections and women are represented in the legislatures and administration. Last year, we studied the system of 'reserved constituencies' in assemblies and the parliament of our country. This type of arrangement is meant to give space in the government and administration to diverse social groups, who otherwise, would feel alienated from the government. This method is used to give minority communities a fair share in power. In Unit II, we shall look at various ways of accommodating social diversities.

4 Power sharing arrangements can also be seen in the way **political parties, pressure groups and movements** control or influence those in power. In a democracy, the citizens must have freedom to choose among various contenders for power. In contemporary democracies, this takes the form of competition among different parties. Such competition ensures that power does not remain in one hand. In the long run, power is shared among different political parties that represent different ideologies and social groups. Sometimes this kind of sharing can be direct, when two or more parties form an alliance to contest elections. If their alliance is elected, they form a coalition government and thus share power. In a democracy, we find interest groups, such as those of traders, businessmen, industrialists, farmers and industrial workers. They also will have a share in governmental power, either through participation in governmental committees or bringing influence on the decision-making process. In Unit III, we shall study the working of political parties.



In my school, the class monitor changes every month. Is that what you call a power sharing arrangement?



Chapter 1.indd 18 2/21/2024 12:04:18 PM

భారతదేశంలో మనం వీటిని రాష్ట్ర ప్రభుత్వాలు అని పిలుస్తాం. ఈ విధానాన్ని అన్ని దేశాల్లోనూ పాటించడం లేదు. ప్రాంతీయ లేదా రాష్ట్ర ప్రభుత్వాలు లేని అనేక దేశాలు ఉన్నాయి. కానీ వివిధ స్థాయిల్లో ప్రభుత్వాలు ఉన్న మనలాంటి దేశాల్లో రాజ్యాంగం వివిధ స్థాయిల ప్రభుత్వాల అధికారాలను స్పష్టంగా పేర్కొంటుంది. బెల్జియంలో వారు చేసింది కూడా ఇదే. కానీ శ్రీలంకలో దీనిని తిరస్కరించారు. దీనిని సమాఖ్య అధికార విభజన అంటారు. ఇదే సూత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కంటే క్రింది స్థాయిలోని ప్రభుత్వాలైన మున్సిపాలిటి, పంచాయతీలకు కూడా అన్వయించవచ్చు. ఉన్నత, నిమ్న స్థాయి ప్రభుత్వాల మధ్య జరిగే అధికార విభజనను సమాంతరం కాని (వర్టికల్) అధికార విభజన అని పిలుస్తారు. తదుపరి అధ్యాయంలో మనం వీటిని మరింత విపులంగా అధ్యయనం చేద్దాం.

3. మత, భాషాపరమైన **విభిన్న సామాజిక సమూహాల మధ్య** కూడా అధికార విభజన జరగవచ్చు. బెల్జియంలోని 'సమూహ ప్రభుత్వం' ఈ ఏర్పాటుకు ఒక ఉదాహరణ. కొన్ని దేశాలలో వెనుకబడిన సామాజిక వర్గాలకు, మహిళలకు శాసన సభలలో మరియు పరిపాలనలో ప్రాతినిధ్యం కల్పించడం కోసం రాజ్యాంగ, చట్టపరమైన ఏర్పాట్లు ఉన్నాయి. గత సంవత్సరం మన దేశ పార్లమెంటులోను, శాసనసభలలోను' రిజర్వ్డ్ నియోజకవర్గాల' వ్యవస్థను గురించి అధ్యయనం చేసాం. ప్రభుత్వంలో, పరిపాలనలో విభిన్న సామాజిక సమూహాలకు అవకాశం కల్పించడానికి ఈ రకమైన ఏర్పాట్లను ఉపయోగించారు. అలా కాకుంటే వారు తాము ప్రభుత్వానికి దూరమైనట్లు భావిస్తారు. అల్ప సంఖ్యాక వర్గాలకు అధికారంలో సముచితమైన భాగం కల్పించేందుకు ఈ పద్ధతిని ఉపయోగించారు. 2వ అధ్యాయంలో వివిధ సామాజిక సమూహాలను సర్దుబాటు చేసుకోవడానికి గల వివిధ మార్గాలను గురించి మనం పరిశీలిస్తాం.

4. **రాజకీయ పార్టీలు, ప్రభావ వర్గాలు, ఉద్యమాలు** అధికారంలో ఉన్నవారిని నియంత్రిస్తుంటాయి లేదా ప్రభావితం చేస్తాయి. అధికార విభజన ఏర్పాట్లను ఈ పద్ధతిలో కూడా పరిశీలించవచ్చు. అధికారం కోసం పోటీపడే వివిధ పోటీదారులలో తమకు నచ్చిన వారిని ఎన్నుకునే స్వేచ్ఛ ప్రజాస్వామ్యంలో పౌరులకు ఉండాలి. సమకాలీన ప్రజాస్వామ్యాలలో ఇది వివిధ రాజకీయ పార్టీల మధ్య పోటీ రూపంలో ఉంటుంది. ఇటువంటి పోటీ వలన అధికారం ఒకరి చేతిలో కేంద్రీకృతం కాకుండా ఉంటుంది. దీర్ఘకాలంలో విభిన్న భావజాలాలు, సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం వహించే వివిధ రాజకీయ పార్టీల మధ్య అధికారం పంచుకోబడుతుంది. కొన్నిసార్లు రెండు లేదా అంతకంటే ఎక్కువ పార్టీలు కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు ఈ రకమైన విభజనను ప్రత్యక్షంగా చూడవచ్చు. వారి కూటమి ఎన్నికల్లో విజయం సాధించినప్పుడు సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి అధికారాన్ని పంచుకుంటారు. ప్రజాస్వామ్యంలో వర్తకులు, వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, రైతులు, కార్మికులు వంటి తమ సమూహ ప్రయోజనాలను కాపాడుకొనే ఉమ్మడి ఆసక్తులు గల సమూహాలను మనం చూస్తాం. ప్రభుత్వ కమిటీలలో పాల్గొనడం ద్వారా లేదా నిర్ణయాకరణ ప్రక్రియను ప్రభావితం చేయడం ద్వారా వారు కూడా ప్రభుత్వ అధికారంలో భాగస్వాములౌతారు. 3 వ అధ్యాయంలో మనం రాజకీయ పార్టీల పనితీరును తెలుసుకుందాం.



మా పాఠశాలలో తరగతి నాయకుడు ప్రతి నెల మారుతూ ఉంటారు. దీనినే మీరు అధికార విభజన ఏర్పాటు అని పిలుస్తారా?




Here are some examples of power sharing. Which of the four types of power sharing do these represent? Who is sharing power with whom?

- The Bombay High Court ordered the Maharashtra State Government to immediately take action and improve living conditions for the 2,000-odd children at seven children's homes in Mumbai.
- The government of Ontario state in Canada has agreed to a land claim settlement with the aboriginal community. The Minister responsible for Native Affairs announced that the government will work with aboriginal people in a spirit of mutual respect and cooperation.
- Russia's two influential political parties, the Union of Right Forces and the Liberal Yabloko Movement, agreed to unite their organisations into a strong right-wing coalition. They propose to have a common list of candidates in the next parliamentary elections.
- The finance ministers of various states in Nigeria got together and demanded that the federal government declare its sources of income. They also wanted to know the formula by which the revenue is distributed to various State Governments.

## Exercises



1. What are the different forms of power sharing in modern democracies? Give an example of each of these.
2. State one prudential reason and one moral reason for power sharing with an example from the Indian context.
3. After reading this chapter, three students drew different conclusions. Which of these do you agree with and why? Give your reasons in about 50 words.

   *Thomman* - Power sharing is necessary only in societies which have religious, linguistic or ethnic divisions.

   *Mathayi* – Power sharing is suitable only for big countries that have regional divisions.

   *Ouseph* – Every society needs some form of power sharing even if it is small or does not have social divisions.
4. The Mayor of Merchtem, a town near Brussels in Belgium, has defended a ban on speaking French in the town's schools. He said that the ban would help all non-Dutch speakers integrate in this Flemish town. Do you think that this measure is in keeping with the spirit of Belgium's power sharing arrangements? Give your reasons in about 50 words.





Chapter 1.indd 20 2/21/2024 12:04:18 PM




ఇక్కడ అధికార విభజనకు సంబంధించిన కొన్ని ఉదాహరణలు ఉన్నాయి. అధికార విభజనలోని నాలుగు రకాలలో ఇవి దేనిని సూచిస్తున్నాయి? ఎవరు ఎవరితో అధికారం పంచుకుంటున్నారు?

- ముంబైలోని ఏడు బాలల గృహాలలో ఉన్న 2,000 మంది పిల్లల జీవన స్థితిగతులను మెరుగుపరిచే చర్యలు తక్షణమే తీసుకోవాలని బొంబాయి హైకోర్టు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.
- కెనడాలోని ఒంటారియో రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ తెగతో భూ వివాద పరిష్కారానికి అంగీకరించింది. ఆదివాసీల పట్ల పరస్పర గౌరవం, సహకార భావనలతో తమ ప్రభుత్వం పని చేస్తుందని స్థానిక వ్యవహారాల శాఖా మంత్రి ప్రకటించారు.
- రష్యాలో "ది యూనియన్ ఆఫ్ రైట్ ఫోర్సెస్" మరియు "ది లిబరల్ యబ్లోకో మూమెంట్" అనే రెండు బలమైన రాజకీయ పార్టీలు ఉన్నాయి. అవి రెండూ తమ సంస్థలను ఒక బలమైన రైట్ వింగ్ సంకీర్ణంగా ఏకం చేయడానికి అంగీకరించాయి. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థుల జాబితాను వారు ప్రతిపాదించారు.
- నైజీరియాలోని వివిధ రాష్ట్రాల ఆర్థిక మంత్రులు ఒక్కటై, సమాఖ్య ప్రభుత్వం తన ఆదాయ వనరులను ప్రకటించాలని డిమాండ్ చేశారు. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయాన్ని ఏ సూత్రం ఆధారంగా పంపిణీ చేస్తున్నారో తెలపాలని కూడా వారు కోరారు.

## అభ్యాసాలు

1. ఆధునిక ప్రజాస్వామ్యాల్లో అధికార విభజన యొక్క వివిధ రూపాలు ఏవి? వీటిలో ఒక్కోదానికి ఒక్కో ఉదాహరణ ఇవ్వండి.
2. భారతదేశాన్ని దృష్టిలోఉంచుకొని అధికార విభజనకు సంబంధించిన ఒక సముచిత కారణాన్ని, ఒక నైతిక కారణాన్ని పేర్కొని ప్రతి దానికీ ఒక ఉదాహరణ ఇవ్వండి.
3. ఈ అధ్యాయాన్ని ముగ్గురు విద్యార్థులు చదివారు. ఒక్కొక్కరు ఒక్కోనిర్ణయానికి వచ్చారు. వీటిలో దేనితో మీరు ఏకీభవిస్తారు? ఎందుకు? దీనికి 50 పదాలలో మీ కారణాలను తెలియజేయండి.

   థొమ్మన్ – మత పరమైన, భాషా పరమైన లేదా జాతి పరమైన విభజనలు ఉన్న సమాజాలకు మాత్రమే అధికార విభజన అవసరం.

   మత్తాయి – ప్రాంతీయ విభజనలు ఉన్న పెద్ద దేశాలకు మాత్రమే అధికార విభజన తగినది.

   ఊసఫ్ – అది చిన్నదైనా, సామాజిక విభజనలు లేకపోయినా కూడా ప్రతీ సమాజానికి ఏదో ఒక రూపంలో అధికార విభజన అవసరం.
4. బెల్జియంలోని బ్రస్సెల్స్ సమీపంలో 'మెక్ బెమ్' పట్టణ మేయర్ ఈ పట్టణ పాఠశాలల్లో ఫ్రెంచ్ బాష మాట్లాడటంపై నిషేధం విధించారు. ఈ నిషేధం డచ్ భాష కాక ఇతర బాషలు మాట్లాడేవారిని ఫ్లెమిష్ పట్టణంతో సమైక్యపరచడానికి సహాయపడుతుందని చెప్పాడు. ఈ చర్య బెల్జియం అధికార విభజన స్ఫూర్తికి అనుగుణంగా ఉందని మీరు భావిస్తున్నారా? మీ కారణాలను 50 పదాలలో తెలియజేయండి.



5. Read the following passage and pick out any one of the prudential reasons for power sharing offered in this.

    *"We need to give more power to the panchayats to realise the dream of Mahatma Gandhi and the hopes of the makers of our Constitution. Panchayati Raj establishes true democracy. It restores power to the only place where power belongs in a democracy – in the hands of the people. Giving power to Panchayats is also a way to reduce corruption and increase administrative efficiency. When people participate in the planning and implementation of developmental schemes, they would naturally exercise greater control over these schemes. This would eliminate the corrupt middlemen. Thus, Panchayati Raj will strengthen the foundations of our democracy."*

6. Different arguments are usually put forth in favour of and against power sharing. Identify those which are in favour of power sharing and select the answer using the codes given below? Power sharing:

    A. reduces conflict among different communities
    B. decreases the possibility of arbitrariness
    C. delays decision making process
    D. accommodates diversities
    E. increases instability and divisiveness
    F. promotes people's participation in government
    G. undermines the unity of a country

| | | | | |
|---|---|---|---|---|
| (a) | A | B | D | F |
| (b) | A | C | E | F |
| (c) | A | B | D | G |
| (d) | B | C | D | G |

7. Consider the following statements about power sharing arrangements in Belgium and Sri Lanka.

    A. In Belgium, the Dutch-speaking majority people tried to impose their domination on the minority French-speaking community.
    B. In Sri Lanka, the policies of the government sought to ensure the dominance of the Sinhala-speaking majority.
    C. The Tamils in Sri Lanka demanded a federal arrangement of power sharing to protect their culture, language and equality of opportunity in education and jobs.
    D. The transformation of Belgium from unitary government to a federal one prevented a possible division of the country on linguistic lines.

    Which of the statements given above are correct?

    (a) A, B, C and D  (b) A, B and D  (c) C and D  (d) B, C and D

# Exercises





Chapter 1.indd 22 2/21/2024 12:04:19 PM

5. క్రింద పేరాను చదివి, ఇందులో చూపిన అధికార విభజనకు చెందిన సముచితమైన కారణాలలో ఏదైనా ఒకదాన్ని ఎంచుకోండి.

*"మహాత్మా గాంధీ కలలను, రాజ్యాంగ నిర్మాతల ఆశయాలను సాకారం చేయడానికి మనం పంచాయతీలకు మరింత అధికారం ఇవ్వాలి. పంచాయతీరాజ్ వ్యవస్థ నిజమైన ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పుతుంది. ప్రజాస్వామ్యంలో అధికారం ఉండవలసిన వారి చేతుల్లో (ప్రజల చేతులలో) ఉండేలా చేస్తుంది. అనగా అవినీతిని నిర్మూలించడానికి, పాలనా దక్షతను పెంచడానికి పంచాయతీలకు అధికారం ఇవ్వడం ఒక మార్గం. ప్రజలు అభివృద్ధి పథకాల రూపకల్పనలో, అమలులో పాలుపంచుకుంటే ఈ పథకాలపై సహజంగా వారికి అధిక నియంత్రణ ఉంటుంది. దీనివల్ల అవినీతిపరులైన దళారుల బెడద తొలగిపోతుంది. ఈ విధంగా పంచాయతీరాజ్ వ్యవస్థ మన ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేస్తుంది."*

6. సాధారణంగా అధికార విభజనకు అనుకూలంగానూ, వ్యతిరేకంగానూ అనేక వాదనలు ఉన్నాయి. అధికార విభజనకు అనుకూలంగా ఉన్న వాటిని గుర్తించండి. దిగువ ఇచ్చిన ఆధారాలను ఉపయోగించి సమాధానాన్ని ఎంపిక చేయండి.

అధికార విభజన:

ఎ. వివిధ సమూహాల మధ్య సంఘర్షణను తగ్గిస్తుంది.
బి. మధ్యవర్తిత్వానికి అవకాశాలను తగ్గిస్తుంది.
సి. నిర్ణయాలు తీసుకునే ప్రక్రియను ఆలస్యం చేస్తుంది.
డి. వైవిధ్యాలను సర్దుబాటు చేస్తుంది.
ఇ. అస్థిరతను, విభజనలను పెంచుతుంది.
ఎఫ్. ప్రభుత్వంలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుంది.
జి. దేశ ఐక్యతను బలహీనపరుస్తుంది.

| | | | | |
|---|---|---|---|---|
| (ఎ) | ఎ | బి | డి | ఎఫ్ |
| (బి) | ఎ | సి | ఇ | ఎఫ్ |
| (సి) | ఎ | బి | డి | జి |
| (డి) | బి | సి | డి | జి |

7. బెల్జియం, శ్రీలంకలలో అధికార విభజనను గురించి క్రింద ఇవ్వబడిన వాక్యాలను పరిశీలించండి.

ఎ. బెల్జియంలో అధిక సంఖ్యాకులైన డచ్ భాషీయులు, అల్ప సంఖ్యాకులైన ఫ్రెంచ్ భాషీయులపై ఆధిపత్యాన్ని ప్రదర్శించేందుకు ప్రయత్నించారు.

బి. శ్రీలంక ప్రభుత్వ విధానాలు సింహళ భాష మాట్లాడే అధిక సంఖ్యాకుల ఆధిపత్యానికి అనుకూలంగా ఉన్నాయి.

సి. శ్రీలంకలోని తమిళులు సమాఖ్య విధాన ఏర్పాటు ద్వారా తమ భాష, సంస్కృతుల పరిరక్షణతో పాటు, విద్య, ఉద్యోగాలలో సమాన అవకాశాలను పంచుకోవాలని డిమాండ్ చేశారు.

డి. బెల్జియం ఏకీకృత ప్రభుత్వ రూపం నుండి సమాఖ్య ప్రభుత్వ రూపానికి మారడం వల్ల భాషాపరంగా విభజించబడే అవకాశాన్ని నిరోధించింది.

పైన ఇవ్వబడిన వాక్యాలలో సరైనది ఏది?

(ఎ) ఎ, బి, సి మరియు డి (బి) ఎ, బి మరియు డి (సి) సి మరియు డి (సి) బి, సి మరియు డి



8. Match List I (forms of power sharing) with List II (forms of government) and select the correct answer using the codes given below in the lists:

| | **List I** | **List II** |
|---|---|---|
| 1. | Power shared among different organs of government | A. Community government |
| 2. | Power shared among governments at different levels | B. Separation of powers |
| 3. | Power shared by different social groups | C. Coalition government |
| 4. | Power shared by two or more political parties | D. Federal government |

| | 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|---|
| (a) | D | A | B | C |
| (b) | B | C | D | A |
| (c) | B | D | A | C |
| (d) | C | D | A | B |

9. Consider the following two statements on power sharing and select the answer using the codes given below:
A. Power sharing is good for democracy.
B. It helps to reduce the possibility of conflict between social groups.

Which of these statements are true and false?

| |
|---|
| (a) A is true but B is false |
| (b) Both A and B are true |
| (c) Both A and B are false |
| (d) A is false but B is true |







Chapter 1.indd 24 2/21/2024 12:04:19 PM

8. జాబితా I (అధికార విభజన రూపాలు) ని జాబితా II (ప్రభుత్వ రూపాలు) తో జతచేయండి. క్రింద ఇవ్వబడిన జాబితాలోని ఆధారాలను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంపికచేయండి.

| | **జాబితా I** | **జాబితా II** |
|---|---|---|
| 1. | ప్రభుత్వంలోని వివిధ అంగాల మధ్య అధికార విభజన | ఎ. సామూహిక ప్రభుత్వం |
| 2. | వివిధ స్థాయిలలోని ప్రభుత్వాల మధ్య అధికార విభజన | బి. అధికారాల విభజన |
| 3. | వివిధ సామాజిక వర్గాల మధ్య అధికార విభజన | సి. సంకీర్ణ ప్రభుత్వం |
| 4. | రెండు లేదా అంతకంటే ఎక్కువ రాజకీయ పార్టీల మధ్య అధికార విభజన | డి. సమాఖ్య ప్రభుత్వం |

| | 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|---|
| (ఎ) | డి | ఎ | బి | సి |
| (బి) | బి | సి | డి | ఎ |
| (సి) | బి | డి | ఎ | సి |
| (డి) | సి | డి | ఎ | బి |

9. అధికార విభజనపై క్రింది రెండు వాక్యాలను పరిశీలించండి. దిగువ ఇవ్వబడిన ఆధారాలను ఉపయోగించి సమాధానాన్ని ఎంపికచేయండి:

ఎ. అధికార విభజన ప్రజాస్వామ్యానికి మంచిది.

బి. అధికార విభజన వివిధ సామాజిక వర్గాల మధ్య సంఘర్షణ అవకాశాలను తగ్గించడానికి సహాయపడుతుంది.

ఈ వాక్యాలలో ఏది సత్యం? ఏది అసత్యం?

(ఎ) A సత్యం, B అసత్యం

(బి) A మరియు B రెండూ సత్యాలు

(సి) A మరియు B రెండూ అసత్యాలు

(డి) A అసత్యం, B సత్యం







Chapter 1.indd 25 2/21/2024 12:04:19 PM

# Federalism

1072CH02

Chapter 2

## Overview

In the previous chapter, we noted that vertical division of power among different levels of government is one of the major forms of power-sharing in modern democracies. In this chapter, we focus on this form of power-sharing. It is most commonly referred to as federalism. We begin by describing federalism in general terms. The rest of the chapter tries to understand the theory and practice of federalism in India. A discussion of the federal constitutional provisions is followed by an analysis of the policies and politics that has strengthened federalism in practice. Towards the end of the chapter, we turn to the local government, a new and third tier of Indian federalism.


# సమాఖ్యవాదం

L3M6M9

అధ్యాయం 2

## అవలోకనం

ఆధునిక ప్రజాస్వామ్యాలలో వివిధ స్థాయిల ప్రభుత్వాలలో సమాంతరం కాని(వర్టికల్) అధికార విభజన ప్రధాన అధికార విభజనలలో ఒకటని గత అధ్యాయంలో మనం గమనించాం. ఈ అధ్యాయంలో ఈ విధమైన అధికార విభజనపై దృష్టిసారిద్దాం. దీనిని సాధారణంగా సమాఖ్య వాదం అని సూచిస్తాం. మనం సమాఖ్య వాదాన్ని సాధారణ పరిభాషలో వివరించడంతో ప్రారంభిద్దాం. మిగిలిన అధ్యాయం భారత దేశంలో సమాఖ్య వాదపు సిద్ధాంతాన్ని, ఆచరణను అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తుంది. మొదటిగా సమాఖ్య రాజ్యాంగ నిబంధనలను చర్చించడంతో పాటు, ఆచరణలో సమాఖ్య వాదాన్ని బలోపేతం చేసిన విధానాలను, రాజకీయాలను విశ్లేషిద్దాం. ఈ అధ్యాయపు చివరి భాగంలో భారత సమాఖ్య వ్యవస్థలో కొత్తది, మూడవ అంచెకు చెందిన స్థానిక ప్రభుత్వంపై దృష్టిసారిద్దాం.




## What is federalism?

Let us get back to the contrast between Belgium and Sri Lanka that we saw in the last chapter. You would recall that one of the key changes made in the Constitution of Belgium was to reduce the power of the Central Government and to give these powers to the regional governments. Regional governments existed in Belgium even earlier. They had their roles and powers. But all these powers were given to these governments and could be withdrawn by the Central Government. The change that took place in 1993 was that the regional governments were given constitutional powers that were no longer dependent on the central government. Thus, Belgium shifted from a unitary to a federal form of government. Sri Lanka continues to be, for all practical purposes, a unitary system where the national government has all the powers. Tamil leaders want Sri Lanka to become a federal system.

Federalism is a system of government in which the power is divided between a central authority and various constituent units of the country. Usually, a federation has two levels of government. One is the government for the entire country that is usually responsible for a few subjects of common national interest. The others are governments at the level of provinces or states that look after much of the day-to-day administering of their state. Both these levels of governments enjoy their power independent of the other.




Source: Montreal and Kingston, *Handbook of Federal Countries: 2002*, McGill-Queen's University Press, 2002.

*Though only 25 of the world's 193 countries have federal political systems, their citizens make up 40 per cent of the world's population. Most of the large countries of the world are federations. Can you notice an exception to this rule in this map?*


# సమాఖ్య వాదం అంటే ఏమిటి ?



నేను సందిగ్దంలో ఉన్నాను. భారత ప్రభుత్వాన్ని మనం ఏమని పిలవాలి? ఇది యూనియనా, సమాఖ్యా లేదా కేంద్రీకృతమా?

మనం గత అధ్యాయంలో చూసిన బెల్జియం, శ్రీలంకల మధ్య వైరుధ్యాన్ని తిరిగి పరిశీలిద్దాం. బెల్జియం రాజ్యాంగంలో చేసిన ''కేంద్ర ప్రభుత్వ అధికారాలలో కొన్ని తగ్గించి స్థానిక ప్రభుత్వాలకు ఇవ్వడం'' అనే ఈ కీలకమైన మార్పుని మీరు గుర్తుచేసుకోండి. అంతకు ముందు కూడా బెల్జియం లో స్థానిక ప్రభుత్వాలు ఉండేవి. వాటికి వాటి విధులు, అధికారాలు ఉండేవి. కానీ ఈ అధికారాలన్నీ ఈ ప్రభుత్వాలకు ఇవ్వబడ్డాయి. అయితే కేంద్ర ప్రభుత్వం వీటిని ఉపసంహరించుకోవచ్చు. 1993 లో జరిగిన మార్పు ఏమిటంటే స్థానిక ప్రభుత్వాలు కేంద్రంపై ఎంతమాత్రమూ ఆధారపడే పని లేకుండా వాటికి రాజ్యాంగ పరమైన అధికారాలు ఇవ్వబడ్డాయి. దీనితో బెల్జియం ఏక కేంద్ర ప్రభుత్వ రూపం నుండి సమాఖ్య ప్రభుత్వ రూపానికి మారిందని చెప్పవచ్చు. వాస్తవంగా, ఆచరణాత్మకంగా అన్ని అధికారాలు కలిగిన జాతీయ ప్రభుత్వంతో ఏక కేంద్ర వ్యవస్థగా శ్రీలంక కొనసాగుతున్నది. అయితే శ్రీలంక సమాఖ్య వ్యవస్థగా ఉండాలని తమిళ నాయకులు కోరుకుంటున్నారు.

సమాఖ్యవాదం ఒక ప్రభుత్వ వ్యవస్థ. దీనిలో అధికారం కేంద్రం మరియు వివిధ రాజ్యాంగబద్ధ వ్యవస్థల మధ్య విభజించబడి ఉంటుంది. సాధారణంగా సమాఖ్యలో రెండంచెల్లో ప్రభుత్వం ఉంటుంది. జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన కొన్ని సామాన్య అంశాలకు బాధ్యత వహిస్తూ మొత్తం దేశానికి సంబంధించిన ఒక ప్రభుత్వం ఉంటుంది. మిగిలినవి ప్రావిన్సులు లేదా రాష్ట్రస్థాయికి సంబంధించిన ప్రభుత్వాలు. అవి సంబంధిత రాష్ట్రాల రోజువారీ వ్యవహారాలను నిర్వహిస్తాయి. ఈ రెండు స్థాయిల ప్రభుత్వాలు దేనికవి స్వతంత్ర్యంగా ఉంటూ తమ అధికారాలను చెలాయిస్తూ ఉంటాయి.




Source: Montreal and Kingston, *Handbook of Federal Countries: 2002*, McGill-Queen's University Press, 2002.

*ప్రపంచంలో గల 193 దేశాలలో 25 దేశాలు మాత్రమే సమాఖ్య రాజకీయ వ్యవస్థలను కలిగి ఉన్నప్పటికీ, ఆ దేశాల జనాభా ప్రపంచ జనాభాలో 40 శాతం ఉంది. ప్రపంచంలోని పెద్ద దేశాలన్నీ ఎక్కువగా సమాఖ్యలు. మీరు ఈ పటంలో ఈ తరహా పాలనకు మినహాయింపుని గమనించగలరా?*

In this sense, federations are contrasted with unitary governments. Under the unitary system, either there is only one level of government or the sub-units are subordinate to the central government. The central government can pass on orders to the provincial or the local government. But in a federal system, the central government cannot order the state government to do something. State government has powers of its own for which it is not answerable to the central government. Both these governments are separately answerable to the people.

Let us look at some of the key features of federalism :

1 There are two or more levels (or tiers) of government.

2 Different tiers of government govern the same citizens, but each tier has its own JURISDICTION in specific matters of legislation, taxation and administration.

3 The jurisdictions of the respective levels or tiers of government are specified in the constitution. So the existence and authority of each tier of government is constitutionally guaranteed.

4 The fundamental provisions of the constitution cannot be unilaterally changed by one level of government. Such changes require the consent of both the levels of government.

5 Courts have the power to interpret the constitution and the powers of different levels of government. The highest court acts as an umpire if disputes arise between different levels of government in the exercise of their respective powers.

6 Sources of revenue for each level of government are clearly specified to ensure its financial autonomy.

7 The federal system thus has dual objectives: to safeguard and promote unity of the country, while at the same time accommodate regional diversity. Therefore, two aspects are crucial for the institutions and practice of federalism. Governments at different levels should agree to some rules of power-sharing. They should also trust that each would abide by its part of the agreement. An ideal federal system has both aspects : mutual trust and agreement to live together.

The exact balance of power between the central and the state government varies from one federation to another. This balance depends mainly on the historical context in which the federation was formed. There are two kinds of routes through which federations have been formed. The first route involves independent States coming together on their own to form a bigger unit, so that by pooling sovereignty and retaining identity, they can increase their security. This type of **'coming together' federations** include the USA, Switzerland and Australia. In this first category of federations, all the constituent States usually have equal power and are strong vis-à-vis the federal government.

The second route is where a large country decides to divide its power between the constituent States and the national government. India, Spain and Belgium are examples of this kind of **'holding together' federations.** In this second category, the Central Government tends to be more powerful vis-à-vis the States. Very often different constituent units of the federation have unequal powers. Some units are granted special powers.



If federalism works only in big countries, why did Belgium adopt it?

Glossary

*Jurisdiction:* The area over which someone has legal authority. The area may be defined in terms of geographical boundaries or in terms of certain kinds of subjects.

ఈ విధంగా సమాఖ్యలు ఏకకేంద్ర ప్రభుత్వాలతో విభేదిస్తాయి. ఏక కేంద్ర వ్యవస్థలో అయితే ప్రభుత్వం కేవలం ఒకే స్థాయిలోనైనా ఉంటుంది లేదా ఉపవిభాగాలు కేంద్ర ప్రభుత్వ అధీనంలోనైనా ఉంటాయి. ప్రావిన్సులకు లేదా స్థానిక ప్రభుత్వాలకు కేంద్రం ఆదేశాలు జారీ చేయవచ్చు. కాని సమాఖ్య వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏదైనా ఒక పని చేయమని ఆదేశించలేదు. రాష్ట్ర ప్రభుత్వానికి సొంత అధికారాలు ఉంటాయి. వీటి విషయంలో కేంద్ర ప్రభుత్వానికి జవాబుదారీగా ఉండాల్సిన అవసరం లేదు. ఈ రెండు ప్రభుత్వాలు విడివిడిగా ప్రజలకు జవాబుదారీగా ఉంటాయి.

సమాఖ్యవాదం యొక్క కొన్ని ముఖ్య లక్షణాలను చూద్దాం:

1 రెండు లేదా అంతకంటే ఎక్కువ స్థాయిల (అంచెల)లో ప్రభుత్వం.

2 వివిధ అంచెల ప్రభుత్వం పౌరులందరినీ పాలిస్తుంది. కానీ శాసన నిర్మాణం, పన్ను విధింపు, పరిపాలనలలో ప్రతీ అంచెకు ఒక నిర్దిష్టమైన **పరిధి** ఉంటుంది.

3 ఆయా స్థాయిల లేదా అంచెలలోని ప్రభుత్వాల పరిధిని రాజ్యాంగం నిర్దేశిస్తుంది. కాబట్టి ప్రతీ అంచెలోని ప్రభుత్వ ఉనికికీ, అధికారానికీ రాజ్యాంగ పరమైన హామీ ఉంటుంది.

4 రాజ్యాంగపు ప్రాథమిక నియమాలను ఏ అంచె ప్రభుత్వమూ ఏకపక్షంగా మార్చలేదు. అలాంటి మార్పులకు రెండు అంచెలలోని ప్రభుత్వాల సమ్మతి అవసరం .

5 రాజ్యాంగాన్నీ, వివిధ అంచెలలోని ప్రభుత్వ అధికారాలనూ వ్యాఖ్యానించే అధికారం న్యాయస్థానాలకు ఉంది. వాటికి ప్రత్యేకించబడిన అధికారాలను నిర్వర్తించడంలో వివిధ అంచెల ప్రభుత్వాల మధ్య వివాదాలు తలెత్తితే అత్యున్నత న్యాయస్థానం న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తుంది.

6 ప్రభుత్వం యొక్క ప్రతీ అంచెకు ఆర్థిక స్వయం ప్రతిపత్తి కల్పించడానికి ఆదాయ వనరులు స్పష్టంగా నిర్దేశించబడ్డాయి.

7 ఈ విధంగా సమాఖ్య వ్యవస్థకు ద్వంద్వ లక్ష్యాలున్నాయి: దేశ ఐక్యతను కాపాడడం, పెంపొందించడం, దీనితోపాటు అదే సమయంలో ప్రాంతీయ వైవిధ్యతను సర్దుబాటు చేసుకోగలగడం. కాబట్టి సమాఖ్య వాదాన్ని అనుసరించే వ్యవస్థలకూ, వాటి ఆచరణకూ రెండు అంశాలు కీలకమైనవి. వివిధ స్థాయిలలోని ప్రభుత్వాలు అధికార విభజనకు సంబంధించిన కొన్ని నియమాలను ఆమోదించాలి. ఈ ఒప్పందంలోని అంశాలకు తాము కట్టుబడి ఉంటామని ప్రతి ఒక్కరూ విశ్వసించాలి. ఒక ఆదర్శ సమాఖ్య రెండు అంశాలను కలిగి ఉంటుంది. అవి: పరస్పర నమ్మకం మరియు కలిసి ఉండడానికి అంగీకారం.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కచ్చితమైన అధికార సమతౌల్యత ఒక సమాఖ్య నుండి మరొక సమాఖ్యకు మారుతూ ఉంటుంది. సమాఖ్య ఏర్పడిన చారిత్రక నేపథ్యంపై ఈ సమతౌల్యత ప్రధానంగా ఆధారపడి ఉంటుంది. రెండు రకాల మార్గాల ద్వారా సమాఖ్యలు ఏర్పడతాయి. మొదటి పద్ధతిలో, తమంతట తాము కొన్ని స్వతంత్ర రాజ్యాలు కలిసి ఒక పెద్ద రాజ్యంగా ఏర్పడతాయి. తద్వారా తమ సార్వభౌమత్వాన్ని కేంద్రీకరించడం, గుర్తింపును నిలుపుకోవడం ద్వారా వారు తమ భద్రతను పెంచుకోవచ్చు. ఈ రకమైన **దగ్గరకు చేరడం** (కమింగ్ టుగెదర్) అనే సమాఖ్యలు అమెరికా, స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియాలలో ఉన్నాయి. ఈ మొదటి రకపు సమాఖ్యలో భాగమైన అన్ని రాష్ట్రాలూ ఫెడరల్ ప్రభుత్వ వ్యవస్థతో సమానమైన అధికారాలు, శక్తిని కలిగి ఉంటాయి.

రెండవ పద్ధతిలో ఒక పెద్ద దేశం తనలో భాగమైన రాష్ట్రాలు మరియు జాతీయ స్థాయి ప్రభుత్వం మధ్య తన అధికారాలను విభజించడానికి నిర్ణయిస్తుంది. భారతదేశం, స్పెయిన్ మరియు బెల్జియంలు ఈ రకమైన **'పట్టి ఉంచే'** (హోల్డింగ్ టుగెదర్) సమాఖ్యకు ఉదాహరణలు. ఈ రెండవ పద్ధతిలో రాష్ట్రాలతో పోలిస్తే కేంద్ర ప్రభుత్వం మరింత శక్తి వంతంగా ఉంటుంది. చాలాసార్లు సమాఖ్యలోని వివిధ విభాగాల మధ్య అధికారాల పంపిణీ అసమానంగా ఉంటుంది. కొన్ని విభాగాలకు ప్రత్యేక అధికారాలు ఇవ్వబడ్డాయి.



సమాఖ్య వాదం పెద్ద దేశాలలో మాత్రమే పని చేస్తే బెల్జియం దీనిని ఎందుకు స్వీకరించింది?

పద కోశం

**పరిధి:** ఒక ప్రాంతంపై ఒకరికి చట్టపరమైన అధికారం ఉండడం. ఈ ప్రాంతం భౌగోళిక సరిహద్దుల పరంగా లేదా కొన్ని నిర్దిష్ట అంశాల పరంగా కూడా కావచ్చు.




Some Nepalese citizens were discussing the proposals on the adoption of federalism in their new constitution. This is what some of them said:

*Khag Raj*: I don't like federalism. It would lead to reservation of seats for different caste groups as in India.

*Sarita*: Ours in not a very big country. We don't need federalism.

*Babu Lal*: I am hopeful that the Terai areas will get more autonomy if they get their own state government.

*Ram Ganesh*: I like federalism because it will mean that powers that were earlier enjoyed by the king will now be exercised by our elected representatives.

If you were participating in this conversation, what would be your response to each of these? Which of these reflect a wrong understanding of what federalism is? What makes India a federal country?

## What makes India a federal country?

Isn't that strange? Did our constitution makers not know about federalism? Or did they wish to avoid talking about it?



We have earlier seen how small countries like Belgium and Sri Lanka face so many problems of managing diversity. What about a vast country like India, with so many languages, religions and regions? What are the power sharing arrangements in our country?

Let us begin with the Constitution. India had emerged as an independent nation after a painful and bloody partition. Soon after Independence, several princely states became a part of the country. The Constitution declared India as a Union of States. Although it did not use the word federation, the Indian Union is based on the principles of federalism.

Let us go back to the seven features of federalism mentioned above. We can see that all these features apply to the provisions of the Indian Constitution. The Constitution originally provided for a two-tier system of government, the Union Government or what we call the Central Government, representing the Union of India and the State governments. Later, a third tier of federalism was added in the form of Panchayats and Municipalities. As in any federation, these different tiers enjoy separate jurisdiction. The Constitution clearly provided a three-fold distribution of legislative powers between the Union Government and the State Governments. Thus, it contains three lists:

- **Union List** includes subjects of national importance, such as defence of the country, foreign affairs, banking, communications and currency. They are included in this list because we need a uniform policy on these matters throughout the country. The Union Government alone can make laws relating to the subjects mentioned in the Union List.
- **State List** contains subjects of State and local importance, such as police, trade, commerce, agriculture and irrigation. The State Governments alone can make laws relating to the subjects mentioned in the State List.
- **Concurrent List** includes subjects of common interest to both the Union Government as well as the State Governments, such as




కొంత మంది నేపాల్ పౌరులు తమ కొత్త రాజ్యాంగంలో సమాఖ్యవాదాన్ని స్వీకరించడంపై చర్చిస్తున్నారు. వారిలో కొందరు ఇలా అన్నారు.

ఖగ్ రాజ్: సమాఖ్య వాదం అంటే నాకిష్టం లేదు. ఇది భారత దేశంలో లాగా వివిధ కుల వర్గాలకు ప్రత్యేక స్థానాలు కేటాయించడానికి దారితీస్తుంది.

సరిత : మనది పెద్ద దేశం కాదు. మనకు సమాఖ్య వాదం అవసరం లేదు.

బాబు లాల్: వారికి సొంత రాష్ట్ర ప్రభుత్వం వస్తే టెరాయ్ ప్రాంతాలకు అధిక స్వయం ప్రతిపత్తి లభిస్తుందని నేను ఆశిస్తున్నాను.

రామ్ గణేష్: సమాఖ్య వాదాన్ని నేను ఇష్టపడతాను. ఎందుకంటే గతంలో రాజుకు ఉన్న అధికారాలు ఇప్పుడు మన ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులకు సంక్రమిస్తాయి.

ఈ సంభాషణలో మీరు పాల్గొన్నట్లయితే ఇందులోని ప్రతీ దానిపై మీ స్పందన ఏమిటి ? ఇందులో ఏవి సమాఖ్యవాదం పై తప్పు అవగాహనను కల్పిస్తున్నాయి? భారత దేశాన్ని సమాఖ్య దేశంగా చేసేది ఏమిటి?

## భారత దేశాన్ని సమాఖ్య దేశంగా చేసేది ఏమిటి?

బెల్జియం, శ్రీలంక వంటి చిన్న దేశాలు వైవిధ్యాలను కొనసాగించడంలో అనేక సమస్యలను ఎలా ఎదుర్కొంటున్నాయో ఇది వరకే చూశాం. అనేక భాషలు, మతాలు, ప్రాంతాలతో కూడిన విశాలమైన భారతదేశం పరిస్థితి ఏమిటి? మన దేశంలో అధికార విభజనకు ఏర్పాట్లు ఏమిటి?

మనం రాజ్యాంగంతో ప్రారంభిద్దాం. ఒక బాధాకరమైన, రక్తపాతంతో కూడిన విభజన తరువాత భారత దేశం స్వతంత్ర దేశంగా ఆవిర్భవించింది. స్వాతంత్ర్యం తరువాత అనేక స్వదేశీ సంస్థానాలు దేశంలో భాగమయ్యాయి. రాజ్యాంగం భారత దేశాన్ని రాష్ట్రాల యూనియన్ గా ప్రకటించింది. సమాఖ్య అనే పదాన్ని ఉపయోగించనప్పటికీ, భారత యూనియన్ సమాఖ్య సూత్రాలపై ఆధారపడి ఉంది.

ఇది మీకు ఆశ్చర్యంగా లేదా- మన రాజ్యాంగ నిర్మాతలకు సమాఖ్య వాదం గురించి తెలియదా? లేదా వారు దాని గురించి మాట్లాడకూడదనుకున్నారా?



పైన తెల్పిన సమాఖ్య వాద లక్షణాలు ఏడింటిని మళ్లీ చూద్దాం. ఈ లక్షణాలన్నీ భారత రాజ్యాంగంలోని నిబంధనలకు వర్తించబడడం మనం చూడవచ్చు. వాస్తవానికి రాజ్యాంగం రెండంచెల ప్రభుత్వ వ్యవస్థను అందించింది. భారత యూనియన్ కు ప్రాతినిధ్యం వహించే యూనియన్ ప్రభుత్వం లేదా మనం సాధారణంగా పిలిచే కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు. తరువాత పంచాయితీలు, మున్సిపాలిటీలతో సమాఖ్య విధానంలోని మూడవ అంచె జోడించబడింది. మిగతా సమాఖ్యల లాగే ఈ విభిన్న అంచెలకు ప్రత్యేక పరిధి ఉంటుంది. రాజ్యాంగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మూడు రకాల శాసన అధికారాలను స్పష్టంగా ఏర్పాటు చేసింది. అలా దీనిలో మూడు జాబితాలు ఉన్నాయి.

- **కేంద్ర జాబితాలో** జాతీయ ప్రాముఖ్యత ఉన్న దేశరక్షణ, విదేశీ వ్యవహారాలు, బ్యాంకింగ్, సమాచార వ్యవస్థ మరియు ద్రవ్యం వంటి అంశాలు ఉన్నాయి. దేశ వ్యాప్తంగా ఈ విషయాలపై మనకు ఒకే విధానం అవసరం కాబట్టి వీటిని ఇందులో చేర్చడం జరిగింది. కేంద్ర జాబితాలో పేర్కొన్న అంశాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం మాత్రమే చట్టాలు చేయగలుగుతుంది.
- **రాష్ట్ర జాబితాలో** రాష్ట్ర, స్థానిక ప్రాముఖ్యత గల పోలీసు, వ్యాపారం, వాణిజ్యం, వ్యవసాయం మరియు నీటి పారుదల వంటి అంశాలు ఉన్నాయి. రాష్ట్ర జాబితాలో పేర్కొన్న అంశాలకు సంబంధించి రాష్ట్రప్రభుత్వాలు మాత్రమే చట్టాలు చేయగలుగుతాయి.
- **ఉమ్మడి జాబితాలో** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండింటికి ఉమ్మడి ఆసక్తి అంశాలైన విద్య, అడవులు, కార్మిక సంఘాలు, వివాహం, దత్తత మరియు వారసత్వంలు ఉన్నాయి.

education, forest, trade unions, marriage, adoption and succession. Both the Union as well as the State Governments can make laws on the subjects mentioned in this list. If their laws conflict with each other, the law made by the Union Government will prevail.

What about subjects that do not fall in any of the three lists? Or subjects like computer software that came up after the constitution was made? According to our constitution, the Union Government has the power to legislate on these 'residuary' subjects.

We noted above that most federations that are formed by 'holding together' do not give equal power to its constituent units. Thus, all States in the Indian Union do not have identical powers. Some States enjoy a special status. States such as Assam, Nagaland, Arunachal Pradesh and Mizoram enjoy special powers under certain provisions of the Constitution of India (Article 371) due to their peculiar social and historical circumstances. These special powers are especially enjoyed in relation to the protection of land rights of indigenous peoples, their culture and also preferential employment in government services. Indians who are not permanent residents of this State cannot buy land or house here. Similar special provisions exist for some other States of India as well.

There are some units of the Indian Union which enjoy very little power. These are areas which are too small to become an independent State but which could not be merged with any of the existing States. These areas, like Chandigarh, or Lakshadweep or the capital city of Delhi, are called Union Territories. These territories do not have the powers of a State. The Central Government has special powers in running these areas.

This sharing of power between the Union Government and the State Governments is basic to the structure of the Constitution. It is not easy to make changes to this power sharing arrangement. The Parliament cannot on its own change this arrangement. Any change to it has to be first passed by both the Houses of Parliament with at least two-thirds majority. Then it has to be ratified by the legislatures of at least half of the total States.

The judiciary plays an important role in overseeing the implementation of constitutional provisions and procedures. In case of any dispute about the division of powers, the High Courts and the Supreme Court make a decision. The Union and State Governments have the power to raise resources by levying taxes in order to carry on the government and the responsibilities assigned to each of them.



If agriculture and commerce are state subjects, why do we have ministers of agriculture and commerce in the Union cabinet?




Listen to one national and one regional news bulletin broadcast by All India Radio daily for one week. Make a list of news items related to government policies or decisions by classifying these into the following categories:

- News items that relate only to the Central Government,
- News items that relate only to your or any other State Government,
- News items about the relationship between the Central and State Governments.

ఈ జాబితాలో పేర్కొనబడిన అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ చట్టాలు చేయవచ్చు. ఈ చట్టాలు చేయడంలో వీటి మధ్య సంఘర్షణ తలెత్తితే, కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టమే చెల్లుతుంది.

ఈ మూడు జాబితాల క్రిందకు రాని అంశాల సంగతేమిటి? లేదా రాజ్యాంగం ఏర్పడిన తరువాత వచ్చిన కంప్యూటర్ సాఫ్ట్ వేర్ అంశం సంగతేమిటి? మన రాజ్యాంగం ప్రకారం ఈ 'అవశిష్ట' అంశాల పై శాసనాలు చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంది.

పట్టి ఉంచే (హోల్డింగ్ టుగెదర్) విధానం ద్వారా ఏర్పడిన చాలా సమాఖ్యలు వాటిలోని విభాగాలకు సమాన అధికారాలను ఇవ్వవని మనం పైన పేర్కొన్నాము. అలాగే భారత యూనియన్ లోని అన్ని రాష్ట్రాలకు సమాన అధికారాలు లేవు. కొన్ని రాష్ట్రాలు ప్రత్యేక హోదాను అనుభవిస్తున్నాయి. అస్సాం, నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్ మరియు మిజోరాం వంటి రాష్ట్రాలు వాటి ప్రత్యేక సామాజిక మరియు చారిత్రక పరిస్థితుల దృష్ట్యా భారత రాజ్యాంగం లోని కొన్ని నిబంధనల (ఆర్టికల్ 371) కింద ప్రత్యేక అధికారాలు కలిగి ఉన్నాయి. ఈ ప్రత్యేక అధికారాలు స్థానిక ప్రజలకు భూమిపై హక్కులు, సంస్కృతి పరిరక్షణ మరియు ప్రాధాన్యత గల ప్రభుత్వ సేవల ఉపాధికి సంబంధించినవి. ఆ రాష్ట్రాలలో శాశ్వత నివాసితులు కాని భారతీయులు ఇక్కడ భూమిగాని లేదా ఇల్లు గాని కొనలేరు. ఇలాంటి ప్రత్యేక నిబంధనలు భారతదేశంలో కొన్ని ఇతర రాష్ట్రాలలో కూడా ఉన్నాయి.

భారత యూనియన్ లోని కొన్ని ప్రాంతాలకు తక్కువ అధికారాలు ఉన్నాయి. ఇవి ప్రత్యేక రాష్ట్రాలుగా అవతరించలేనంత చిన్నవి. కానీ వాటిని ప్రస్తుతం ఉన్న రాష్ట్రాలలో విలీనం చేయలేము. ఇవి చండీగఢ్ లేదా లక్షదీవులు లేదా రాజధాని ఢిల్లీ లాంటివి. వీటిని కేంద్ర పాలిత ప్రాంతాలు అంటారు. ఈ భూభాగాలకు రాష్ట్రాలకు ఉండే అధికారాలు ఉండవు. ఈ ప్రాంతాల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక అధికారాలు ఉన్నాయి.

కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఈ అధికారాల విభజనే రాజ్యాంగ నిర్మాణానికి మూలం. ఈ అధికార విభజనలో మార్పులు చేయడం అంత సులభం కాదు. పార్లమెంట్ తనంత తానుగా దీనిని మార్చలేదు. దీనిలో ఏ మార్పు చేయాలన్నా ముందుగా పార్లమెంట్ లోని ఉభయ సభలు కనీసం మూడింట రెండు వంతుల మెజారిటీతో ఆమోదించాలి. తరువాత దీనిని మొత్తం రాష్ట్రాలలో కనీసం సగం రాష్ట్ర శాసన సభలు ఆమోదించాలి.

ఈ రాజ్యాంగ నిబంధనలు, విధానాల అమలును పర్యవేక్షించడంలో న్యాయవ్యవస్థ ప్రముఖ పాత్ర పోషిస్తుంది. అధికారాల విభజన పై ఏదైనా వివాదం తలెత్తితే హైకోర్టులు, సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకుంటాయి. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు తమకు అప్పగించిన బాధ్యతలను నిర్వహించడానికి పన్నులు విధించడం ద్వారా వనరులు సేకరించే అధికారం ఉంది.



వ్యవసాయం, వాణిజ్యం రాష్ట్ర అంశాలైతే కేంద్ర మంత్రి వర్గంలో వ్యవసాయ, వాణిజ్య శాఖా మంత్రులు ఎందుకు ఉన్నారు?





ఒక వారం పాటు ప్రతి రోజూ ఆల్ ఇండియా రేడియో ప్రసారం చేసే ఒక జాతీయ మరియు ఒక ప్రాంతీయ వార్తాంశాన్ని వినండి. ప్రభుత్వ విధానాలు లేదా నిర్ణయాలకు సంబంధించిన వార్తల జాబితాను ఈ క్రింది భాగాలుగా వర్గీకరించండి.

- కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే సంబంధించిన వార్తలు.
- మీ రాష్ట్రం లేదా ఇతర రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రమే సంబంధించిన వార్తాంశాలు.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలకు సంబంధించిన వార్తాంశాలు.


## Let us revise

- Pokharan, the place where India conducted its nuclear tests, lies in Rajasthan. Suppose the Government of Rajasthan was opposed to the Central Government's nuclear policy, could it prevent the Government of India from conducting the nuclear tests?
- Suppose the Government of Sikkim plans to introduce new textbooks in its schools. But the Union Government does not like the style and content of the new textbooks. In that case, does the state government need to take permission from the Union Government before these textbooks can be launched?
- Suppose the Chief Ministers of Andhra Pradesh, Chhattisgarh and Orissa have different policies on how their state police should respond to the naxalites. Can the Prime Minister of India intervene and pass an order that all the Chief Ministers will have to obey?






- భారతదేశం అణుపరీక్షలు నిర్వహించిన పోఖ్రాన్ రాజస్థాన్ లో ఉంది. ఒక వేళ రాజస్థాన్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ అణు విధానాన్ని వ్యతిరేకించిందని అనుకుందాం. అప్పుడు అది భారత ప్రభుత్వాన్ని అణుపరీక్షలు నిర్వహించకుండా నిలువరించగలదా ?
- సిక్కిం ప్రభుత్వం కొత్త పాఠ్యపుస్తకాలను తమ పాఠశాలల్లో ప్రవేశ పెట్టాలని యోచిస్తోందనుకుందాం. అయితే కేంద్ర ప్రభుత్వానికి కొత్త పాఠ్య పుస్తకాల శైలి మరియు అందులోని విషయం నచ్చలేదు. అటువంటి సమయంలో ఈ పాఠ్య పుస్తకాలను ప్రవేశపెట్టే ముందు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవలసిన అవసరం ఉందా?
- నక్సలైట్ల సమస్యపై రాష్ట్ర పోలీసులు స్పందించే విషయంలో ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ గడ్ మరియు ఒరిస్సా రాష్ట్ర ముఖ్యమంత్రుల విధానాలు భిన్నంగా ఉన్నాయని అనుకుందాం. ఈ విషయంలో భారత ప్రధానమంత్రి జోక్యం చేసుకొని, ముఖ్యమంత్రులందరూ పాటించాల్సిందేనని ఒక ఉత్తర్వును జారీ చేయగలరా?




## How is federalism practised?

Constitutional provisions are necessary for the success of federalism but these are not sufficient. If the federal experiment has succeeded in India, it is not merely because of the clearly laid out constitutional provisions. The real success of federalism in India can be attributed to the nature of democratic politics in our country. This ensured that the spirit of federalism, respect for diversity and desire for living together became shared ideals in our country. Let us look at some of the major ways in which this happened.

### Linguistic States

The creation of linguistic States was the first and a major test for democratic politics in our country. If you look at the political map of India when it began its journey as a democracy in 1947 and that of 2019, you will be surprised by the extent of the changes. Many old States have vanished and many new States have been created. Areas, boundaries and names of the States have been changed.

In 1947, the boundaries of several old States of India were changed in order to create new States. This was done to ensure that people who spoke the same language lived in the same State. Some States were created not on the basis of language but to recognise differences based on culture, ethnicity or geography. These include States like Nagaland, Uttarakhand and Jharkhand.




- *Has your village/ town/ city remained under the same State since Independence? If not, what was the name of the earlier State?*
- *Can you identify names of three States in 1947 that have been changed later?*
- *Identify any three States which have been carved out of bigger States.*

## సమాఖ్యవాదం ఆచరణలో ఎలా ఉంది ?

సమాఖ్యవాదం విజయవంతం కావడానికి రాజ్యాంగ పరమైన నిబంధనలు అవసరం. అయితే, ఇవి మాత్రమే సరిపోవు. ఒకవేళ సమాఖ్య విధానం భారత దేశంలో విజయవంతమైతే అది కేవలం రాజ్యాంగ నిబంధనల వల్ల మాత్రమే కాదు. భారతదేశంలో సమాఖ్య వాదం యొక్క నిజమైన విజయానికి మన దేశంలోని ప్రజాస్వామ్య రాజకీయాల స్వభావమే కారణమని చెప్పవచ్చు. సమాఖ్య స్ఫూర్తి, వైవిధ్యం ఎడల గౌరవం, కలిసి జీవించాలనే కోరిక మన దేశ ఆదర్శాలుగా ఉండటం వలన ఇది సాధ్యమైంది. ఇది ప్రధానంగా ఎన్ని విధాలుగా జరిగిందో పరిశీలిద్దాం.

### భాషాప్రయుక్త రాష్ట్రాలు

మన దేశంలో భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు ప్రజాస్వామ్య రాజకీయాలకు మొదటి ప్రధాన పరీక్ష. మీరు భారత రాజకీయ పటాన్ని పరిశీలిస్తే 1947లో భారతదేశం తన ప్రజాస్వామ్య ప్రయాణాన్ని ప్రారంభించిన నాటికీ, ఈ నాటికీ (2019) మధ్య జరిగిన మార్పులు మీకు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. చాలా పాత రాష్ట్రాలు కనుమరుగై చాలా కొత్త రాష్ట్రాలు ఏర్పడ్డాయి. రాష్ట్రాల విస్తీర్ణాలు, సరిహద్దులు మరియు పేర్లు మార్చబడ్డాయి.

కొత్త రాష్ట్రాలను ఏర్పరచడానికి 1947లో అనేక పాత రాష్ట్రాల సరిహద్దులు మార్చబడ్డాయి. ఒకే భాష మాట్లాడే ప్రజలు ఒకే రాష్ట్రంలో ఉండేలా చూసేందుకు ఇది జరిగింది. కొన్ని రాష్ట్రాలు భాష ఆధారంగా కాకుండా సంస్కృతి, జాతి లేదా భౌగోళిక భేదాల గుర్తింపు ఆధారంగా ఏర్పాటుచేయబడ్డాయి. వీటిలో నాగాలాండ్, ఉత్తరాఖండ్ మరియు ఝార్కండ్ వంటి రాష్ట్రాలు ఉన్నాయి.




- *స్వతంత్ర్యం వచ్చిన నాటి నుండి మీ గ్రామం / పట్టణం / నగరం అదే రాష్ట్రం క్రిందనే ఉందా? లేకపోతే, ఇంతకు ముందు ఉన్న రాష్ట్రం పేరేమిటి?*
- *1947 లో రాష్ట్రాలుగా ఉండి ఆ తరువాత మార్పుకు గురియైన మూడు రాష్ట్రాలను గుర్తించగలరా?*
- *పెద్ద రాష్ట్రాలలో ఉండి తరువాత వేరు చేయబడిన ఏవైనా మూడు రాష్ట్రాలను గుర్తించండి.*

When the demand for the formation of States on the basis of language was raised, some national leaders feared that it would lead to the disintegration of the country. The Central Government resisted linguistic States for some time. But the experience has shown that the formation of linguistic States has actually made the country more united. It has also made administration easier.




Why Hindi? Why not Bangla or Telugu?

## Language policy

A second test for Indian federation is the language policy. Our Constitution did not give the status of national language to any one language. Hindi was identified as the official language. But Hindi is the mother tongue of only about 40 per cent of Indians. Therefore, there were many safeguards to protect other languages. Besides Hindi, there are 21 other languages recognised as Scheduled Languages by the Constitution. A candidate in an examination conducted for the Central Government positions may opt to take the examination in any of these languages. States too have their own official languages. Much of the government work takes place in the official language of the concerned State.

Unlike Sri Lanka, the leaders of our country adopted a very cautious attitude in spreading the use of Hindi. According to the Constitution, the use of English for official purposes was to stop in 1965. However, many non-Hindi speaking States demanded that the use of English continue. In Tamil Nadu, this movement took a violent form. The Central Government responded by agreeing to continue the use of English along with Hindi for official purposes. Many critics think that this solution favoured the English-speaking elite. Promotion of Hindi continues to be the official policy of the Government of India. Promotion does not mean that the Central Government can impose Hindi on States where people speak a different language. The flexibility shown by Indian political leaders helped our country avoid the kind of situation that Sri Lanka finds itself in.

## Centre-State relations

Restructuring the Centre-State relations is one more way in which federalism has been strengthened in practice. How the constitutional arrangements for sharing power work in reality depends to a large extent on how the ruling parties and leaders follow these arrangements. For a long time, the same party ruled both at the Centre and in most of the States. This meant that the State Governments did not exercise their rights as autonomous federal units. As and when the ruling party at the State level was different, the parties that ruled at the Centre tried to undermine the power of the States. In those days, the Central Government would often misuse the Constitution to dismiss the State Governments that were controlled by rival parties. This undermined the spirit of federalism.

All this changed significantly after 1990. This period saw the rise of regional political parties in many States of the country. This was also the beginning of the era of COALITION GOVERNMENTS at the Centre. Since no single party got a clear majority in the Lok Sabha, the major national parties had to enter into an alliance with many parties including several regional parties to form a government at the Centre.

### Glossary

*Coalition government:* A government formed by the coming together of at least two political parties. Usually partners in a coalition form a political alliance and adopt a common programme.

భాషా ప్రాతిపదికన రాష్ట్రాలు ఏర్పాటు చేయాలనే డిమాండ్ వచ్చినప్పుడు అది దేశ విచ్ఛిన్నానికి దారితీస్తుందని కొందరు జాతీయ నాయకులు భయపడ్డారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును కేంద్ర ప్రభుత్వం కొంతకాలం ప్రతిఘటించింది. కానీ భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు వాస్తవానికి దేశాన్ని మరింత ఐక్యం చేసిందని అనుభవం చెపుతోంది. ఇది పరిపాలనను కూడా సులభతరం చేసింది.

## భాషా విధానం


భారతీయ సమాఖ్య కు రెండవ పరీక్ష భాషా విధానం. మన రాజ్యాంగం ఏ ఒక్క భాషకు జాతీయ భాషా హోదా ఇవ్వలేదు. హిందీని అధికార భాష గా గుర్తించారు. కాని హిందీ 40 శాతం మంది భారతీయులకు మాత్రమే మాతృభాష. అందువల్ల ఇతర భాషలను కాపాడడానికి అనేక రక్షణలు కల్పించబడ్డాయి. హిందీతో పాటు 21 ఇతర భాషలను షెడ్యూల్డ్ భాషలుగా రాజ్యాంగం గుర్తించింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిర్వహించే పరీక్షలను రాయడానికి ఒక అభ్యర్థి ఇందులో ఏ భాషనైనా ఎంచుకోవచ్చు. రాష్ట్రాలకు కూడా వాటి స్వంత అధికార భాషలు ఉన్నాయి. ప్రభుత్వ పాలన అంతా సంబంధిత రాష్ట్ర అధికార భాషలోనే జరుగుతుంది.

శ్రీలంకలా కాకుండా మనదేశ నాయకులు హిందీ భాషను వ్యాప్తి చేయడంలో చాలా జాగ్రత్తలు పాటించారు. రాజ్యాంగం ప్రకారం 1965 లో అధికారిక అవసరాల కోసం ఇంగ్లీషు వాడకం ఆపివేయాలి. అయినప్పటికీ హిందీ భాషేతర రాష్ట్రాలు ఇంగ్లీషు వాడకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేసాయి. తమిళనాడులో ఈ ఉద్యమం హింసాత్మకంగా మారింది. దీనికి స్పందించిన కేంద్ర ప్రభుత్వం అధికారిక అవసరాల కోసం హిందీతో పాటు ఇంగ్లీషు వాడకాన్ని ఆమోదించింది. ఇది ఇంగ్లీషు మాట్లాడే ఉన్నత వర్గాలకు అనుకూలంగా ఉందని విమర్శకులు భావించారు. హిందీని ప్రోత్సహించడం భారత ప్రభుత్వం యొక్క ఒక అధికారిక విధానంగా కొనసాగుతున్నది. ప్రోత్సహించడం అంటే కేంద్ర ప్రభుత్వం ఇతర భాష మాట్లాడే రాష్ట్రాలపై హిందీని రుద్దడం కాదు. భారత రాజకీయ నాయకులు చూపిన ఈ చొరవ, శ్రీలంక ఎదుర్కొన్న పరిస్థితులు మన దేశంలో రాకుండా నివారించగల్గింది.

## కేంద్ర – రాష్ట్ర సంబంధాలు

కేంద్ర – రాష్ట్ర సంబంధాల పునర్నిర్మాణం మరొక మార్గం. సమాఖ్య వాదాన్ని ఆచరణలో బలోపేతం చేయడానికి వాస్తవంగా ఉపకరించే "అధికార విభజనకు సంబంధించిన రాజ్యాంగ పరమయిన ఏర్పాట్లు" ఎలా పనిచేస్తాయి అనేది అధికార పార్టీలు మరియు నాయకులు వీటిని ఎలా అనుసరిస్తారు అనే దానిపై ఆధారపడి ఉంటుంది. చాలా కాలం పాటు కేంద్రంలోను, అనేక రాష్ట్రాలలోను ఒకే పార్టీ అధికారంలో ఉండేది. దీని అర్థం రాష్ట్ర ప్రభుత్వాలు స్వయం ప్రతిపత్తి కల్గిన సమాఖ్య యూనిట్లుగా తమ హక్కులను వినియోగించుకోలేదని కాదు. కేంద్ర, రాష్ట్రాలలో భిన్న పార్టీలకు చెందిన ప్రభుత్వాలు ఉన్నప్పుడు, కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ రాష్ట్రాల అధికారాలను తగ్గించేందుకు ప్రయత్నించింది. ఆ రోజులలో ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయడానికి కేంద్ర ప్రభుత్వం చాలాసార్లు రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేసింది. ఇది సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసింది.

1990 తరువాత ఈ పరిస్థితులు గణనీయంగా మారాయి. ఈ కాలంలో దేశంలోని అనేక రాష్ట్రాలలో ప్రాంతీయ రాజకీయ పార్టీల ప్రాబల్యం పెరిగింది. ఇది కేంద్రంలో **సంకీర్ణ ప్రభుత్వాల** ప్రారంభానికి నాంది పలికింది. లోక్ సభలో ఏ ఒక్క పార్టీకి స్పష్టమయిన మెజారిటీ రాకపోవడంతో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రధాన జాతీయ పార్టీలు ఇతర పార్టీలతో మరియు అనేక ప్రాంతీయ పార్టీలతో పొత్తు పెట్టుకోవలసి వచ్చింది.




హిందీ ఎందుకు?
బంగ్లా లేదా తెలుగు
ఎందుకు కాదు?

### పద కోశం

**సంకీర్ణ ప్రభుత్వం:** కనీసం రెండు రాజకీయ పార్టీల కలయికతో ఏర్పడిన ప్రభుత్వం. సాధారణం గా సంకీర్ణంలోని భాగస్వామ్య పార్టీలు రాజకీయ కూటమిని ఏర్పరచుకొని ఉమ్మడి కార్యక్రమాన్ని అవలంబిస్తాయి.

*The States Plead for More Powers*




© Kutty - *Laughing with Kutty*

*Perils of Running a Coalition Government*




© Ajith Ninan - *India Today Book of Cartoons*

*Here are two cartoons showing the relationship between Centre and States. Should the State go to the Centre with a begging bowl? How can the leader of a coalition keep the partners of government satisfied?*

This led to a new culture of power sharing and respect for the autonomy of State Governments. This trend was supported by a major judgement of the Supreme Court that made it difficult for the Central Government to dismiss state governments in an arbitrary manner. Thus, federal power sharing is more effective today than it was in the early years after the Constitution came into force.



Are you suggesting that regionalism is good for our democracy? Are you serious?

రాష్ట్రాలు మరిన్ని అధికారాల కోసం అర్థించడం.




© Kutty - *Laughing with Kutty*

*సంకీర్ణ ప్రభుత్వం నడపడంలో ప్రమాదాలు*




© Ajith Ninan - *India Today Book of Cartoons*

కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాన్ని తెలిపే రెండు వ్యంగ్య చిత్రాలు ఇక్కడ ఉన్నాయి. రాష్ట్రం, కేంద్రం వద్దకు భిక్షా పాత్రతో వెళ్ళాలా? సంకీర్ణ ప్రభుత్వ నాయకుడు ప్రభుత్వంలో భాగస్వాములను ఎలా సంతృప్తి పరచగలడు?

ఇది రాష్ట్ర ప్రభుత్వాల స్వయం ప్రతిపత్తి పట్ల గౌరవం కలిగి ఉండడం, అధికారాన్ని పంచుకోవడం అనే కొత్త సంస్కృతికి దారితీసింది. కేంద్ర ప్రభుత్వం ఏక పక్ష ధోరణితో రాష్ట్ర ప్రభుత్వాలను తొలగించడాన్ని కష్టతరం చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ద్వారా ఈ ధోరణికి మద్దతు లభించింది. కాబట్టి రాజ్యాంగం అమలులోకి వచ్చిన తొలినాళ్ళలో కంటే సమాఖ్య అధికారాల విభజన ఈ రోజు మరింత ప్రభావవంతంగా ఉంది.



మన ప్రజాస్వామ్యానికి ప్రాంతీయ వాదం మంచిదని మీరు భావిస్తున్నారా? నిజంగానా?

## Linguistic diversity of India

How many languages do we have in India? The answer depends on how one counts it. The latest information that we have is from the Census of India held in 2011. This census recorded more than 1300 distinct languages which people mentioned as their mother tongues. These languages were grouped together under some major languages. For example, languages like Bhojpuri, Magadhi, Bundelkhandi, Chhattisgarhi, Rajasthani and many others were grouped together under 'Hindi'. Even after this grouping, the Census found 121 major languages. Of these, 22 languages are now included in the Eighth Schedule of the Indian Constitution and are therefore called 'Scheduled Languages'. Others are called 'non-Scheduled Languages'. In terms of languages, India is perhaps the most diverse country in the world.

A look at the enclosed table makes it clear that no one language is the mother tongue of the majority of our population. The largest language, Hindi, is the mother tongue of only about 44 per cent Indians. If we add to that all those who knew Hindi as their second or third language, the total number was still less than 50 per cent in 2011. As for English, only 0.02 per cent Indians recorded it as their mother tongue. Another 11 per cent knew it as a second or third language.

Read this table carefully, but you need not memorise it. Just do the following:

- Make a bar or pie chart on the basis of this information.
- Prepare a map of linguistic diversity of India by shading the region where each of these languages is spoken on the map of India.
- Find out about any three languages that are spoken in India but are not included in this table.

### Scheduled Languages of India

| Language | Proportion of speakers (%) |
|---|---|
| Assamese | 1.26 |
| Bengali | 8.03 |
| Bodo | 0.12 |
| Dogri | 0.21 |
| Gujarati | 4.58 |
| Hindi | 43.63 |
| Kannada | 3.61 |
| Kashmiri | 0.56 |
| Konkani | 0.19 |
| Maithili | 1.12 |
| Malayalam | 2.88 |
| Manipuri | 0.15 |
| Marathi | 6.86 |
| Nepali | 0.24 |
| Odia | 3.10 |
| Punjabi | 2.74 |
| Sanskrit | N |
| Santali | 0.61 |
| Sindhi | 0.23 |
| Tamil | 5.70 |
| Telugu | 6.70 |
| Urdu | 4.19 |

N — Stands for negligible.
*Source*: http://www.censusindia.gov.in

## భారతదేశంలో భాషా వైవిధ్యం

భారత దేశంలో మనకు ఎన్ని భాషలు ఉన్నాయి? దీనికి సమాధానం మనం వాటిని ఎలా లెక్కిస్తాం అనే దానిపై ఆధారపడి ఉంటుంది. 2011 భారత జనాభా లెక్కల వివరాలే మనకున్న తాజా సమాచారం. 1300 కంటే ఎక్కువ భాషలను ప్రజలు తమ మాతృభాషలుగా పేర్కొన్నారని ఈ జనాభా లెక్కలు నమోదుచేసాయి. ఈ భాషలు కొన్ని ప్రధాన సమూహాలుగా చేయబడ్డాయి. ఉదాహరణకు భోజ్ పూరి, మాగధి, బుందేల్ ఖండి, ఛత్తీస్ గఢి, రాజస్థాని మరియు అనేక ఇతర భాషలను హిందీ సమూహం క్రింద చేర్చారు. వీటిని భాషా సమూహాలుగా విభజించిన తరువాత కూడా జన గణన 121 ప్రధాన భాషలను గుర్తించింది. ఇందులో 22 ప్రధాన భాషలను భారత రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చారు. అందువల్ల వీటిని షెడ్యూల్డ్ భాషలు అంటారు. మిగిలిన వాటిని 'నాన్ షెడ్యూల్డ్ భాషలు' అంటారు. భాషల పరంగా భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వైవిధ్యమైన దేశం అని చెప్పవచ్చు.

పట్టికను పరిశీలిస్తే మన జనాభాలో ఏ ఒక్క భాష కూడా అధిక సంఖ్యాకుల మాతృభాష కాదు. అతి పెద్ద భాష అయిన హిందీ కేవలం 44 శాతం భారతీయులకు మాత్రమే మాతృ భాష. దీనికి తోడు హిందీ ద్వితీయ లేదా తృతీయ భాషగా తెలిసిన వారందరినీ కలిపినా 2011 లో వారి సంఖ్య 50శాతం కంటే తక్కువగానే ఉంది. ఆంగ్లం విషయానికొస్తే కేవలం 0.02 శాతం భారతీయులు మాత్రమే తమ మాతృభాషగా నమోదు చేసుకొన్నారు. మరో 11 శాతం మందికి ఇది రెండవ లేదా మూడవ భాషగా తెలుసు.

ఈ పట్టికను జాగ్రత్తగా చదవండి. మీరు దీన్ని బట్టీ పట్టవలసిన అవసరం లేదు. దీనితో క్రింది విధంగా చేయండి.

- ఈ సమాచారం ఆధారంగా బార్ లేదా పై చార్ట్ ను రూపొందించండి.
- భారతదేశ పటంలో ఈ భాషలు మాట్లాడే ప్రాంతాల్ని షేడింగ్ చేయడం ద్వారా భారత దేశ భాషా వైవిధ్య పటమును సిద్ధం చేయండి.
- ఈ పట్టికలో చేర్చబడని భారతదేశంలో మాట్లాడే ఏవైనా మూడు భాషలను గురించి కనుగొనండి.

### భారతదేశ షెడ్యూల్డ్ భాషలు

| భాష | మాట్లాడే వారి నిష్పత్తి (%) |
|---|---|
| అస్సామీ | 1.26 |
| బెంగాలీ | 8.03 |
| బోడో | 0.12 |
| డోగ్రి | 0.21 |
| గుజరాతీ | 4.58 |
| హిందీ | 43.63 |
| కన్నడ | 3.61 |
| కాశ్మీరీ | 0.56 |
| కొంకణి | 0.19 |
| మైథిలి | 1.12 |
| మలయాళం | 2.88 |
| మణిపురి | 0.15 |
| మరాఠీ | 6.86 |
| నేపాలీ | 0.24 |
| ఒడియా | 3.10 |
| పంజాబీ | 2.74 |
| సంస్కృతం | N |
| సంతాలీ | 0.61 |
| సింధీ | 0.23 |
| తమిళం | 5.70 |
| తెలుగు | 6.70 |
| ఉర్దూ | 4.19 |

N — అతి తక్కువ

*Source*: http://www.censusindia.gov.in




Read the following excerpts from an article by noted historian, Ramachandra Guha, that appeared in the *Times of India* on November 1, 2006:

"The report of the States Reorganisation Commission (SRC), was implemented exactly 50 years ago, on November 1, 1956. This, in its own time and own way, has also transformed the political and institutional life of the nation. … Gandhi and other leaders promised their followers that when freedom came, the new nation would be based on a new set of provinces, these based on the principle of language. However, when India was finally freed in 1947, it was also divided...

Partition was the consequence of a primordial attachment to one's faith; how many more partitions would that other primordial loyalty, language, lead to? So ran the thinking of Nehru, Patel and Rajaji.

Far from undermining Indian unity, linguistic states have helped strengthen it. It has proved to be perfectly consistent to be Kannadiga and Indian, Bengali and Indian, Tamil and Indian, Gujarati and Indian. To be sure, these states based on language sometimes quarrel with one another.

While these disputes are not pretty, they could in fact have been far worse.

It is the formation of linguistic states that has allowed India to escape what might have been a worse fate still. If the sentiments of the native speakers of Telugu, Marathi, et. al. had been disregarded, what we might have here was: 'One language: 14 or 15 nations'."

Take the example of your own state or any other state that was affected by linguistic reorganisation. Write a short note for or against the argument given by the author here on the basis of that example.




నవంబర్ 1, 2006 న టైమ్స్ ఆఫ్ ఇండియాలో ప్రముఖ చరిత్ర కారుడు రామచంద్ర గుహ ప్రచురించిన వ్యాసం నుండి క్రింది సారాంశాలను తీసుకోవడం జరిగింది. వీటిని చదవండి.

"రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ కమీషన్ (ఎస్ ఆర్ సి) నివేదిక సరిగ్గా 50 సంవత్సరాల క్రితం నవంబర్1, 1956 న అమలు చేయబడింది. ఇది తనదైన సమయంలో, తనదైన మార్గంలో దేశం యొక్క రాజకీయ, సంస్థాగత జీవితాన్ని మార్చింది.... స్వాతంత్రం వచ్చిన తరువాత భాషా సూత్రం ఆధారంగా నూతన దేశంలో నూతన రాష్ట్రాలను ఏర్పాటు చేస్తామని గాంధీ మరియు ఇతర నాయకులు తమ అనుచరులకు వాగ్దానం చేసారు. అయితే 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినపుడు అది కూడా విభజించబడింది.

మతతత్వ ధోరణి విభజనకు దారి తీసింది. అయితే భాషాభిమానం ఇంకెన్ని విభజనలకు దారితీస్తుందో? అనే రీతిలో నెహ్రు, పటేల్, రాజాజీల ఆలోచన సాగింది.

భాషాప్రయుక్త రాష్ట్రాలు భారత సమైక్యతను బలహీనపరచడానికి బదులుగా బలోపేతం చేయడానికి సహాయపడ్డాయి. దేశంలో కన్నడిగులు, బెంగాలీలు, తమిళులు, గుజరాతీలు వీరంతా తమను భారతీయులుగానే భావించడం ద్వారా ఇది నిరూపించబడింది. వాస్తవానికి ఈ భాష ఆధారంగాఏర్పడిన రాష్ట్రాలు కొన్నిసార్లు ఒకదానితో ఒకటి పోట్లాడుకున్నాయి.

ఈ వివాదాలు సరైన కారణాలపై కాకుంటే తీవ్ర రూపాన్ని కూడా దాలుస్తాయి.

భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు వలన భారత దేశం ఒక పెను ప్రమాదం నుండి తప్పించుకొంది. తెలుగు, మరాఠీ భాషీయుల భావోద్వేగాలను పరిగణనలోకి తీసుకోనట్లయితే ఇక్కడ 'ఒక భాష –14 లేదా 15 దేశాలు ఉండేవి'."

మీ స్వంత రాష్ట్రాన్ని లేదా భాషా పునర్ వ్యవస్థీకరణ ద్వారా ప్రభావితమైన ఏదైనా ఇతర రాష్ట్రాన్ని ఉదాహరణగా తీసుకోండి. ఆ ఉదాహరణ ఆధారంగా ఇక్కడ రచయిత ఇచ్చిన వాదనకు అనుకూలంగా లేదా వ్యతిరేకంగా రాయండి.

## Decentralisation in India



So, we are like a three-tier coach in a train! I always prefer the lower berth!

We noted above that federal governments have two or more tiers of governments. We have so far discussed the two-tiers of government in our country. But a vast country like India cannot be run only through these two-tiers. States in India are as large as independent countries of Europe. In terms of population, Uttar Pradesh is bigger than Russia, Maharashtra is about as big as Germany. Many of these States are internally very diverse. There is thus a need for power sharing within these States. Federal power sharing in India needs another tier of government, below that of the State governments. This is the rationale for decentralisation of power. Thus, resulted a third-tier of government, called local government.

When power is taken away from Central and State governments and given to local government, it is called decentralisation. The basic idea behind decentralisation is that there are a large number of problems and issues which are best settled at the local level. People have better knowledge of problems in their localities. They also have better ideas on where to spend money and how to manage things more efficiently. Besides, at the local level it is possible for the people to directly participate in decision making. This helps to inculcate a habit of democratic participation. Local government is the best way to realise one important principle of democracy, namely local self-government.

The need for decentralisation was recognised in our Constitution. Since then, there have been several attempts to decentralise power to the level of villages and towns. Panchayats in villages and municipalities in urban areas were set up in all the States. But these were directly under the control of state governments. Elections to these local governments were not held regularly. Local governments did not have any powers or resources of their own. Thus, there was very little decentralisation in effective terms.

A major step towards decentralisation was taken in 1992. The Constitution was amended to make the third-tier of democracy more powerful and effective.

- Now it is constitutionally mandatory to hold regular elections to local government bodies.
- Seats are reserved in the elected bodies and the executive heads of these institutions for the Scheduled Castes, Scheduled Tribes and Other Backward Classes.
- At least one-third of all positions are reserved for women.
- An independent institution called the State Election Commission has been created in each State to conduct panchayat and municipal elections.
- The State governments are required to share some powers and revenue with local government bodies. The nature of sharing varies from State to State.

Rural local government is popularly known by the name panchayati raj. Each village, or a group of villages in some States, has a gram panchayat. This is a council consisting of several ward members, often called panch, and a president or sarpanch. They are directly

# భారతదేశంలో వికేంద్రీకరణ



మనం రైలులో త్రీ టైర్ కోచ్ వలె ఉన్నాం! నేనెప్పుడూ లోయర్ బెర్త్ నే ఇష్ట పడతాను!

సమాఖ్య ప్రభుత్వాలలో రెండు లేదా అంతకంటె ఎక్కువ అంచెల ప్రభుత్వాలుంటాయని పైన పేర్కొన్నాం. మన దేశంలోని రెండంచెల ప్రభుత్వాల గురించి మనం ఇప్పటి వరకు చర్చించాం. కాని భారతదేశం వంటి విశాల దేశాన్ని ఈ రెండంచెల ద్వారా మాత్రమే నడపలేము. భారతదేశంలోని రాష్ట్రాలు ఐరోపాలోని స్వంతత్ర దేశాలంత పెద్దవి. జనాభా పరంగా ఉత్తరప్రదేశ్ రష్యా కంటే పెద్దది. మహారాష్ట్ర సుమారుగా జర్మనీ అంత పెద్దది. చాలా రాష్ట్రాలలో అంతర్గత వైవిధ్యం ఉంది. అందువల్ల ఈ రాష్ట్రాల లోపల కూడా అధికార విభజన అవసరం ఉంది. భారత సమాఖ్యలో అధికారాల విభజన కోసం రాష్ట్ర ప్రభుత్వాల దిగువన మరొక అంచె ప్రభుత్వం అవసరం ఉంది. అధికార వికేంద్రీకరణకు ఇది హేతువు. ఈ విధంగా మూడవ అంచెగా స్థానిక ప్రభుత్వాలు ఏర్పడ్డాయి.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి అధికారాలను స్థానిక ప్రభుత్వాలకు బదిలీచేయడాన్ని వికేంద్రీకరణ అంటారు. చాలా సమస్యలను, అంశాలను స్థానిక స్థాయిలోనే పరిష్కరించుకోవడం ఈ వికేంద్రీకరణ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం. స్థానిక ప్రజలకు తమ సమస్యల గురించిన మెరుగైన అవగాహన ఉంటుంది. విషయాలను ఎలా నిర్వహించాలి, డబ్బును ఎలా ఖర్చు చేయాలి అనే విషయాలపై వారికి మెరుగైన ఆలోచనలు ఉంటాయి.దీనితో పాటు నిర్ణయీకరణలో స్థానిక ప్రజలు ప్రత్యక్షంగా పాల్గొనగలుగుతారు. ఇది ప్రజాస్వామ్యంలో ప్రజల భాగస్వామ్య అలవాటును పెంపొందించడానికి దోహదపడుతుంది. ప్రజాస్వామ్య సూత్రాలలో ముఖ్యమైన స్థానిక స్వపరిపాలనను సాధించడానికి స్థానిక ప్రభుత్వ ఏర్పాటు ఉత్తమ మార్గం.

వికేంద్రీకరణ ఆవశ్యకతను మన రాజ్యాంగం గుర్తించింది. అప్పటి నుండి గ్రామాలు, పట్టణాల స్థాయికి అధికారాన్ని వికేంద్రీకరించడానికి అనేక ప్రయత్నాలు జరిగాయి. అన్ని రాష్ట్రాలలోని గ్రామాల్లో పంచాయతీలను, పట్టణాల్లో మున్సిపాలిటీలను ఏర్పాటు చేశారు. అయితే ఇవి నేరుగా రాష్ట్ర ప్రభుత్వాల అధీనంలో ఉంటాయి. ఈ స్థానిక ప్రభుత్వాలకు నియమిత కాలంలో ఎన్నికలు జరపడం లేదు. స్థానిక ప్రభుత్వాలకు స్వంత అధికారాలు కాని లేదా వనరులు కాని లేవు. అందువలన వాస్తవానికి వికేంద్రీకరణ చాలా తక్కువ స్థాయిలో జరిగిందని చెప్పవచ్చు.

అధికార వికేంద్రీకరణ దిశగా 1992 లో ఒక పెద్ద అడుగు పడింది. ప్రజాస్వామ్యం యొక్క మూడవ అంచెని మరింత శక్తివంతంగా, ప్రభావవంతంగా చేయడానికి రాజ్యాంగాన్ని సవరించారు.

- ఇప్పుడు స్థానిక సంస్థలకు నియమిత కాలంలో ఎన్నికలు నిర్వహించడం రాజ్యాంగ బద్ధంగా తప్పనిసరి.
- ఈ ఎన్నికైన సంస్థలలోను, కార్యనిర్వాహక పదవులలోను షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు మరియు ఇతర వెనుకబడిన తరగతుల వారికి కొన్ని సీట్లు కేటాయించబడ్డాయి.
- కనీసం మూడింట ఒక వంతు స్థానాలు మహిళలకు రిజర్వు చేయబడ్డాయి.
- ప్రతి రాష్ట్రంలోను పంచాయతీ మరియు పురపాలక ఎన్నికలను నిర్వహించడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం అనే స్వతంత్ర సంస్థను ఏర్పాటు చేశారు.
- రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని అధికారాలనీ, కొంత ఆదాయాన్నీ స్థానిక సంస్థలతో పంచుకోవాలి. ఈ పంచుకొనే విధానం రాష్ట్రాల మధ్య మారుతూ ఉంటుంది

గ్రామీణ స్థానిక ప్రభుత్వం పంచాయతీరాజ్ పేరుతో పిలువబడుతుంది. సాధారణంగా ప్రతి గ్రామానికి లేదా కొన్ని రాష్ట్రాలలో అయితే కొన్ని గ్రామాలకు కలిపి ఒక గ్రామ పంచాయతీ ఉంటుంది. ఇది చాలా మంది వార్డు సభ్యులతో కూడిన కౌన్సిల్. ఈ వార్డు సభ్యుడిని పంచ్ అని, వారి అధ్యక్షుడిని సర్పంచ్ అని పిలుస్తారు. వారిని ఆ వార్డు లేదా గ్రామంలోని వయోజనులు ప్రత్యక్షంగా

elected by all the adult population living in that ward or village. It is the decision-making body for the entire village. The panchayat works under the overall supervision of the gram sabha. All the voters in the village are its members. It has to meet at least twice or thrice in a year to approve the annual budget of the gram panchayat and to review the performance of the gram panchayat.

The local government structure goes right up to the district level. A few gram panchayats are grouped together to form what is usually called a panchayat samiti or block or mandal. The members of this representative body are elected by all the panchayat members in that area. All the panchayat samitis or mandals in a district together constitute the zilla (district) parishad. Most members of the zilla parishad are elected. Members of the Lok Sabha and MLAs of that district and some other officials of other district level bodies are also its members. Zilla parishad chairperson is the political head of the zilla parishad.

Similarly, local government bodies exist for urban areas as well. Municipalities are set up in towns. Big cities are constituted into municipal corporations. Both municipalities and municipal corporations are controlled by elected bodies consisting of people's representatives. Municipal chairperson is the political head of the municipality. In a municipal corporation, such an officer is called the mayor.



Prime Minister runs the country. Chief Minister runs the state. Logically, then, the chairperson of Zilla Parishad should run the district. Why does the D.M. or Collector administer the district?




*What do these newspaper clippings have to say about efforts of decentralisation in India?*

ఎన్నుకుంటారు. ఇది గ్రామానికి సంబంధించిన విధాన నిర్ణయాలు తీసుకొనే సంస్థ. పంచాయతీ గ్రామ సభ పర్యవేక్షణలో పనిచేస్తుంది. గ్రామంలోని ఓటర్లంతా ఇందులో సభ్యులు. గ్రామ పంచాయతీ వార్షిక బడ్జెట్ ను ఆమోదించడానికి, గ్రామపంచాయతీ పని తీరును సమీక్షించడానికి ఇది సంవత్సరానికి కనీసం రెండు లేదా మూడు సార్లు సమావేశం కావాలి.

స్థానిక ప్రభుత్వ నిర్మాణం జిల్లాస్థాయి వరకు వెళ్తుంది. కొన్ని గ్రామ పంచాయతీలను కలిపి సాధారణంగా పంచాయతీ సమితి లేదా బ్లాక్ లేదా మండలం అని పిలుస్తారు. ఈ ప్రాతినిధ్య సమూహంలోని సభ్యులను ఆ ప్రాంతంలోని పంచాయతీ సభ్యులందరూ ఎన్నుకొంటారు. ఒక జిల్లాలోని అన్ని పంచాయతీ సమితులు లేదా మండలాలు కలిసి జిల్లా పరిషత్ గా ఏర్పడతాయి. జిల్లా పరిషత్ సభ్యులలో ఎక్కువ మంది ఎన్నికైన వారే. జిల్లాలోని లోక్ సభ సభ్యులు, ఆ జిల్లా శాసన సభ సభ్యులు మరియు ఇతర జిల్లా స్థాయి సంస్థ ల్లోని మరికొందరు అధికారులు కూడా జిల్లా పరిషత్ లో సభ్యులుగా ఉంటారు. జిల్లా పరిషత్ చైర్మన్ జిల్లా పరిషత్ కు రాజకీయ అధినేత.

అదే విధంగా పట్టణ ప్రాంతాలకు కూడా స్థానిక సంస్థలు ఉంటాయి. పట్టణాలలో మున్సిపాలిటీలు ఉంటాయి. పెద్ద నగరాల్లో మున్సిపల్ కార్పొరేషన్లు ఉంటాయి. మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు రెండూ ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులతో కూడిన ఎన్నికైన సంస్థలచే నియంత్రించబడతాయి. మున్సిపల్ చెయిర్ పర్సన్ మున్సిపాలిటీకి రాజకీయ అధిపతి. మున్సిపల్ కార్పొరేషన్ లో ఇలాంటి అధిపతిని మేయర్ అని పిలుస్తారు.



ప్రధాని దేశాన్ని నడుపుతారు. ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని నడుపుతారు. ఇలానే ఆలోచిస్తే జిల్లా పరిషత్ ను జిల్లా చైర్ పర్సన్ నడపాలి. మరి ఎందుకు డి.ఎమ్. లేదా కలెక్టర్ జిల్లాను పరిపాలిస్తున్నారు?


Democracy for sale in TN, highest bidders get Panchayat posts

Women 'pradhans' bring winds of change

For Rs 250, justice in a village: Bill

What's a Nyaya Panchayat

States oppose direct funding of panchayats

Over 1m women elected to panchayats

CMP PROMISES

*భారత దేశంలో వికేంద్రీకరణ ప్రయత్నాల గురించి ఈ వార్తా పత్రికల క్లిప్పింగ్ లు ఏమి చెబుతున్నాయి?*

## An experiment in Brazil

A city called Porto Alegre in Brazil has carried out an extraordinary experiment in combining decentralisation with participative democracy. The city has set up a parallel organisation operating alongside the municipal council, enabling local inhabitants to take real decisions for their city. The nearly 13 lakh people in this city get to participate in making the budget for their own city. The city is divided into many sectors or what we call wards. Each sector has a meeting, like that of the gram sabha, in which anyone living in that area can participate. There are some meetings to discuss issues that affect the entire city. Any citizen of the city can participate in those meetings. The budget of the city is discussed in these meetings. The proposals are put to the municipality that takes a final decision about it.

About 20,000 people participate in this decision making exercise every year. This method has ensured that the money cannot be spent only for the benefit of the colonies where rich people live. Buses now run to the poor colonies and builders cannot evict slum-dwellers without resettling them.

In our own country, a similar experiment has taken place in some areas in Kerala. Ordinary people have participated in making a plan for the development of their locality.

This new system of local government is the largest experiment in democracy conducted anywhere in the world. There are now about 36 lakh elected representatives in the panchayats and municipalities etc., all over the country. This number is bigger than the population of many countries in the world. Constitutional status for local government has helped to deepen democracy in our country. It has also increased women's representation and voice in our democracy. At the same time, there are many difficulties. While elections are held regularly and enthusiastically, gram sabhas are not held regularly. Most state governments have not transferred significant powers to the local governments. Nor have they given adequate resources. We are thus still a long way from realising the ideal of self-government.




Find out about the local government in the village or town you live in.

If you live in a village, find out the names of the following: your panch or ward member, your sarpanch, your panchayat samiti, the chairperson of your zilla parishad. Also find out when did the last meeting of the gram sabha take place and how many people took part in that.

If you live in urban areas, find out the name of your municipal councillor, and the municipal chairperson or mayor. Also find out about the budget of your municipal corporation, municipality and the major items on which money was spent.

**బ్రెజిల్ లో ఒక ప్రయోగం**

బ్రెజిల్ లోని పోర్టో అలెగ్రె అనే నగరం వికేంద్రీకరణను ప్రజా భాగస్వామ్యంతో మిళితం చేసి అసాధారణ ప్రయోగాన్ని నిర్వహించింది. నగరంలో మునిసిపల్ కౌన్సిల్ తో పాటు పనిచేసే ఒక సమాంతర సంస్థను ఏర్పాటు చేసి అందులో స్థానిక నివాసితులు తమ నగరం కోసం నిర్ణయాలు తీసుకొనేందుకు వీలుకల్పించింది. ఈ నగరంలో దాదాపు 13 లక్షల మంది ప్రజలు తమ సొంత నగరానికి బడ్జెట్ ను రూపొందించడంలో పాలు పంచుకొంటారు. నగరం మనం వార్డులుగా పిలిచే అనేక ప్రాంతాలుగా విభజించబడింది. ప్రతి విభాగంలో గ్రామ సభ మాదిరి ఒక సమావేశం ఏర్పాటు చేస్తారు. అందులో ఆ ప్రాంతంలో నివసించే ఎవరైనా పాల్గొనవచ్చు. మొత్తం నగరాన్ని ప్రభావితం చేసే సమస్యలను చర్చించడానికి కొన్ని సమావేశాలు ఏర్పాటుచేస్తారు. నగరంలోని ఏ పౌరుడైనా ఆ సమావేశాల్లో పాల్గొనవచ్చు. ఈ సమావేశాల్లో నగర బడ్జెట్ పై చర్చిస్తారు. తుది నిర్ణయాన్ని తీసుకోవడానికి ఈ ప్రతిపాదనలు మున్సిపాలిటీకి పంపిస్తారు.

ప్రతి సంవత్సరం సుమారు 20,000 మంది వ్యక్తులు ఈ నిర్ణయాలు తీసుకోవడంలో పాల్గొంటారు. ధనవంతులు నివసించే కాలనీల ప్రయోజనాల కోసం మాత్రమే డబ్బు ఖర్చు చేయడం జరగదని ఈ పద్ధతి నిర్ధారిస్తుంది. ఇప్పుడు పేద కాలనీలకు బస్సులు నడుపుతున్నారు. పునరావాసం కల్పించకుండా బిల్డర్లు మురికివాడలలో నివాసితులను ఖాళీ చేయించలేరు.

మన దేశంలో కేరళలోని కొన్ని ప్రాంతాల్లో ఇలాంటి ప్రయోగం జరిగింది. తమ ప్రాంత అభివృద్ధికి ప్రణాళిక రూపొందించడంలో సాధారణ ప్రజలు పాల్గొన్నారు.

ప్రపంచంలో ఏ ప్రజాస్వామ్య దేశంలోనైనా ఈ నూతన విధాన స్థానిక స్వపరిపాలన అతి పెద్ద ప్రయోగం. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా పంచాయితీలు, మున్సిపాలిటీలు మొదలైన వాటికి ఎన్నికైన ప్రజా ప్రతినిధులు దాదాపు 36 లక్షల మంది ఉన్నారు. ఈ సంఖ్య ప్రపంచంలోని అనేక దేశాల జనాభా కంటే ఎక్కువ. స్థానిక ప్రభుత్వాలకు రాజ్యాంగ హోదా కల్పించడం మనదేశంలో ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి దోహదపడింది. ఇది మన ప్రజాస్వామ్యంలో మహిళా ప్రాతినిధ్యాన్నీ, వారి గళం వినిపించే అవకాశాన్నీ కల్పించింది. అదే సమయంలో అనేక ఇబ్బందులు కూడా ఉన్నాయి. ఎన్నికలు క్రమం తప్పకుండా సకాలంలో, ఉత్సాహవంతంగా జరుగుతున్నప్పటికీ గ్రామ సభలు నియమిత కాలంలో జరగడం లేదు. చాలా రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక ప్రభుత్వాలకు ముఖ్యమైన అధికారాలను బదిలీ చేయలేదు, సరిపడినన్ని వనరులు కూడా ఇవ్వలేదు. స్వపరిపాలనా ఆదర్శాన్ని సాధించడంలో ఇంకా మనం చాలా దూరంలో ఉన్నాం.




మీరు నివసిస్తున్న గ్రామం లేదా పట్టణంలోని స్థానిక ప్రభుత్వం గురించి తెలుసుకోండి.

మీరు గ్రామంలో నివసిస్తుంటే ఈ క్రింది వారి పేర్లను తెలుసుకోండి. మీ పాంచ్ లేదా వార్డు మెంబర్, మీ సర్పంచ్, మీ పంచాయితి సమితి, మీ జిల్లా పరిషత్ చెయిర్ పర్సన్. అలాగే గ్రామ సభ చివరి సమావేశం ఎప్పుడు జరిగింది, అందులో ఎంత మంది ప్రజలు పాల్గొన్నారో కూడా తెలుసుకోండి.

మీరు పట్టణ ప్రాంతంల్లో నివసిస్తుంటే మీ మునిసిపల్ కౌన్సిలర్, మున్సిపల్ చెయిర్ పర్సన్ లేదా మేయర్ పేరును తెలుసుకోండి. మీ మునిసిపల్ కార్పొరేషన్, మునిసిపాలిటి బడ్జెట్ ఎంత, దానిని ఏ ప్రధాన అంశాల పై ఖర్చు చేశారో తెలుసుకోండి.

# Exercises

1. Locate the following States on a blank outline political map of India: Manipur, Sikkim, Chhattisgarh and Goa.
2. Identify and shade three federal countries (other than India) on a blank outline political map of the world.
3. Point out one feature in the practice of federalism in India that is similar to and one feature that is different from that of Belgium.
4. What is the main difference between a federal form of government and a unitary one? Explain with an example.
5. State any two differences between the local government before and after the Constitutional amendment in 1992.
6. Fill in the blanks:

   Since the United States is a ____________________ type of federation, all the constituent States have equal powers and States are _______________vis-à-vis the federal government. But India is a ______________________ type of federation and some States have more power than others. In India, the _____________ government has more powers.
7. Here are three reactions to the language policy followed in India. Give an argument and an example to support any of these positions.

   *Sangeeta*: The policy of accommodation has strengthened national unity.

   *Arman*: Language-based States have divided us by making everyone conscious of their language.

   *Harish*: This policy has only helped to consolidate the dominance of English over all other languages.
8. The distinguishing feature of a federal government is:

   (a) National government gives some powers to the provincial governments.

   (b) Power is distributed among the legislature, executive and judiciary.

   (c) Elected officials exercise supreme power in the government.

   (d) Governmental power is divided between different levels of government.
9. A few subjects in various Lists of the Indian Constitution are given here. Group them under the Union, State and Concurrent Lists as provided in the table below.

   A. Defence; B. Police; C. Agriculture; D. Education;

   E. Banking; F. Forests; G. Communications; H. Trade; I. Marriages

| | |
|---|---|
| Union List | |
| State List | |
| Concurrent List | |



1. భారతదేశ అవుట్ లైన్ రాజకీయ పటములో ఈ క్రింది రాష్ట్రాలను గుర్తించండి.
   మణిపూర్, సిక్కిం, ఛత్తీస్ గడ్ మరియు గోవా.
2. ప్రపంచ అవుట్ లైన్ రాజకీయ పటంలో మూడు సమాఖ్య దేశాలను (భారత దేశం కాకుండా) గుర్తించి వాటిని షేడ్ చేయండి.
3. బెల్జియంతో పోల్చినపుడు మన భారత సమాఖ్య అమలుకు సంబంధించి ఒక పోలికను, ఒక తేడాను రాయండి.
4. సమాఖ్య ప్రభుత్వ రూపానికి మరియు ఏక కేంద్ర ప్రభుత్వానికి మధ్య ప్రధాన తేడా ఏమిటి? ఒక ఉదాహరణతో వివరించండి.
5. 1992లో జరిగిన రాజ్యాంగ సవరణ చట్టానికి ముందు, తరువాత స్థానిక ప్రభుత్వాల మధ్య వాటి అధికారాల్లో వచ్చిన ఏవైనా రెండు తేడాలను పేర్కొనండి.
6. ఖాళీలను పూరించండి :

   అమెరికా ------------రకపు సమాఖ్య అయినందున అందులో భాగమైన రాష్ట్రాలకు సమాన అధికారాలు ఉన్నాయి. సమాఖ్య ప్రభుత్వాలతో పోలిస్తే రాష్ట్రాలు -------- గా ఉంటాయి. కాని భారతదేశం ---------- రకం సమాఖ్య మరియు కొన్ని రాష్ట్రాలకు మిగిలిన రాష్ట్రాలకంటే ఎక్కువ అధికారాలు ఉంటాయి. భారతదేశంలో------ ప్రభుత్వానికి ఎక్కువ అధికారాలు ఉన్నాయి.
7. భారతదేశంలో అనుసరించే భాషా విధానంపై ఇక్కడ మూడు ప్రతి స్పందనలు ఉన్నాయి. దీనిలో దేనినైనా బలపరచడానికి ఒక వాదన, ఒక ఉదాహరణ ఇవ్వండి.

   *సంగీత:* సర్దుబాటు విధానము జాతీయ ఐక్యతను బలోపేతం చేసింది.

   *అర్మాన్:* ప్రతి ఒక్కరికి వారి భాషపై స్పృహ కల్గించడం ద్వారా భాషాధారిత రాష్ట్రాలు మనల్ని విభజించాయి.

   *హరీష్:* ఈ విధానం అన్ని భాషలపై ఇంగ్లీషు భాష ఆధిపత్యాన్ని సుస్థిరం చేయడానికి మాత్రమే సహాయపడుతుంది.
8. సమాఖ్య ప్రభుత్వం యొక్క ప్రత్యేక లక్షణం:
   ఎ) జాతీయ ప్రభుత్వం కొన్ని అధికారాలను రాష్ట్ర ప్రభుత్వాలకు ఇస్తుంది.
   బి) శాసన, కార్యనిర్వాహక మరియు న్యాయశాఖల మధ్య అధికారాల పంపిణీ చేయబడి ఉంటుంది.
   సి) ఎన్నికైన అధికారులు ప్రభుత్వంలో అత్యున్నత అధికారాన్ని కలిగివుంటారు.
   డి) ప్రభుత్వ అధికారం వివిధ స్థాయిల ప్రభుత్వాల మధ్య విభజించబడి ఉంటుంది.
9. భారత రాజ్యాంగంలోని వివిధ జాబితాలలోని కొన్ని అంశాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి. దిగువ పట్టికలో ఇవ్వబడిన కేంద్ర, రాష్ట్ర మరియు ఉమ్మడి జాబితాల క్రింద వాటిని పొందుపరచండి.

   ఎ. రక్షణ; బి. పోలీస్; సి. వ్యవసాయం; డి. విద్య;
   ఇ. బ్యాంకింగ్; ఎఫ్. అడవులు; జి. సమాచార వ్యవస్థ; హెచ్. వ్యాపారం; ఐ. పెళ్లిళ్ళు

| | |
|---|---|
| కేంద్ర జాబితా | |
| రాష్ట్ర జాబితా | |
| ఉమ్మడి జాబితా | |



# Exercises

10. Examine the following pairs that give the level of government in India and the powers of the government at that level to make laws on the subjects mentioned against each. Which of the following pairs is not correctly matched?

| | |
|---|---|
| (a) State government | State List |
| (b) Central government | Union List |
| (c) Central and State governments | Concurrent List |
| (d) Local governments | Residuary powers |

11. Match List I with List II and select the correct answer using the codes given below the lists:

| List I | List II |
|---|---|
| 1. Union of India | A. Prime Minister |
| 2. State | B. Sarpanch |
| 3. Municipal Corporation | C. Governor |
| 4. Gram Panchayat | D. Mayor |

| | 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|---|
| (a) | D | A | B | C |
| (b) | B | C | D | A |
| (c) | A | C | D | B |
| (d) | C | D | A | B |

12. Consider the following two statements.
    A. In a federation, the powers of the federal and provincial governments are clearly demarcated.
    B. India is a federation because the powers of the Union and State Governments are specified in the Constitution and they have exclusive jurisdiction on their respective subjects.
    C. Sri Lanka is a federation because the country is divided into provinces.
    D. India is no longer a federation because some powers of the States have been devolved to the local government bodies.

    Which of the statements given above are correct?

    (a) A, B and C (b) A, C and D (c) A and B only (d) B and C only



10. క్రింది పట్టికలో భారతదేశంలో వేర్వేరు స్థాయిల ప్రభుత్వాలు, ఆయా ప్రభుత్వాలు చేసే చట్టాల అధికారానికి సంబంధించిన అంశాలు వాటికెదురుగా ఇవ్వబడ్డాయి. వాటిలో ఏ జత సరిగా జత పరచబడలేదు?

| | |
|---|---|
| ఎ) రాష్ట్ర ప్రభుత్వం | రాష్ట్ర జాబితా |
| బి) కేంద్ర ప్రభుత్వం | కేంద్ర జాబితా |
| సి) కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు | ఉమ్మడి జాబితా |
| డి) స్థానిక ప్రభుత్వాలు | అవశిష్ట అధికారాలు |

11. జాబితా I ని జాబితా II తో పోల్చి, జాబితాల క్రింద ఇవ్వబడిన ఆధారాలను ఉపయోగించి సరియైన సమాధానాన్ని గుర్తించండి.

| జాబితా I | జాబితా II |
|---|---|
| 1. యూనియన్ ఆఫ్ ఇండియా | ఎ. ప్రధానమంత్రి |
| 2. రాష్ట్రం | బి. సర్పంచ్ |
| 3. మునిసిపల్ కార్పొరేషన్ | సి. గవర్నర్ |
| 4. గ్రామ పంచాయితి | డి. మేయర్ |

| | 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|---|
| (ఎ) | డి | ఎ | బి | సి |
| (బి) | బి | సి | డి | ఎ |
| (సి) | ఎ | సి | డి | బి |
| (డి) | సి | డి | ఎ | బి |

12.ఈ క్రింది వాక్యాలను పరిశీలించండి

ఎ. సమాఖ్య విధానంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారాలు స్పష్టంగా విభజింపబడతాయి.

బి. భారతదేశం ఒక సమాఖ్య. ఎందుకంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలు రాజ్యాంగంలో పేర్కొనబడ్డాయి మరియు వాటికి సంబంధించిన విషయాలపై వాటికి ప్రత్యేక అధికార పరిధి ఉంది.

సి. శ్రీలంక రాష్ట్రాలుగా విభజించబడినందువల్ల అది ఒక సమాఖ్య,

డి. రాష్ట్రాల యొక్క కొన్ని అధికారాలను స్థానిక ప్రభుత్వ సంస్థలకు బదిలీచేసినందున భారతదేశాన్ని ఇకపై సమాఖ్యగా పరిగణించలేము.

పైన ఇవ్వబడిన వాక్యాలలో ఏవి సరైనవి?

(ఎ) ఎ, బి మరియు సి (బి) ఎ, సి మరియు డి (సి) ఎ మరియు బి మాత్రమే (డి) బి మరియు సి మాత్రమే



# Gender, Religion and Caste

1072CH03

Chapter 3

## Overview

The existence of social diversity does not threaten democracy. Political expression of social differences is possible and sometimes quite desirable in a democratic system. In this chapter we apply these ideas to the practice of democracy in India. We look at three kinds of social differences that can take the form of social divisions and inequalities. These are social differences based on gender, religion and caste. In each case we look at the nature of this division in India and how it gets expressed in politics. We also ask whether different expressions based on these differences are healthy or otherwise in a democracy.



Chapter 3.indd 58 2/20/2024 4:04:34 PM

# లింగం, మతం మరియు కులం

F6W2K7

అధ్యాయం 3

## అవలోకనం

సామాజిక వైవిధ్యం యొక్క ఉనికి ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం కాదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో సామాజిక వైవిధ్యాల రాజకీయ వ్యక్తీకరణ సాధ్యం, చాలాసార్లు అవసరం కూడా. ఈ అధ్యాయంలో భారతదేశంలో ప్రజాస్వామ్య ఆచరణకు ఈ భావాలను అన్వయిద్దాం. ఇవి లింగ, మతం, కులం ఆధారంగా ఏర్పడే సామాజిక విభేదాలు. ప్రతి సన్నివేశంలోనూ భారతదేశంలో ఈ విభజన స్వభావాన్ని, అది రాజకీయాలలో వ్యక్తం అయ్యే క్రమాన్ని మనం పరిశీలిద్దాం. ఈ విభజనల ఆధారంగా స్పష్టమయ్యే వివిధ వ్యక్తీకరణలు ప్రజాస్వామ్యంలో శ్రేయస్కరమా కాదా అని కూడా ప్రశ్నిద్దాం.





Chapter 3.indd 59 2/20/2024 4:04:34 PM

# Gender and politics



© Zuban

*A poster from Bengal affirming women's strength.*

Let us begin with gender division. This is a form of hierarchical social division seen everywhere, but is rarely recognised in the study of politics. The gender division tends to be understood as natural and unchangeable. However, it is not based on biology but on social expectations and stereotypes.

**Glossary**

***Sexual division of labour:*** A system in which all work inside the home is either done by the women of the family, or organised by them through the domestic helpers.







## Public/private division

Boys and girls are brought up to believe that the main responsibility of women is housework and bringing up children. This is reflected in a SEXUAL DIVISION OF LABOUR in most families: women do all work inside the home such as cooking, cleaning, washing clothes, tailoring, looking after children, etc., and men do all the work outside the home. It is not that men cannot do housework; they simply think that it is for women to attend to these things. When these jobs are paid for, men are ready to take up these works. Most tailors or cooks in hotels are men. Similarly, it is not that women do not work outside their home. In villages, women fetch water, collect fuel and work in the fields. In urban areas, poor women work as domestic helper in middle class homes, while middle class women work in offices. In fact, the majority of women do some sort of paid work in addition to domestic labour. But their work is not valued and does not get recognition.

The result of this division of labour is that although women constitute half of the humanity, their role in public life, especially politics, is minimal in most societies. Earlier, only men were allowed to participate in public affairs, vote and contest for public offices. Gradually the gender issue was raised in politics. Women in different parts of the world organised and agitated for equal rights. There were agitations in different countries for the extension of voting rights to women.



Chapter 3.indd 60 2/20/2024 4:04:34 PM

# లింగం, రాజకీయాలు




© Zuban

*మహిళల శక్తిని బలపరుస్తున్న ఒక బెంగాల్ గోడ పత్రిక.*

మనం లింగ విభజనతో ప్రారంభిద్దాం. ఇది ప్రతి చోట కనిపించే క్రమానుగత సామాజిక విభజన రూపం. కానీ రాజకీయాల అధ్యయనంలో దీనిని అరుదుగా గుర్తిస్తాం. లింగ విభజన సహజమైనది, మార్చరానిది అని భావిస్తుంటారు. ఏదేమైనా ఇది జైవికం కాదు. కానీ సామాజిక అంచనాలు, మూస పద్ధతులకు సంబంధించినది.

**పద కోశం**

**లైంగిక పరమైన శ్రమ విభజన:** ఇంటి పని ఆ కుటుంబ మహిళ లేదా ఇంటి పనివారితో నిర్వహించబడే ఒక విధానం.




### పబ్లిక్ /ప్రైవేట్ విభజన

ఇంటి పని, పిల్లల పెంపకం మహిళల ప్రధాన బాధ్యత అని బాలబాలికలు నమ్మే విధంగా పెంచుతారు. ఇది చాలా కుటుంబాలలో **లింగ ఆధారిత శ్రమ** విభజనను ప్రతిబింబిస్తుంది: మహిళలు వంట, ఇంటిని శుభ్రపరచుట, బట్టలు ఉతుకుట, టైలరింగ్, పిల్లల సంరక్షణ మొదలగు ఇంటిలోని అన్ని పనులను చేస్తారు. పురుషులు ఇంటి బయటి అన్ని రకాల పనులు చేస్తారు. దీని అర్థం పురుషులు ఇంటి పని చేయలేరని కాదు; ఇవి మహిళలు చేసే పనులు అని వారు భావిస్తారు. ఈ పనులకు డబ్బు చెల్లిస్తే పురుషులు కూడా ఈ పనులు చేయడానికి సిద్ధంగా ఉంటారు. చాలామంది టైలర్లు, హోటళ్ళలో వంటవారు పురుషులే. అలాగే మహిళలు ఇంటి బయట పనులు చేయరని కాదు. గ్రామాలలో మహిళలు నీళ్లు తెస్తారు, వంట చెరకు ఏరుతారు, పొలాల్లో పనిచేస్తారు. పట్టణ ప్రాంతాలలో పేద మహిళలు మధ్యతరగతి వారి ఇళ్లలో వంట పనివారుగా పనిచేస్తారు, మధ్యతరగతి మహిళలు కార్యాలయాల్లో పనిచేస్తారు. వాస్తవానికి ఎక్కువ మంది మహిళలు ఇంటి పనితో పాటు ఆదాయం వచ్చే ఏదో కొంత పని చేస్తారు. వారి పనికి విలువ కట్టడం లేదు, వారికి గుర్తింపు ఇవ్వడం లేదు.

స్త్రీలు మానవజాతిలో సగభాగంగా ఉన్నప్పటికీ ఈ పని విభజన ఫలితంగా ప్రజా జీవితంలో వారి పాత్ర తక్కువగానే ఉంది. చాలా సమాజాలలోను, మరీ ముఖ్యంగా రాజకీయాలలో కూడా వీరి పరిస్థితి ఇలాగే ఉంది. ఇంతకుముందు పురుషులు మాత్రమే ప్రజా వ్యవహారాలలో పాల్గొనడానికి, ఓటు వేయడానికి మరియు ఎన్నికలలో పోటీ చేయడానికి అనుమతించబడ్డారు. క్రమంగా రాజకీయాలలో లింగం అంశం తలెత్తింది. ప్రపంచంలో గల వివిధ ప్రాంతాలలోని మహిళలు ఏకమై సమాన హక్కుల కోసం ఉద్యమాలు చేశారు. మహిళలకు కూడా ఓటు హక్కు ఇవ్వాలని చాలా దేశాలలో ఉద్యమాలు జరిగాయి.





Chapter 3.indd 61 2/20/2024 4:04:34 PM

These agitations demanded enhancing the political and legal status of women and improving their educational and career opportunities. More radical women's movements aimed at equality in personal and family life as well. These movements are called FEMINIST movements.

Political expression of gender division and political mobilisation on this question helped to improve women's role in public life. We now find women working as scientists, doctors, engineers, lawyers, managers and college and university teachers which were earlier not considered suitable for women. In some parts of the world, for example in Scandinavian countries, such as Sweden, Norway and Finland, the




© Zuban


*Discuss all these perceptions of an ideal woman that prevail in our society. Do you agree with any of these? If not, what is your image of an ideal woman?*

**Glossary**

***Feminist:*** A woman or a man who believes in equal rights and opportunities for women and men.

ఈ ఉద్యమాలు మహిళల రాజకీయ, చట్టపరమైన హోదాను పెంచాలని, వారి విద్యా, ఉద్యోగ అవకాశాలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశాయి. చాలా తీవ్రవాద మహిళా ఉద్యమాలు వ్యక్తిగత, కుటుంబ జీవితంలో కూడా సమానత్వం కోసం ఉద్దేశించినవి. ఈ ఉద్యమాలను స్త్రీవాద ఉద్యమాలు అంటారు.

లింగ విభజన గురించిన రాజకీయ వ్యక్తీకరణ, ఈ అంశంపై రాజకీయ సమీకరణలు ప్రజా జీవితంలో మహిళల పాత్రను మెరుగుపరచడానికి సహాయపడ్డాయి. ఇప్పుడు మనం మహిళలు శాస్త్రవేత్తలుగా, వైద్యులుగా, ఇంజనీర్లుగా, లాయర్లుగా, మేనేజర్లుగా పాఠశాలలు మరియు విశ్వవిద్యాలయాల ఉపాధ్యాయులుగా పనిచేయడం చూస్తున్నాం. గతంలో మహిళలు ఈ పనులకు తగినవారుగా పరిగణించబడలేదు. ప్రపంచంలోని కొన్ని ప్రాంతాలలో ఉదాహరణకు స్కాండినేవియన్ దేశాలైన స్వీడన్, నార్వే మరియు ఫిన్ లాండ్ లో



© Zuban

*ఒక ఆదర్శ మహిళ ఏయే విధాలుగా ఉండాలని మన సమాజం ఆశిస్తున్నదో మీరు చర్చించండి. వీటిలో దేనితోనైనా మీరు అంగీకరిస్తున్నారా? లేకుంటే ఆదర్శ మహిళ గురించి మీరు ఏమి ఊహిస్తున్నారు?*

**పద కోశం**

స్త్రీవాది : స్త్రీ, పురుషులకు సమాన హక్కులు, అవకాశాలు ఉండాలని నమ్మే మహిళ లేక పురుషుడు.





Chapter 3.indd 63 2/20/2024 4:04:35 PM

participation of women in public life is very high.

In our country, women still lag much behind men despite some improvement since Independence. Ours is still a male-dominated, PATRIARCHAL society. Women face disadvantage, discrimination and oppression in various ways:

- The literacy rate among women is only 54 per cent compared with 76 per cent among men. Similarly, a smaller proportion of girl students go for higher studies. When we

## Let's do it

A 'time use survey' was conducted in six states of our country. It shows that an average woman works every day for a little over seven and half hours while an average man works for six and a half hours. Yet the work done by men is more visible because most of their work leads to generation of income. Women also do a lot of direct income generating work, but the bulk of their work is household related. This work remains unpaid and invisible.

**Daily time use (hours: minutes)**

| Activities | Men | Women |
|---|---|---|
| Income generating work | 6:00 | 2:40 |
| Household and related work | 0:30 | 5:00 |
| Talking, Gossip | 1:25 | 1:20 |
| No work/ Leisure | 3:40 | 3:50 |
| Sleep, self-care, reading etc. | 12:25 | 11:10 |

Source: Government of India, *Time Use Survey*, 1998-99.

You can conduct a similar time use survey in your own household. Observe all the adult male and female members of your family for one week. Every day note down the number of hours each of them spends on the following activities: income generating activity (working at the office or shop or factory or field, etc.), household related activity (cooking, cleaning, washing, fetching water, looking after children or elders, etc.), reading and recreation, talking/gossiping, self-care, taking rest or sleeping. If necessary make new categories. Add up the time taken on each activity for a week and calculate the daily average for each activity for each member. Do women work more in your family as well?

### Glossary

***Patriarchy:*** Literally, rule by father, this concept is used to refer to a system that values men more and gives them power over women.





Chapter 3.indd 64 2/20/2024 4:04:35 PM

ప్రజా జీవితంలో మహిళా భాగస్వామ్యం చాలా ఎక్కువగా ఉంది.

మన దేశంలో స్వాతంత్ర్యం తరువాత పరిస్థితి కొంత మెరుగైనప్పటికీ మహిళలు పురుషుల కంటే వెనుకబడే ఉన్నారు. మనది ఇంకా పురుషాధిక్యత గల పితృస్వామిక సమాజంగానే ఉంది. మహిళలు అనేక విధాలుగా ప్రతికూలతను, వివక్షతను, అణచివేతను ఎదుర్కొంటున్నారు.అక్షరాస్యతా రేటు పురుషులలో 76 శాతం ఉంటే మహిళలలో 54 శాతంగా ఉంది. అలాగే బాలికలలో కొద్ది శాతం మంది మాత్రమే ఉన్నత చదువులకు వెళుతున్నారు.




మన దేశంలో ఆరు నగరాలలో 'సమయ వినియోగ సర్వే'ను నిర్వహించడం జరిగింది. ఒక సగటు మహిళ ప్రతిరోజు దాదాపు ఏడున్నర గంటలకు పైగాను, ఒక సగటు పురుషుడు ఆరున్నర గంటల పాటు పనిచేస్తున్నారని ఇది తెలుపుతుంది. అయితే పురుషులు చేసే పని బయటకు బాగా కనిపిస్తుంది. ఎందుకంటే వారు చేసిన పనిలో ఎక్కువ భాగం సంపద సృష్టికి దారితీస్తుంది. అయితే మహిళలు కూడా ప్రత్యక్షంగా సంపద సృష్టించే పనిని చేస్తారు. కానీ వారు చేసే పనిలో అధిక భాగం గృహ సంబంధమైనది. ఈ పనికి చెల్లింపులు జరగవు. ఇది కంటికి కనపడనిది.

రోజువారి సమయ వినియోగం–( గంటలు : నిమిషాలు)

| కార్యకలాపాలు | పురుషులు | మహిళలు |
|---|---|---|
| ఆదాయాన్ని పొందే పని | 6:00 | 2:40 |
| ఇంటిపని లేదా దాని సంబంధిత పని | 0:30 | 5:00 |
| సంభాషణ, కబుర్లు | 1:25 | 1:20 |
| పని లేకపోవడం / విశ్రాంతి | 3:40 | 3:50 |
| నిద్ర, స్వీయ సంరక్షణ, పఠనం మొదలైనవి. | 12:25 | 11:10 |

*మూలం: భారత ప్రభుత్వం, సమయ వినియోగ సర్వే, 1998–99.*

మీరు మీ ఇంటిలో కూడా ఇటువంటి సమయ వినియోగ సర్వేను నిర్వహించండి. వారం రోజుల పాటు మీ కుటుంబంలో వయోజన స్త్రీ పురుష సభ్యులందరినీ పరిశీలించండి. వారిలో ప్రతి ఒక్కరూ ఈ క్రింది కార్యకలాపాలకు ఎన్ని గంటలు వెచ్చిస్తున్నారో ప్రతిరోజు నమోదు చేయండి. ఆదాయాన్ని పొందే పని (ఆఫీసు లేదా దుకాణం లేదా కర్మాగారం లేదా పొలం మొదలైన వాటిలో పనిచేయడం), ఇంటి సంబంధ పని (వంట చేయడం, శుభ్రం చేయటం, కడగడం, నీరు తీసుకురావడం, పిల్లలు లేదా పెద్దల సంరక్షణ మొదలైనవి), పఠనం మరియు వినోదం, సంభాషణ / కబుర్లు చెప్పుకోవడం, స్వీయ సంరక్షణ, విశ్రాంతి లేదా నిద్ర పోవటం. అవసరమైతే మరికొన్ని కొత్త అంశాలను చేర్చండి. ఒక వారం పాటు ప్రతి పనికి తీసుకునే సమయాన్ని కలపండి. ప్రతీ సభ్యుడు ప్రతీ పనికి రోజులో సగటున వెచ్చించే సమయాన్ని లెక్కించండి. మీ కుటుంబంలో కూడా మహిళలు ఎక్కువగా పని చేస్తున్నారా?

### పద కోశం

**పితృస్వామ్యం**: దీని శబ్దార్థం తండ్రి నిర్వహణ. పురుషులకు అధిక విలువనిచ్చి, మహిళలపై వారికి అధికారాన్ని ఇచ్చే వ్యవస్థను తెలపడానికి ఈ భావనను వాడుతారు.





Chapter 3.indd 65 2/20/2024 4:04:35 PM

look at school results, girls perform as well as boys, if not better in some places. But they drop out because parents prefer to spend their resources for their boys' education rather than spending equally on their sons and daughters.


- No wonder the proportion of women among the highly paid and valued jobs, is still very small. On an average, an Indian woman works one hour more than an average man every day. Yet much of her work is not paid and therefore, often not valued.

- The Equal Remuneration Act, 1976 provides that equal wages should be paid to equal work. However in almost all areas of work, from sports and cinema, to factories and fields, women are paid less than men, even when both do exactly the same work.

- In many parts of India, parents prefer to have sons and find ways to have the girl child aborted before she is born. Such sex-selective abortion led to a decline in child sex ratio (number of girl children per thousand boys) in the country to merely 919. As the map shows, this

Mummy always says to outsiders: "I don't work. I am a housewife." But I see her working non-stop all the time. If what she does is not work, what else is work?






Source: Census Report of 2011

*Can you identify your State on this map? What is the child sex ratio in it? How is it different from others with a different colour?*

*Identify the States which have child sex ratio below 900.*

*Compare this map with the poster on the next page. How do the two of them tell us about the same issue?*



Chapter 3.indd 66 2/20/2024 4:04:35 PM

పాఠశాల ప్రగతిని పరిశీలిస్తే బాలికల ప్రగతి బాలురతో సమానంగా ఉంది. కొన్ని ప్రాంతాలలో అంత మెరుగ్గా ఉండకపోవచ్చు. కానీ బాలికలు మధ్యలోనే బడి మానివేస్తున్నారు. తల్లిదండ్రులు కుమారుడు, కుమార్తెల చదువు కోసం సమానంగా ఖర్చు పెట్టకుండా కుమారుల విద్యకు ఖర్చు పెట్టడానికి ప్రాధాన్యతను ఇవ్వడమే దీనికి కారణం.


- అధిక జీతాలు పొందే ఉన్నత స్థాయి ఉద్యోగాలలో స్త్రీలు ఇంకా తక్కువ సంఖ్యలోనే ఉన్నారు అనడం ఆశ్చర్యం కలిగించే విషయమేమీ కాదు. సగటున ఒక భారతీయ మహిళ పురుషుని కంటే రోజుకు ఒక గంట అధికంగా పనిచేస్తుంది. అయినప్పటికీ ఆమె చేసే చాలా పనికి ఏ విధమైన చెల్లింపు లేదు కాబట్టి ఆమె పనికి వెలకట్టడం లేదు.

- సమాన వేతన చట్టం 1976 ప్రకారం సమానమైన పనికి సమాన వేతనం చెల్లించాలి. అయినప్పటికీ అటు సినిమాల నుండి కర్మాగారాలు మరియు పొలం పనుల వరకు గల దాదాపు అన్ని రకాల పనులలోను ఇద్దరూ ఒకే పనిచేస్తున్నప్పటికీ మహిళలకు పురుషుల కంటే తక్కువే చెల్లిస్తున్నారు.

- భారతదేశంలోని చాలా భాగాలలో తల్లిదండ్రులు కుమారులు కావాలని కోరుకుంటారు. జన్మించక ముందే ఆడ శిశువులను గర్భస్రావం చేయించడానికి మార్గాలను అన్వేషిస్తారు. అటువంటి లింగాధారిత గర్భస్రావాలు దేశంలో బాలల లింగ నిష్పత్తి క్షీణతకు దారితీస్తుంది. దేశంలో బాల బాలికల లింగ నిష్పత్తి (ప్రతి వెయ్యి మంది మగ శిశువులకు గల ఆడపిల్లల సంఖ్య) 919గా మాత్రమే ఉంది.

బయట వాళ్ళకు మా అమ్మ ఎప్పుడూ ఇలా చెబుతుంది" నేనేం ఉద్యోగం చేయడంలేదు, నేను గృహిణిని". కానీ ఆమె నిరంతరం పనిచేస్తూ ఉండడం నేను చూస్తుంటాను. ఆమె చేసేది పని కాకుంటే ఇంక ఏది పని అవుతుంది?





Source: Census Report of 2011

*మీ రాష్ట్రాన్ని ఈ పటంలో మీరు గుర్తించగలరా? అందులో బాలల లింగ నిష్పత్తి ఎంత?*

*వేరే రంగులో ఉన్న మిగతా రాష్ట్రాల కంటే ఇది ఏ విధంగా తేడాగా ఉంది?*


*బాలల లింగ నిష్పత్తి 900 కన్నా తక్కువగా ఉన్న రాష్ట్రాలను గుర్తించండి?*

*ఈ పటాన్ని పక్క పేజీలో ఉన్న గోడ పత్రికతో పోల్చండి. ఈ రెండూ ఒకే విషయాన్ని గురించి మనకి ఎలా తెలియజేస్తున్నాయి?*





Chapter 3.indd 67 2/20/2024 4:04:35 PM




© Oxfam GB

ratio has fallen below 850 or even 800 in some States.


There are reports of various kinds of harassment, exploitation and violence against women. Urban areas have become particularly unsafe for women. They are not safe even within their own home from beating, harassment and other forms of domestic violence.

## Women's political representation

All this is well known. Yet issues related to women's well being or otherwise are not given adequate attention. This has led many feminists and women's movements to the conclusion that unless women control power, their problems will not get adequate attention. One way to ensure this is to have more women as elected representatives.

In India, the proportion of women in legislature has been very low. For example, the percentage of elected women members in Lok Sabha has touched 14.36 per cent of its total strength for the first time in 2019. Their share in the state assemblies is less than 5 per cent. In this respect, India is among the

Women in national parliaments in different regions of the world (in%)





Note: Figures are for the per cent of women in the directly elected houses of parliament as on 1 October 2018.
Source: http://archive.ipu.org/wmn-e/world.htm

*Could you think of some reasons why women's representation is so low in India? Do you think Americas and Europe have achieved a satisfactory level of women's representation?*





Chapter 3.indd 68 2/20/2024 4:04:35 PM




© Oxfam GB

ఈ నిష్పత్తి కొన్ని రాష్ట్రాలలో 850 లేదా 800 కంటే తక్కువగా ఉన్నట్లు పటం సూచిస్తుంది.

మహిళలపై అనేక రకాల వేధింపులు, దోపిడీ, హింస జరుగుతున్నట్లు నివేదికలు తెలియజేస్తున్నాయి. మరీ ముఖ్యంగా పట్టణ ప్రాంతాలు మహిళలకు సురక్షితంగా లేవు. వారి సొంత ఇంటిలోనే వారు సురక్షితంగా లేరు. కొట్టబడడం, హింసకు లోను కావడం మరియు ఇతర రకాల గృహహింసకు లోనవుతున్నారు.

## మహిళల రాజకీయ ప్రాతినిధ్యం


ఇది అందరికీ తెలిసిందే. అయినప్పటికీ మహిళల సంక్షేమానికీ మరియు వారికి సంబంధించిన ఇతర అంశాలపై తగిన శ్రద్ధ చూపడం లేదు. మహిళలకు అధికారం ఇస్తే తప్ప వారి సమస్యలపై తగిన శ్రద్ధ చూపడం జరగదని చాలా మంది స్త్రీవాదులతో పాటు, మహిళా ఉద్యమాలు నిర్ణయానికి వచ్చాయి. ఇది జరగాలంటే ఎక్కువ మంది మహిళలు ఎన్నికైన ప్రజా ప్రతినిధులుగా ఉండాలి.

భారతదేశంలో చట్టసభలలో మహిళల నిష్పత్తి చాలా తక్కువగా ఉంది. ఉదాహరణకు లోక్ సభలో ఎన్నికైన మహిళా సభ్యులు మొత్తం సభ్యుల సంఖ్యలో 14.36 శాతానికి చేరుకోవడం అన్నది మొట్టమొదటిసారిగా 2019లో జరిగింది.

రాష్ట్ర శాసనసభలలో వారి వాటా ఐదు శాతం కంటే తక్కువగా ఉంది. ఈ విషయంలో భారతదేశం ప్రపంచంలోనే అట్టడుగు దేశాల సమూహంలో ఉంది. (కింది గ్రాఫ్ ను చూడండి).

*భారతదేశంలో మహిళల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉండడానికి కొన్ని కారణాలు మీరు ఆలోచించగలరా? అమెరికా, యూరప్ లలో మహిళల ప్రాతినిధ్యం సంతృప్తికరమైన స్థాయిని సాధించిందని మీరు భావిస్తున్నారా?*

ప్రపంచంలో వివిధ ప్రాంతాలలో జాతీయ పార్లమెంట్లలో మహిళలు (శాతం)




సూచన: 2018, అక్టోబర్ 1 నాటికి పార్లమెంట్ సభలకు ప్రత్యక్షంగా ఎన్నికైన మహిళల శాతాన్ని ఈ సంఖ్యలు సూచిస్తాయి.
Source: http://archive.ipu.org/wmn-e/world.htm





Chapter 3.indd 69 2/20/2024 4:04:35 PM

bottom group of nations in the world (see the graph below). India is behind the averages for several developing countries of Africa and Latin America. In the government, cabinets are largely all-male even when a woman becomes the Chief Minister or the Prime Minister.


One way to solve this problem is to make it legally binding to have a fair proportion of women in the elected bodies. This is what the Panchayati Raj has done in India. One-third of seats in local government bodies – in panchayats and municipalities – are now reserved for women. Now there are more than 10 lakh elected women representatives in rural and urban local bodies.

Women's organisations and activists have been demanding a similar reservation of at least one-third of seats in the Lok Sabha and State Assemblies for women. A bill with this proposal has been pending before the Parliament for more than a decade. But there is no consensus over this among all the political parties. The bill has not been passed.

Gender division is an example that some form of social division needs to be expressed in politics. This also shows that disadvantaged groups do benefit when social divisions become a political issue. Do you think that women could have made the gains we noted above if their unequal treatment was not raised in the political domain?



If casteism and communalism are bad, what makes feminism a good thing? Why don't we oppose all those who divide the society on any lines – caste, religion or gender?




© Surender - *The Hindu*

*This cartoon offers an understanding of why the Women's Reservation Bill has not been passed in the Parliament. Do you agree with this reading?*

ఆఫ్రికా మరియు లాటిన్ అమెరికాలోని చాలా అభివృద్ధి చెందుతున్న దేశాల సగటు కంటే భారతదేశం వెనుకబడి ఉంది. ప్రభుత్వంలో ఒక మహిళ ముఖ్యమంత్రి లేదా ప్రధానమంత్రి హోదాలో ఉన్నప్పటికీ క్యాబినెట్లు ఎక్కువగా పురుషులతో నిండి ఉంటాయి.


ఈ సమస్యను పరిష్కరించడానికి ఒక మార్గం ఏమిటంటే చట్టసభలలో మహిళలు సరైన నిష్పత్తిలో ఉండేలా చట్టం తేవడం. భారతదేశంలో పంచాయతీరాజ్ ఇదే పనిని చేసింది. స్థానిక ప్రభుత్వ సంస్థలైన పంచాయతీలు, మున్సిపాలిటీలలో మూడింట ఒక వంతు సీట్లు మహిళలకు ప్రత్యేకించబడ్డాయి. గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలలో ప్రస్తుతం 10 లక్షలకు పైగా ఎన్నికైన మహిళా ప్రతినిధులు ఉన్నారు.

అదే రకంగా కనీసం మూడింట ఒక వంతు సీట్లు లోక్ సభలో, రాష్ట్ర అసెంబ్లీలలో మహిళలకు కేటాయించాలని మహిళా సంఘాలు, కార్యకర్తలు కోరుతున్నారు. దశాబ్ద కాలానికి పైగా ఈ ప్రతిపాదనతో కూడిన బిల్లు పార్లమెంటు ఆమోదం కోసం నిలిచి ఉంది. అయితే రాజకీయ పార్టీలన్నింటి మధ్య దీనిపై ఏకాభిప్రాయం లేదు, బిల్లు ఆమోదం పొందలేదు.

సామాజిక విభజనను ఏదో ఒక రూపంలో రాజకీయాలలో వ్యక్తీకరించవలసిన అవసరం ఉందని అనడానికి లింగ విభజన ఒక ఉదాహరణ. సామాజిక విభజనలు రాజకీయ సమస్యలుగా మారినప్పుడు వెనుకబడిన సమూహాలు లాభపడతాయని కూడా ఇది చూపుతుంది. రాజకీయ క్షేత్రంలో వారికి సమాన ప్రాధాన్యత ఇవ్వకపోవడాన్ని లేవనెత్తకుండా ఉన్నట్లయితే ఇటువంటి పైన పేర్కొన్న ప్రయోజనాలు మహిళలకు సమకూరేవని మీరు భావిస్తున్నారా?



కులతత్వం, మతతత్వాలు చెడ్డవి అయితే స్త్రీవాదం మంచిదెలా అవుతుంది? సమాజాన్ని విభజించే కులం, మతం లేదా లింగంలలో దేని ఆధారంగానైనా సమాజం విభజించబడితే మనం దానిని ఎందుకు వ్యతిరేకించం?




© Surender - *The Hindu*

*పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు ఎందుకు ఆమోదం పొందలేదో ఈ కార్టూన్ అవగాహన కల్పిస్తుంది. ఈ పఠనాన్ని మీరు అంగీకరిస్తారా?*





Chapter 3.indd 71 2/20/2024 4:04:35 PM

# Religion, communalism and politics

Let us now turn to a very different kind of social division, the division based on religious differences. This division is not as universal as gender, but religious diversity is fairly widespread in the world today. Many countries including India have in their population, followers of different religions. As we noticed in the case of Northern Ireland, even when most of the people belong to the same religion, there can be serious differences about the way people practice that religion. Unlike gender differences, the religious differences are often expressed in the field of politics.

Consider the following:

- Gandhiji used to say that religion can never be separated from politics. What he meant by religion was not any particular religion like Hinduism or Islam but moral values that inform all religions. He believed that politics must be guided by ethics drawn from religion.
- Human rights groups in our country have argued that most of the victims of communal riots in our country are people from religious minorities. They have demanded that the government take special steps to protect religious minorities.
- Women's movement has argued that FAMILY LAWS of all religions discriminate against women. So they have demanded that government should change these laws to make them more equitable.

All these instances involve a relationship between religion and politics. But they do not seem very wrong or dangerous. Ideas, ideals and values drawn from different religions can and perhaps should play a role in politics. People should be able to express in politics their needs, interests and demands as a member of a religious community. Those who hold political power should sometimes be able to regulate the practice of religion so as to prevent discrimination and oppression. These political acts are not wrong as long as they treat every religion equally.

### Communalism

The problem begins when religion is seen as the basis of the nation. The example of Northern Ireland in Chapter 3 shows the dangers of such an approach to nationalism. The problem becomes more acute when religion is expressed in politics in exclusive and partisan terms, when one religion and its followers are pitted against another. This happens when beliefs of one religion are presented as superior to those of other religions, when the demands of one religious group are formed in opposition to another and when state power is used to establish domination of one religious group over the rest. This manner of using religion in politics is communal politics.

Communal politics is based on the idea that religion is the principal basis of social community. Communalism involves thinking



I am not religious. Why should I bother about communalism and secularism?

# మతం, మతతత్వం మరియు రాజకీయాలు

ఇప్పుడు మనం మరొక సామాజిక విభజన రూపంవైపు దృష్టి సారిద్దాం. ఇది మత విభేదాల ఆధారంగా జరిగే విభజన. ఈ విభజన లింగ విభజన వలే సార్వత్రికమైనది కాదు. కానీ మతపరమైన వైవిధ్యం నేడు ప్రపంచంలో చాలా విస్తృతంగా వ్యాపించి ఉంది. భారతదేశంతో సహా అనేక దేశాల జనాభాలో వివిధ మతాలను అనుసరించే వారు ఉన్నారు. ఉత్తర ఐర్లాండ్ లో మనం గమనించినట్లుగా ఎక్కువ మంది ప్రజలు ఒకే మతానికి చెందిన వారైనప్పటికీ వారు ఆ మతాన్ని అనుసరించే విధానంలో తీవ్రమైన విభేదాలు ఉండవచ్చు. లింగ విభేదాల వలే కాకుండా మతపరమైన విభేదాలు రాజకీయ క్షేత్రంలో తరచుగా వ్యక్తీకరించబడుతున్నాయి.

క్రింది వాటిని పరిశీలించండి:

- రాజకీయాల నుండి మతాన్ని ఎన్నటికీ వేరు చేయలేమని గాంధీ గారు చెబుతుండేవారు. ఆయన దృష్టిలో మతం అంటే హిందూ మతం లేదా ఇస్లాం లాంటి ఏదో ఒక ప్రత్యేక మతం కాదనీ, అన్ని మతాలూ తెలియజేసే నైతిక విలువలనీ అర్థం. మతం నుంచి గ్రహించిన నైతిక విలువలు రాజకీయాలకు మార్గదర్శకంగా ఉండాలని ఆయన నమ్మేవారు.
- మనదేశంలో మతపరమైన సంఘర్షణలలో ఎక్కువగా మతపరమైన అల్పసంఖ్యాక ప్రజలే బలయ్యేవారని మానవ హక్కుల సంఘాలు వాదిస్తూ వచ్చాయి. మతపరమైన అల్పసంఖ్యాకులను రక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.
- అన్ని మతాల కుటుంబ చట్టాలు మహిళల పట్ల వివక్షత చూపుతున్నాయని మహిళల ఉద్యమాలు వాదిస్తున్నాయి. కాబట్టి ప్రభుత్వం ఈ చట్టాలను మార్చడం ద్వారా మరింత సమానత్వాన్ని తీసుకురావాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



నేను ఏ మతాన్నీ పాటించను. కాబట్టి మతతత్వం, లౌకికవాదం గురించి నేనెందుకు పట్టించుకోవాలి?

ఈ ఉదంతాలన్నీ మతం, రాజకీయాలకు మధ్య గల సంబంధాలకు సంబంధించినవి. కానీ అవి చాలా తప్పుగాను, ప్రమాదకరమైనవిగాను అనిపించవు. వివిధ మతాల నుండి గ్రహించిన భావాలు, ఆదర్శాలు, విలువలు బహుశా రాజకీయాలలో తమ పాత్రను పోషించగలవు, పోషించాలి. ఒక మతపరమైన సమూహంలో సభ్యులుగా వారి అవసరాలు ఆసక్తులు, డిమాండ్లను రాజకీయాల్లో ప్రజలు వ్యక్తీకరించగలగాలి. రాజకీయ అధికారంలో ఉన్నవారు వివక్షను, అణిచివేతను నిరోధించడానికి కొన్నిసార్లు మతాచరణను నియంత్రించవలసి ఉంటుంది. అన్ని మతాలనూ సమానంగా పరిగణిస్తున్నంత వరకు వారు చేపట్టే రాజకీయ చర్యలు తప్పు కాదు.

## మతతత్వం

జాతికి ఆధారం మతం అని భావించినప్పుడే సమస్య మొదలవుతుంది. జాతీయవాదాన్ని ఈ విధంగా అర్థం చేసుకోవడం వలన కలిగే ప్రమాదాన్ని మూడవ అధ్యాయంలోని ఉత్తర ఐర్లాండ్ ఉదాహరణ తెలుపుతుంది. ఒక మతాన్ని, దాని అనుయాయులను ఇతరులకు పోటీగా నిలబెట్టినప్పుడు, మతాన్ని రాజకీయాలలో ప్రత్యేకమైన పక్షపాత ధోరణితో వ్యక్తీకరించినప్పుడు ఈ సమస్య మరింత తీవ్రతరం అవుతుంది. ఒక మతనమ్మకాలను ఇతర మతాలకంటే గొప్పవిగా చూపినప్పుడు, ఒక మత సమూహపు డిమాండ్లు మరొక మతానికి విరుద్ధంగా ఉన్నప్పుడు మరియు ఒక మత సమూహం యొక్క ఆధిపత్యాన్ని వేరొకరిపై చలాయించడానికి ప్రభుత్వ అధికారాన్ని ఉపయోగించినప్పుడు ఇటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. రాజకీయాలలో ఈ విధంగా మతాన్ని ఉపయోగించడాన్ని మతతత్వ రాజకీయాలు అంటారు.

సామాజిక వర్గానికి మతం ప్రాథమిక ప్రాతిపదిక అనే భావనపై మత రాజకీయాలు ఆధారపడి ఉన్నాయి. మతతత్వం క్రింది





Chapter 3.indd 73 2/20/2024 4:04:35 PM

along the following lines. The followers of a particular religion must belong to one community. Their fundamental interests are the same. Any difference that they may have is irrelevant or trivial for community life. It also follows that people who follow different religions cannot belong to the same social community. If the followers of different religions have some commonalities these are superficial and immaterial, their interests are bound to be different and involve a conflict. In its extreme form, communalism leads to the belief that people belonging to different religions cannot live as equal citizens within one nation. Either, one of them has to dominate the rest or they have to form different nations.

This belief is fundamentally flawed. People of one religion do not have the same interests and aspirations in every context. Everyone has several other roles, positions and identities. There are many voices inside every community. All these voices have a right to be heard. Therefore any attempt to bring all followers of one religion together in context other than religion is bound to suppress many voices within that community.

Communalism can take various forms in politics:

- The most common expression of communalism is in everyday beliefs. These routinely involve religious prejudices, stereotypes of religious communities and belief in the superiority of one's religion over other religions. This is so common that we often fail to notice it, even when we believe in it.
- A communal mind often leads to a quest for political dominance of one's own religious community. For those belonging to majority community, this takes the form of majoritarian dominance. For those belonging to the minority community, it can take the form of a desire to form a separate political unit.
- Political mobilisation on religious lines is another frequent form of communalism. This involves the use of sacred symbols, religious leaders, emotional appeal and plain fear in order to bring the followers of one religion together in the political arena. In electoral politics, this often involves special appeal to the interests or emotions of voters of one religion in preference to others.
- Sometimes communalism takes its most ugly form of communal violence, riots and massacre. India and Pakistan suffered some of the worst communal riots at the time of the Partition. The post-Independence period has also seen large scale communal violence.

## Secular state

Communalism was and continues to be one of the major challenges to democracy in our country. The makers of our Constitution were aware of this challenge. That is why, they chose the model of a secular state. This choice was reflected in several constitutional provisions that we studied last year:

- There is no official religion for the Indian state. Unlike the status of Buddhism in Sri Lanka, that of Islam

I often crack jokes about people from one religion. Does that make me communal?




Glossary

***Family laws:*** Those laws that deal with family related matters such as marriage, divorce, adoption, inheritance, etc. In our country, different family laws apply to followers of different religions.

విధంగా ఆలోచిస్తుంది. ఒక నిర్దిష్ట మత అనుయాయులు ఒక వర్గానికి చెందినవారిగా ఉండాలి. వారి ప్రాథమిక ప్రయోజనాలు ఒకే విధంగా ఉంటాయి. దీనికి భిన్నమైన వారు ఈ వర్గానికి చెందరు లేదా వారిని తక్కువగా చూస్తారు. విభిన్నమైన మతాలను అనుసరించేవారు సామాజిక సమూహంలో సభ్యులుగా కొనసాగలేరు అనేది దీని భావన. వివిధ మతానుయాయుల మధ్య కొన్ని అంశాలు సారుప్యంగా ఉన్నప్పటికీ అవి పైపైవి మాత్రమే, పెద్దగా పరిగణించదగినవి కాదు. వారి ప్రయోజనాలు భిన్నంగా ఉంటాయి, సంఘర్షణకు కారణం అవుతాయి. ఒక దేశంలో వివిధ మతాలకు చెందిన ప్రజలు సమాన స్థాయి పౌరులుగా జీవించలేని స్థితిని తీవ్ర రూపం దాల్చిన మతతత్వం ఏర్పరుస్తుంది. వాటిలో ఒకటి – మిగిలిన మతాలపై ఆధిపత్యాన్ని అయినా చలాయించాలి లేదా వేరే దేశాలుగానైనా విడిపోవాలి.

ఈ నమ్మకం ప్రాథమికంగా లోపభూయిష్టమైనది. ఒక మతానికి చెందిన ప్రజలకు ప్రతి సందర్భంలోనూ ఒకే రకమైన ప్రయోజనాలు, ఆసక్తులు ఉండవు. ప్రతి ఒక్కరికి వివిధ పాత్రలు, స్థాయిలు, గుర్తింపులు ఉంటాయి. ప్రతి సమూహంలోనూ చాలా అభిప్రాయాలు ఉంటాయి. ఈ అభిప్రాయాలన్నింటినీ వినవలసిన అవసరముంది. ఒక మతానికి చెందిన అనుయాయులందరినీ ఆ మతంతో సంబంధం లేని అంశాల ఆధారంగా ఒకచోట చేర్చే ఏ ప్రయత్నమైనా ఆ సమూహంలోని అనేక భిన్నాభిప్రాయాలను అణచివేస్తుంది.

మతతత్వం రాజకీయాల్లో అనేక రూపాలను తీసుకోవచ్చు:


- మతతత్వం యొక్క అత్యంత సాధారణ వ్యక్తీకరణ రోజువారి నమ్మకాలలోనే ఉంటుంది. మత విద్వేషాలు, మత సమూహాల మూస పద్ధతులు, ఒక మతం ఇతర మతాల కంటే గొప్పదనే నమ్మకం వంటి భావాలు నిరంతరం వ్యక్తమవుతూ ఉంటాయి. మనకు ఈ భావాలపై నమ్మకం ఉన్నపటికీ వీటిని గుర్తించడంలో మనం చాలా సార్లు విఫలం కావడం అతి సాధారణ విషయం.
- తన మత సమూహం రాజకీయ ఆధిపత్యాన్ని చలాయించాలని మతతత్వ మనస్తత్వం తరచుగా ఆకాంక్షిస్తూ ఉంటుంది. ఇది అధిక సంఖ్యాకుల సమూహం విషయంలో ఆధిపత్య రూపాన్ని సంతరించుకుంటుంది. అల్ప సంఖ్యాక సమూహం ఒక ప్రత్యేక రాజకీయ వర్గంగా ఏర్పాడాలనే కోరికకు ఇది దారితీయవచ్చు.
- తరచుగా వ్యక్తమయ్యే మతతత్వం యొక్క మరొక రూపం మతం ఆధారంగా రాజకీయ సమీకరణ చేయడం. రాజకీయ క్షేత్రంలో ఒక మతం తన మత అనుయాయులను ఒక దగ్గరకు చేర్చడానికి ఆ మతానికి చెందిన పవిత్ర చిహ్నాలు, మత పెద్దలను వాడడం, భావోద్వేగాలని పెంచడం, భయాన్ని ప్రేరేపించడం వంటి అంశాలను ఉపయోగించడం జరుగుతుంది. ఎన్నికల రాజకీయాలలో ఇతర మతస్తుల కంటే తన మత ఓటర్ల ఆసక్తులు లేదా భావోద్వేగాలకు చాలాసార్లు ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుంది.
- కొన్నిసార్లు మతతత్వం అనేది హింస, కల్లోలాలు, సామూహిక హత్యలు వంటి అత్యంత వికృత రూపాన్ని సంతరించుకుంటుంది. దేశ విభజన సమయంలో భారత్, పాకిస్తాన్ లు కొన్ని భయంకరమైన మతకల్లోలాలకు లోనయ్యాయి. స్వాతంత్రానంతరం కొన్ని సందర్భాలలో కూడా పెద్ద యెత్తున మత హింస చోటు చేసుకుంది.

## లౌకిక రాజ్యం

మనదేశంలో మతతత్వం ప్రజాస్వామ్యానికి ప్రధాన సవాళ్లలో ఒకటిగా ఉండేది మరియు ఉంటూ వస్తున్నది. రాజ్యాంగ నిర్మాతలకు ఈ సవాలును గురించిన అవగాహన ఉంది. అందుకే వారు లౌకిక రాజ్య నమూనాను ఎంపిక చేశారు. గత సంవత్సరం మనం అధ్యయనం చేసిన అనేక రాజ్యాంగ నిబంధనలలో ఇది ప్రతిబింబించింది.

- భారతదేశానికి ఒక అధికార మతం అంటూ ఏదీ లేదు.

నేను చాలాసార్లు ఒక మతానికి చెందిన ప్రజలపై జోకులు వేస్తుంటాను. అది నన్ను మతతత్వవాదిగా చేస్తుందా?




**పద కోశం**

*కుటుంబ చట్టాలు:* వివాహం, విడాకులు, దత్తత, వారసత్వం మొదలైనవి కుటుంబ సంబంధిత చట్టాలు. మన దేశంలో వివిధ మతానుయాయులకు వేర్వేరు కుటుంబ చట్టాలు వర్తిస్తాయి.





Chapter 3.indd 75 2/20/2024 4:04:35 PM

in Pakistan and that of Christianity in England, our Constitution does not give a special status to any religion.

- The Constitution provides to all individuals and communities freedom to profess, practice and propagate any religion, or not to follow any.
- The Constitution prohibits discrimination on grounds of religion.
- At the same time, the Constitution allows the state to intervene in the matters of religion in order to ensure equality within religious communities. For example, it bans untouchability.

Understood in this sense, secularism is not just an ideology of some parties or persons. This idea constitutes one of the foundations of our country. Communalism should not be seen as a threat to some people in India. It threatens the very idea of India. That is why communalism needs to be combated. A secular Constitution like ours is necessary but not sufficient to combat communalism. Communal prejudices and propaganda need to be countered in everyday life and religion- based mobilisation needs to be countered in the arena of politics.

## Caste and politics

We have seen two instances of the expression of social divisions in the arena of politics, one largely positive and the other largely negative. Let us turn to our final case, that of caste and politics, that has both positive and the negative aspects.

### Caste inequalities

Unlike gender and religion, caste division is special to India. All societies have some kind of social inequality and some form of division of labour. In most societies, occupations are passed on from one generation to another. Caste system is an extreme form of this. What makes it different from other societies is that in this system, hereditary occupational division was sanctioned by rituals. Members of the same caste group were supposed to form a social community that practiced the same or similar occupation, married within the caste group and did not eat with members from other caste groups.

Caste system was based on exclusion of and discrimination against the 'outcaste' groups. They were subjected to the inhuman practice of untouchability about which you have studied in Class IX. That is why political leaders and social reformers like Jotiba Phule, Gandhiji, B.R. Ambedkar and Periyar Ramaswami Naicker advocated and worked to establish a society in which caste inequalities are absent.

Partly due to their efforts and partly due to other socio-economic changes, castes and caste system in modern India have undergone great changes. With economic development, large scale URBANISATION, growth of literacy and education, OCCUPATIONAL MOBILITY and the weakening of the position of landlords in the villages, the old notions of CASTE HIERARCHY are breaking down. Now, most of the





Chapter 3.indd 76 2/20/2024 4:04:36 PM

శ్రీలంకలో బౌద్ధమతం, పాకిస్థాన్లో ఇస్లాం మతం, ఇంగ్లాండులో క్రైస్తవ మతాలకు ఆయా దేశాలు ప్రాముఖ్యత ఇస్తున్నట్లుగా మన రాజ్యాంగం ఏ మతానికీ ప్రత్యేక హోదా ఇవ్వదు.

- రాజ్యాంగం అందరు వ్యక్తులకు, సమూహాలకు తమ మతాన్ని బోధించడానికి, ఆచరించడానికి, ప్రచారం చేసుకోవడానికి మరియు ఏ మతాన్నీ ఆచరించకుండా ఉండడానికి కూడా స్వేచ్ఛనిస్తుంది.
- మత ప్రాతిపదికన వివక్షత చూపడాన్ని రాజ్యాంగం నిషేధిస్తుంది.
- అదే సమయంలో మత సంబంధ విషయాలలో మత సమూహాలలో సమానత్వాన్ని పెంపొందించడానికి రాజ్యం జోక్యం చేసుకోవడాన్ని రాజ్యాంగం అనుమతిస్తుంది. ఉదాహరణకు ఇది అంటరానితనాన్ని నిషేధిస్తుంది.

ఈ కోణంలో అర్థం చేసుకుంటే లౌకికవాదం అనేది కేవలం కొన్ని పార్టీల, కొందరు వ్యక్తుల భావజాలం కాదు. ఈ భావన మన దేశ పునాదులలో ఒకటి. మతతత్వాన్ని భారతదేశంలోని కొంతమంది ప్రజల ముప్పుకు సంబంధించినదిగా చూడరాదు. ఇది భారతదేశ భావనకే ప్రమాదకరం. కాబట్టి దీనిని ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది. దీనికి మనకున్నలాంటి లౌకిక రాజ్యాంగం అవసరం. కానీ మతతత్వాన్ని ఎదుర్కోవడానికి ఇది మాత్రమే సరిపోదు. దైనందిన జీవితంలో మతతత్వ పక్షపాతం, ప్రచారాలను ఎదుర్కోవలసిన అవసరం ఉంది. రాజకీయ రంగంలో మత ప్రాతిపదికన జరిగే సమీకరణలను కూడా ఎదుర్కోవలసిన అవసరం ఉంది.

## కులం, రాజకీయాలు

రాజకీయరంగంలో సామాజిక విభజనల వ్యక్తీకరణకు సంబంధించిన రెండు ఉదంతాలను మనం చూసాం. అందులో ఒకటి పూర్తిగా సానుకూలమైనది, ఇంకొకటి చాలా ప్రతికూలమైనది. మనం కులం, రాజకీయం అనే చివరి అంశానికి వద్దాం. వీటికి సానుకూల, ప్రతికూల అంశాలు రెండూ ఉన్నాయి.

### కుల అసమానతలు

లింగం, మతంలా కాకుండా కుల విభజన భారతదేశానికి ప్రత్యేకమైనది. అన్ని సమాజాలకు ఏదో ఒక సామాజిక అసమానత రూపం, ఏదో ఒక శ్రమ విభజన రూపం ఉన్నాయి. చాలా సమాజాలలో వృత్తులను ఒక తరం నుండి మరొక తరానికి అందజేస్తారు. కుల వ్యవస్థ దీని తీవ్రమైన రూపం. ఈ వ్యవస్థలో వంశపారంపర్య వృత్తి విభజనకు ఆచారాల సమర్థన ఉండడం దీనిని ఇతర సమాజాల నుండి భిన్నంగా ఉంచింది. ఒకే కులానికి చెందిన వారంతా ఒకే రకమైన వృత్తిని చేపట్టి, అదే కులానికి చెందిన వారిని వివాహం చేసుకుని ఇతర కులాల వారితో కలిసి భోజనం చేయని ఒక సామాజిక సమూహంగా ఏర్పడవలసి ఉంటుంది.

కులవ్యవస్థ 'బహిష్కృత వర్గాలను' దూరం పెట్టడం, వారి పట్ల వివక్షత చూపడం ప్రాతిపదికగా కలది. 9వ తరగతిలో మీరు చదివినట్లుగా వారు అంటరానితనం అనే అమానవీయమైన దురాచారానికి గురయ్యారు. అందువల్లనే జ్యోతిబాపూలే, గాంధీజీ, బి.ఆర్. అంబేద్కర్ మరియు పెరియర్ రామస్వామి నాయకర్ వంటివారు కుల అసమానతలు లేని సమాజ స్థాపనను ప్రతిపాదించి దానికోసం కృషి చేశారు.

కొంతమేరకు వారి కృషి మరియు కొంతమేర సామాజిక, ఆర్థిక మార్పుల ఫలితాలు అనేవి కులాలు, కుల వ్యవస్థ పెను మార్పులకులోనుకావడానికి కారణమయ్యాయి. ఆర్థిక అభివృద్ధి, పెద్ద స్థాయిలో పట్టణీకరణ, అక్షరాస్యత, విద్యలో పెరుగుదల, వృత్తిపరమైన గమన శీలత, గ్రామాలలో భూస్వాముల స్థితి బలహీనం కావడం వంటివన్నీ కులక్రమానుగత శ్రేణికి చెందిన ప్రాచీన భావనలు విచ్ఛిన్నం కావడానికి కారణమవుతున్నాయి.





Chapter 3.indd 77 2/20/2024 4:04:36 PM


## Social and Religious Diversity of India

The Census of India records the religion of each and every Indian after every ten years. The person who fills the Census form visits every household and records the religion of each member of that household exactly the way each person describes it. If someone says she has 'no religion' or that he is an 'atheist', this is exactly how it is recorded. Thus we have reliable information on the proportion of different religious communities in the country and how it has changed over the years. The pie chart below presents the population proportion of six major religious communities in the country. Since Independence, the total population of each community has increased substantially but their proportion in the country's population has not changed much. In percentage terms, the population of the Hindus, Jains and Christians has declined marginally since 1961. The proportion of Muslim, Sikh and Buddhist population has increased slightly. There is a common but mistaken impression that the proportion of the Muslims in the country's population is going to overtake other religious communities. Expert estimates done for the Prime Minister's High Level Committee (popularly known as Sachar Committee) show that the proportion of the Muslims is expected to go up a little, by about 3 to 4 per cent, in the next 50 years. It proves that in overall terms, the population balance of different religious communities is not likely to change in a big way.

The same is true of the major caste groups. The Census of India counts two social groups: the Scheduled Castes and the Scheduled Tribes. Both these broad groups include hundreds of castes or tribes whose names are listed in an official Schedule. Hence the prefix 'Scheduled' in their name. The Scheduled Castes, commonly known as *Dalits*, include those that were previously regarded as 'outcaste' in the Hindu social order and were subjected to exclusion and untouchability. The Scheduled Tribes, often referred to as *Adivasis*, include those communities that led a secluded life usually in hills and forests and did not interact much with the rest of society. In 2011, the Scheduled Castes were 16.6 per cent and the Scheduled Tribes were 8.6 per cent of the country's population.

The Census does not yet count the Other Backward Classes, the group we discussed in Class IX. Hence there are some differences about their proportion in the country's population. The National Sample Survey of 2004–05 estimates their population to be around 41 per cent. Thus the SC, ST and the OBC together account for about two-thirds of the country's population and about three-fourths of the Hindu population.

### Population of different religious communities in India, 2011




*Others include Buddhist **0.7%** Jain **0.4%***
*Other Religions and Persuasions **0.7%***
*Religion not stated **0.2%***

Source: Census of India, 2011


Chapter 3.indd 78 2/20/2024 4:04:36 PM


# భారతీయ సామాజిక, మతపరమైన వైవిధ్యం

భారతదేశ జన గణన ప్రతి పదేళ్ల తర్వాత ప్రతీ భారతీయుని మతాన్ని నమోదు చేస్తుంది. జనగణన పత్రాన్ని నింపే వ్యక్తి ప్రతీ నివాసానికి వెళతాడు. ఆ నివాసంలోని ప్రతీ వ్యక్తి మతాన్ని అతను చెప్పిన విధంగానే నమోదు చేస్తాడు. ఎవరైనా తనకు 'ఏ మతము లేదని' లేదా తాను 'నాస్తికుడినని' చెబితే ఆ విధంగానే నమోదు చేస్తాడు. ఆ విధంగా దేశంలోని వివిధ మత సమూహాల నిష్పత్తి, కాలక్రమంలో అది మారిన విధానం గురించిన నమ్మకమైన సమాచారం మన దగ్గర ఉంది. క్రింద కనబడుతున్న పై చార్టు భారతదేశంలో గల ఆరు ప్రధాన మత సమూహాల జనాభా నిష్పత్తిని తెలియజేస్తుంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి ప్రతి సమూహపు మొత్తం జనాభా బాగా పెరిగింది. కానీ దేశ జనాభాలో వారి నిష్పత్తి పెద్దగా మారలేదు. శాతం ప్రకారం చూస్తే హిందువులు, జైనులు, క్రైస్తవుల జనాభా 1961 నుండి స్వల్పంగా తగ్గింది. ముస్లింలు, సిక్కులు, బౌద్ధుల జనాభా కొద్దిగా పెరిగింది. దేశ జనాభాలో ముస్లింల నిష్పత్తి ఇతర మత సమూహాలను అధిగమిస్తున్నదనే తప్పుడు అభిప్రాయం సాధారణంగా ప్రజలలో ఉంది. ప్రధానమంత్రి అత్యున్నత స్థాయి కమిటీ (సచార్ కమిటీగా ప్రసిద్ధి పొందింది) లోని నిపుణుల అంచనాల ప్రకారం రాబోయే 50 సంవత్సరాలలో ముస్లింల నిష్పత్తి మూడు నుండి నాలుగు శాతం వరకు పెరగవచ్చని తెలియజేస్తుంది. మొత్తం మీద వివిధ మత సమూహాల జనాభా సమతుల్యత పెద్దగా మారే అవకాశం లేదని ఇది రుజువు చేస్తుంది.

ప్రధాన కుల సమూహాల పరిస్థితీ ఇంతే. జనాభా గణన రెండు సామాజిక వర్గాలను లెక్కించింది: అవి షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలు. ఈ రెండు విస్తృత వర్గాలలో వందలాది కులాలు లేదా తెగలు ఉన్నాయి. వీటన్నింటి పేర్లు అధికారిక జాబితాలో పేర్కొనబడ్డాయి. కాబట్టి ఆ కులాల పేర్ల ముందు 'షెడ్యూల్డ్' అనే పదం చేర్చారు. షెడ్యూల్డ్ కులాల వారు సాధారణంగా *దళితులుగా* పిలవబడతారు. హిందూ సామాజిక వ్యవస్థలో గతంలో 'బహిష్కృత' వర్గాలుగా ఉన్నవారు, బహిష్కృతులు, అస్పృశ్యులుగా ఉన్నవారు ఈ జాబితాలో చేర్చబడ్డారు. సాధారణంగా కొండలలో, అడవులలో నివసిస్తూ, ఏకాంత జీవితం గడుపుతూ, మిగిలిన సమాజంతో అంతగా కలవని వారు ఆదివాసీలుగా పిలువబడే షెడ్యూల్డ్ తెగలు. 2011లో దేశ జనాభాలో షెడ్యూల్డ్ కులాల వారు 16.6 శాతం, షెడ్యూల్డ్ తెగలవారు 8.6 శాతం ఉన్నారు.

9వ తరగతిలో మనం చర్చించిన ఇతర వెనుకబడిన వర్గాలను ఇంకా జనగణనలో లెక్కించలేదు. అందువలన దేశ జనాభాలో వారి నిష్పత్తికి సంబంధించి కొన్ని తేడాలు ఉన్నాయి. 2004-05 జాతీయ నమూనా సర్వే అంచనాల ప్రకారం వారి జనాభా సుమారు 41 శాతంగా ఉంటుంది. కాబట్టి ఎస్సీ ఎస్టీ మరియు ఓబీసీలు కలిసి దేశ జనాభాలో సుమారు మూడింట రెండు వంతుల మంది ఉంటారు. వీరు హిందూ జనాభాలో సుమారు నాలుగింట మూడవ వంతు.

2011లో భారతదేశంలో వివిధ మత సమూహాల జనాభా.




*ఇతరులలో బౌద్ధులు 0.7%, జైనులు 0.4%, ఇతర మతస్తులు మరియు ఏదైనా మత విశ్వాసులు 0.7%, మతాన్ని చెప్పని వారు 0.2%.*

మూలం: భారత జనగణన 2011.





Chapter 3.indd 79 2/20/2024 4:04:36 PM

I don't care what my caste is. Why are we discussing all this in the textbook? Are we not promoting casteism by talking about caste?



Now you don't like it! Didn't you tell me that wherever there is domination, we should discuss it in Political Science? Will caste disappear if we keep mum about it?




times, in urban areas it does not matter much who is walking along next to us on a street or eating at the next table in a restaurant. The Constitution of India prohibited any caste-based discrimination and laid the foundations of policies to reverse the injustices of the caste system. If a person who lived a century ago were to return to India, she would be greatly surprised at the change that has come about in the country.

Yet caste has not disappeared from contemporary India. Some of the older aspects of caste have persisted. Even now most people marry within their own caste or tribe. Untouchability has not ended completely, despite constitutional prohibition. Effects of centuries of advantages and disadvantages continue to be felt today. The caste groups that had access to education under the old system have done very well in acquiring modern education as well. Those groups that did not have access to education or were prohibited from acquiring it have naturally lagged behind. That is why there is a disproportionately large presence of 'upper caste' among the urban middle classes in our country. Caste continues to be closely linked to economic status. (See Plus Box on Page 41.)

## Caste in politics

As in the case of communalism, casteism is rooted in the belief that caste is the sole basis of social community. According to this way of thinking, people belonging to the same caste belong to a natural social community and have the same interests which they do not share with anyone from another caste. As we saw in the case of communalism, such a belief is not borne out by our experience. Caste is one aspect of our experience but it is not the only relevant or the most important aspect.

Caste can take various forms in politics:

- When parties choose candidates in elections, they keep in mind the caste composition of the electorate and nominate candidates from different castes so as to muster necessary support to win elections. When governments are formed, political parties usually take care that representatives of different castes and tribes find a place in it.
- Political parties and candidates in elections make appeals to caste sentiment to muster support. Some political parties are known to favour some castes and are seen as their representatives.
- Universal adult franchise and the principle of one-person-one-vote

### Glossary

***Urbanisation:*** Shift of population from rural areas to urban areas.

***Occupational mobility:*** Shift from one occupation to another, usually when a new generation takes up occupations other than those practiced by their ancestors.

***Caste hierarchy:*** A ladder-like formation in which all the caste groups are placed from the 'highest' to the 'lowest' castes.

నా కులం ఏమిటో నేను లెక్క చేయను. ఈ పుస్తకంలో ఇవన్నీ ఎందుకు చర్చిస్తున్నారు? కులం గురించి మాట్లాడి మనం కులతత్వాన్ని ప్రచారం చేయడం లేదా?




నీకు ఇప్పుడు ఇది ఇష్టం లేదు. ఎక్కడైనా ఆధిపత్యం ఉంటే దీనిని గురించి మనం రాజనీతి శాస్త్రంలో చర్చిద్దామని నువ్వు నాకు చెప్పలేదా? దాని గురించి మనం నోరు మెదపకుండా ఉంటే అది సమసిపోతుందా?




చాలాసార్లు పట్టణ ప్రాంతాలలో వీధిలో మన ప్రక్కన ఎవరు నడుస్తున్నారనేది, రెస్టారెంట్లలో మన ప్రక్క టేబుల్ పై ఎవరు తింటున్నారు అనేది పట్టించుకోము. భారత రాజ్యాంగం కుల ఆధారిత వివక్షను నిషేధించింది. కుల వ్యవస్థ అన్యాయాలను నివారించే విధానాలకు పునాది వేసింది. ఒక శతాబ్దం క్రితం భారతదేశంలో జీవించిన ఒక మహిళ తిరిగివస్తే దేశంలో వచ్చిన ఈ మార్పుకు ఆమె ఎంతో ఆశ్చర్యానికి గురవుతారు.

అయినప్పటికీ సమకాలీన భారతదేశంలో కులం అంతరించిపోలేదు. కుల వ్యవస్థలోని కొన్ని పాత అంశాలు అలాగే ఉన్నాయి. ఇప్పటికీ చాలామంది తమ కులం లేదా తెగవారినే వివాహం చేసుకుంటారు. రాజ్యాంగం నిషేధించినప్పటికీ అస్పృశ్యత ఇంకా పూర్తిగా అంతరించలేదు. శతాబ్దాలుగా వీటి లాభనష్టాల ప్రభావాలను నేటికీ అనుభవిస్తూనే ఉన్నాము. గత వ్యవస్థలో విద్య అందుబాటు కలిగిన కుల సమూహాలు ఆధునిక విద్యను పొందడంలో కూడా మెరుగ్గానే ఉన్నాయి. గతంలో విద్య అందుబాటులో లేని, విద్యను పొందకుండా నిరోధించబడిన సమూహాలు సహజంగానే వెనుకబడ్డాయి. అందుకే మనదేశంలోని పట్టణ మధ్యతరగతి ప్రజలలోని ఉన్నత కులాల ప్రాతినిధ్యం మిగిలిన వారితో పోలిస్తే ఎక్కువగా ఉంది. ఆర్థిక స్థితికి, కులానికి దగ్గర సంబంధం కొనసాగుతూ వస్తున్నది (41వ పేజీలోని ప్లస్ బాక్స్ ను చూడండి).

## రాజకీయాలలో కులం

మతతత్వం విషయంలో జరిగినట్లు సామాజిక సమీకరణకు కులమే ఏకైక ఆధారం అనే నమ్మకమే కులతత్వానికి ఆధారం. ఈ ఆలోచనా విధానం ప్రకారం ఒకే కులానికి చెందిన ప్రజలు ఒకే సహజ సామాజిక సమూహంగా ఉంటారు. వారి ప్రయోజనాలు ఇతర కులాల ప్రయోజనాలకు భిన్నంగా ఉంటాయి. మతతత్వంలో మనం గమనించినట్లుగా ఇది మన అనుభవం ఆధారంగా ఏర్పడిన నమ్మకం కాదు. కులం అనేది కేవలం ఒక అంశానికి సంబంధించిన అనుభవం మాత్రమే. కానీ ఇది మాత్రమే సంబంధము ఉన్న లేదా అతి ముఖ్యమైన అంశం కాదు.

రాజకీయాలలో కులం వివిధ రూపాలను సంతరించుకోవచ్చు:

- రాజకీయ పార్టీలు ఓటర్ల కుల కూర్పును దృష్టిలో ఉంచుకొని ఎన్నికలలో గెలవడానికి అవసరమైన మద్దతు సంపాదించడం కోసం వివిధ కులాల నుండి అభ్యర్థులను ఎంపిక చేస్తాయి. ప్రభుత్వాలను ఏర్పాటు చేసేటప్పుడు సాధారణంగా వివిధ కులాల, తెగల ప్రజా ప్రతినిధులకు అందులో తగిన స్థానం ఉండేలా రాజకీయ పార్టీలు జాగ్రత్తలు తీసుకుంటాయి.
- ఎన్నికలలో రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులకు మద్దతును కూడగట్టేందుకు వారి కులపరమైన స్పృహని రేకెత్తించే విజ్ఞప్తులు చేస్తాయి. కొన్ని రాజకీయ పార్టీలు కొన్ని కులాలకు అనుకూలమైనవిగా పేరుపొందాయి. ఆయా కులాల ప్రతినిధులుగా చూడబడుతున్నాయి.
- సార్వత్రిక వయోజన ఓటు హక్కు, ఒక–వ్యక్తి – ఒక ఓటు అనే సిద్ధాంతం వంటివి

### పదకోశం

**పట్టణీకరణ:** గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు జనాభా తరలి వెళ్ళడం.

**వృత్తి గమనశీలత:** వారి పూర్వీకులు ఆచరించిన వృత్తి కాక ఒక నూతన వృత్తిని కొత్త తరం స్వీకరించుట.

**కుల క్రమానుగతం:** ఇది ఒక నిచ్చెనలాంటి నిర్మాణం. దీనిలో అన్ని కుల సమూహాలు 'పై స్థాయి' నుండి 'క్రింది స్థాయి'కి ఒక క్రమ పద్ధతులో అమర్చబడతాయి.





Chapter 3.indd 81 2/20/2024 4:04:36 PM

## Caste inequality today

Caste is an important source of economic inequality because it regulates access to resources of various kinds. For example, in the past, the so-called 'untouchable' castes were denied the right to own land, while only the so-called 'twice born' castes had the right to education. Although this kind of explicit and formalised inequality based on caste is now outlawed, the effects of centuries of accumulated advantages and disadvantages continue to be felt. Moreover, new kinds of inequalities have also developed.

The relationship between caste and economic status has certainly changed a lot. Today, it is possible to find very rich and very poor people in every caste, whether 'low' or 'high'. This was not true even twenty or thirty years ago – it was very rare indeed to find rich people among the 'lowest' castes. However, as this evidence from the National Sample Survey shows, caste continues to be very strongly linked to economic status in many important ways:

- The average economic status (measured by criteria like monthly consumption expenditure) of caste groups still follows the old hierarchy – the 'upper' castes are best off, the *Dalits* and *Adivasis* are worst off, and the backward classes are in between.
- Although every caste has some poor members, the proportion living in extreme poverty (below the official 'poverty line') is much higher for the lowest castes and much lower for the upper castes, with the backward classes once again in between.
- Although every caste has some members who are rich, the upper castes are heavily over-represented among the rich while the lower castes are severely under-represented.

**Percentage of population living below the poverty line, 1999–2000**

| Caste and Community groups | Rural | Urban |
|---|---|---|
| Scheduled Tribes | 45.8 | 35.6 |
| Scheduled Castes | 35.9 | 38.3 |
| Other Backward Classes | 27.0 | 29.5 |
| Muslim Upper Castes | 26.8 | 34.2 |
| Hindu Upper Castes | 11.7 | 9.9 |
| Christian Upper Castes | 9.6 | 5.4 |
| Sikh Upper Castes | 0.0 | 4.9 |
| Other Upper Castes | 16.0 | 2.7 |
| **All Groups** | 27.0 | 23.4 |

Note: 'Upper Caste' here means those who are not from SC, ST, or OBC. Below the poverty line means those who spent ₹327 or less per person per month in rural and ₹454 or less per person per month in urban areas.

Source: *National Sample Survey Organisation (NSSO), Government of India*, 55th *Round*, 1999–2000





Chapter 3.indd 82 2/20/2024 4:04:36 PM

# నేటి కుల అసమానత

ఆర్థిక అసమానతలకు కులం ఒక ప్రధాన మూలం. ఎందుకంటే ఇది వివిధ రకాల వనరుల అందుబాటును నియంత్రిస్తుంది. ఉదాహరణకు గతంలో 'అస్పృశ్యులు' గా భావించబడే కులాలకు సొంత భూమి కలిగి ఉండే హక్కు నిరాకరించబడింది. కేవలం 'ద్విజ' కులాలకు మాత్రమే విద్యను పొందే హక్కు ఉండేది. ఈ రకమైన కుల ఆధారిత అసమానత ప్రస్తుతం చట్టవిరుద్ధమైనదిగా ప్రకటించబడినప్పటికీ, ఈ విషయంలో శతాబ్దాలుగా పేరుకుపోయిన ఫలితాల ప్రభావాలు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి.

కులానికి, ఆర్థిక స్థితికి మధ్య గల సంబంధం చాలా వరకు మారింది. అది 'ఉన్నత' కులమైనా లేదా 'నిమ్న' కులమైనా నేడు ప్రతి కులంలోనూ బాగా ధనవంతులు, బాగా పేదవారు కూడా ఉన్నారు. ఇరవై లేదా ముప్పై సంవత్సరాల క్రితం–ఇటువంటి పరిస్థితి ఉండేది కాదు. నిమ్న కులాలలో ధనికులు ఉండడం చాలా అరుదు. జాతీయ నమూనా సర్వే చెబుతున్న వివరాలను అనుసరించి కులం అనేక రకాలుగా ఆర్థిక హోదాతో దృఢంగా ముడిపడి ఉంది:

- కుల సమూహాల సగటు ఆర్థిక స్థితి (నెలవారి వినియోగ వ్యయం ద్వారా మాపనం చేయబడినది) ఇప్పటికీ పాత క్రమానుగతశ్రేణికి అనుగుణంగానే ఉంది–దీని ప్రకారం 'ఉన్నత కులాలు' పై స్థాయిలో ఉండగా దళితులు మరియు ఆదివాసీలు హీన స్థితిలో ఉన్నారు. ఇతర వెనుకబడిన కులాల వారు మధ్య స్థాయిలో ఉన్నారు.
- ప్రతి కులంలోనూ కొంతమంది పేదవారు ఉన్నప్పటికీ అత్యంత పేదరికంలో ఉన్న వారి నిష్పత్తి(అధికారిక 'పేదరిక రేఖ'కు దిగువన) నిమ్న కులాలలో చాలా ఎక్కువగా ఉంది, అగ్రకులాలలో చాలా తక్కువగా ఉంది, ఇతర వెనుకబడిన కులాల వారు మరల మధ్య స్థాయిలోనే ఉన్నారు,
- ప్రతి కులంలోనూ కొందరు ధనవంతులు ఉన్నప్పటికీ ఉన్నత కులాలలో వారి సంఖ్య చాలా అధికంగా ఉంది, నిమ్న కులాల్లో వారి సంఖ్య చాలా తక్కువగా ఉంది.

**1999——2000 మధ్య దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న జనాభా శాతం**

| కులం, సామాజిక సమూహాలు | గ్రామీణ | పట్టణ |
|---|---|---|
| షెడ్యూల్డ్ తెగలు | 45.8 | 35.6 |
| షెడ్యూల్డ్ కులాలు | 35.9 | 38.3 |
| ఇతర వెనుకబడిన తరగతులు | 27.0 | 29.5 |
| ముస్లిం ఉన్నత కులాలు | 26.8 | 34.2 |
| హిందూ ఉన్నత కులాలు | 11.7 | 9.9 |
| క్రైస్తవ ఉన్నత కులాలు | 9.6 | 5.4 |
| సిక్కు ఉన్నత కులాలు | 0.0 | 4.9 |
| ఇతర ఉన్నత కులాలు | 16.0 | 2.7 |
| అన్ని సమూహాలు | 27.0 | 23.4 |

గమనిక: ఇక్కడ ఉన్నత కులం అంటే SC, ST లేదా OBCకి చెందని వారు. దారిద్ర్య రేఖకు దిగువన అంటే గ్రామీణ ప్రాంతాల్లో వ్యక్తి ₹327 లేదా అంతకంటే తక్కువ, పట్టణ ప్రాంతాలలో నెలకు ఒక వ్యక్తికి ₹454 లేదా అంతకంటే తక్కువ ఖర్చు చేసినవారు.

*మూలం: నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ (NSSO) భారత ప్రభుత్వం 55వ రౌండ్ 1999–2000.*





Chapter 3.indd 83 2/20/2024 4:04:36 PM

compelled political leaders to gear up to the task of mobilising and securing political support. It also brought new consciousness among the people of castes that were hitherto treated as inferior and low.

The focus on caste in politics can sometimes give an impression that elections are all about caste and nothing else. That is far from true. Just consider these:

- No parliamentary constituency in the country has a clear majority of one single caste. So, every candidate and party needs to win the confidence of more than one caste and community to win elections.
- No party wins the votes of all the voters of a caste or community. When people say that a caste is a 'vote bank' of one party, it usually means that a large proportion of the voters from that caste vote for that party.
- Many political parties may put up candidates from the same caste (if that caste is believed to dominate the electorate in a particular constituency). Some voters have more than one candidate from their caste while many voters have no candidate from their caste.
- The ruling party and the sitting MP or MLA frequently lose elections in our country. That could not have happened if all castes and communities were frozen in their political preferences.

Clearly, while caste matters in electoral politics, so do many other factors. The voters have strong attachment to political parties which is often stronger than their attachment to their caste or community. People within the same caste or community have different interests depending on their economic condition. Rich and poor or men and women from the same caste often vote very differently. People's assessment of the performance of the government and the popularity rating of the leaders matter and are often decisive in elections.

## Politics in caste

We have so far looked at what caste does to politics. But it does not mean that there is only a one-way relation between caste and politics. Politics too influences the caste system and caste identities by bringing them into the political arena. Thus, it is not politics that gets caste-ridden, it




© Ajith Ninan - *India Today Book of Cartoons*

*Do you think that political leaders are right to treat people belonging to a caste as 'vote banks'?*





Chapter 3.indd 84 2/20/2024 4:04:36 PM

ప్రజల నుండి రాజకీయ మద్దతుని సమీకరించడానికి రాజకీయ నాయకులకు తప్పనిసరి పరిస్థితిని కల్పించాయి. గతంలో హీనంగా, తక్కువగా చూడబడిన కులాల ప్రజలలో ఇది ఒక నూతన చైతన్యాన్ని తీసుకువచ్చింది.

రాజకీయాలలో కులంపై దృష్టి కేంద్రీకరించడం వలన ఎన్నికలంటే కులానికి సంబంధించినవే తప్ప మరేమీ కాదనే అభిప్రాయం కొన్నిసార్లు కలుగుతుంది. ఇది నిజం కాదు. క్రింది వాటిని కొంచెం పరిశీలించండి:

- దేశంలోని ఏ పార్లమెంటరీ నియోజకవర్గంలో కూడా ఒక కులానికి స్పష్టమైన మెజారిటీ లేదు. కాబట్టి ప్రతి అభ్యర్థి, పార్టీ ఎన్నికలలో గెలవాలంటే ఒకటి కంటే ఎక్కువ కులాల, వర్గాల విశ్వాసాన్ని పొందాలి..
- ఏ ఒక్క పార్టీకీ ఒక కులం లేదా వర్గంలోని ఓటర్ల అందరి యొక్క సమర్థనా ఉండదు. ఒక కులం ఒక పార్టీకి 'ఓటు బ్యాంకు' అని ప్రజలు అన్నప్పుడు సాధారణంగా అది ఆ కులానికి చెందిన ఓటర్లలో ఎక్కువ మంది ఆ పార్టీకి ఓటు వేస్తారని అర్థం.
- అనేక రాజకీయ పార్టీలు ఒకే కులం నుండి అభ్యర్థులను నిలబెట్టవచ్చు (ఆ నిర్దిష్ట నియోజకవర్గంలోని ఓటర్లలో అధిక సంఖ్యలో ఆ కులానికి సంబంధించిన వారే అని భావించినప్పుడు). కొంతమంది ఓటర్లకు వారి కులం నుండి ఒకరి కంటే ఎక్కువ మంది అభ్యర్థులు ఉండవచ్చు. అదే సమయంలో చాలామంది ఓటర్లకు వారి కులం నుండి అసలు అభ్యర్థులే లేకపోవచ్చు.
- మనదేశంలో అధికార పార్టీతో పాటు, ప్రస్తుతం కొనసాగుతున్న ఎంపీ, ఎమ్మెల్యే తరచుగా ఎన్నికల్లో ఓడిపోతూ ఉంటారు. అన్ని కులాలు, వర్గాలు ఒక రాజకీయ పార్టీకే కట్టుబడి ఉంటే ఇలా జరగదు.

కాబట్టి ఎన్నికల రాజకీయాలలో కులప్రమేయం ఉన్నప్పటికీ దానితోపాటు అనేక ఇతర అంశాలు కూడా ముఖ్యపాత్ర పోషిస్తాయి. ఓటర్లకు రాజకీయ పార్టీలతో బలమైన అనుబంధం ఉంటుంది. చాలాసార్లు వారి కులం లేదా వర్గంతో వారికి గల అనుబంధం కంటే కూడా ఇది బలంగా ఉంటుంది. ఒకే కులం లేదా వర్గంలోని ప్రజలకు వారి ఆర్థిక పరిస్థితులను అనుసరించి విభిన్న అభిరుచులు ఉండవచ్చు. చాలాసార్లు ధనిక–బీద, స్త్రీ పురుషులు భిన్న విధాలుగా ఓటు వేస్తారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల అంచనాలు, నాయకుల జనాదరణ కొలమానం కూడా ప్రధాన పాత్ర వహిస్తాయి. అవి చాలాసార్లు ఎన్నికలలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయి.




© Ajith Ninan - *India Today Book of Cartoons*

*రాజకీయ నాయకులు కులవృత్తులకు చెందిన వారిని ఓటు బ్యాంకులుగా పరిగణించడం సరైనదని మీరు భావిస్తున్నారా?*

## రాజకీయాలలో కులం

రాజకీయాలలో కులం పాత్రను గూర్చి ఇప్పటివరకు పరిశీలించాం. అంటే కులానికి రాజకీయాలకు మధ్య ఏక దిశ సంబంధము ఉంటుందని దీని అర్థం కాదు. కుల వ్యవస్థను, కుల గుర్తింపును రాజకీయ క్షేత్రంలోనికి తీసుకురావడం ద్వారా రాజకీయాలు కూడా కులాన్ని ప్రభావితం చేస్తాయి. ఈ విధంగా రాజకీయాలు కులమయం కావడమే కాదు, కులం కూడా రాజకీయమయం అవుతున్నది.






Chapter 3.indd 85 2/20/2024 4:04:36 PM

is the caste that gets politicised. This takes several forms:

- Each caste group tries to become bigger by incorporating within it neighbouring castes or sub-castes which were earlier excluded from it.
- Various caste groups are required to enter into a coalition with other castes or communities and thus enter into a dialogue and negotiation.
- New kinds of caste groups have come up in the political arena like 'backward' and 'forward' caste groups.

Thus, caste plays different kinds of roles in politics. In some situations, expression of caste differences in politics gives many disadvantaged communities the space to demand their share of power. In this sense, caste politics has helped people from *Dalits* and OBC castes to gain better access to decision making. Several political and non-political organisations have been demanding and agitating for an end to discrimination against particular castes, for more dignity and more access to land, resources and opportunities.

At the same time, exclusive attention to caste can produce negative results as well. As in the case of religion, politics based on caste identity alone is not very healthy in a democracy. It can divert attention from other pressing issues like poverty, development and corruption. In some cases, caste division leads to tensions, conflict and even violence.







Chapter 3.indd 86 2/20/2024 4:04:36 PM

ఇది అనేక రూపాలను సంతరించుకుంటుంది:

- ఇప్పటివరకు వేరుగా ఉంచబడిన సమీప కులాలు, ఉపకులాలను తమలో కలుపుకోవడం ద్వారా ప్రతి కుల సమూహం ఇంకా పెద్దదిగా కావడానికి ప్రయత్నం చేస్తుంది.
- వివిధ కులవర్గాలు ఇతర కులాలు, సమూహాలతో సంకీర్ణం కావాల్సిన అవసరం వస్తుంది. ఈ విధంగా వారితో చర్చలు సంప్రదింపులు జరుపుతారు.
- 'వెనుకబడిన' మరియు 'ఉన్నత' కులవర్గాల వంటి నూతన కుల సమూహాలు రాజకీయ క్షేత్రంలోకి వచ్చాయి.

ఈ విధంగా కులం రాజకీయాల్లో విభిన్న రకాల పాత్రలను పోషిస్తున్నది. కొన్ని సందర్భాలలో రాజకీయాలలో కులవిభేదాలను వ్యక్తీకరించడం ద్వారా చాలా వెనుకబడిన వర్గాలకు అధికారంలో భాగస్వామ్యం కావాలని డిమాండ్ చేయడానికి అవకాశం దొరుకుతుంది. ఈ విధంగా కుల రాజకీయాలు దళితులు, ఓబీసీ కులాల ప్రజలకు నిర్ణయీకరణలో మెరుగైన అవకాశాలు పొందడానికి సహాయపడతాయి. అనేక రాజకీయ, రాజకీయేతర సంస్థలు కొన్ని కులాల ఎడల వివక్షత సమసిపోవాలని, మరింత గౌరవం, భూమి, వనరులను అందుబాటులోకి తేవాలని, అవకాశాలను కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు నిర్వహిస్తున్నాయి.

అదే సమయంలో కులం పై ప్రత్యేక దృష్టి సారించడం ప్రతికూల ఫలితాలను కూడా అందిస్తుంది. మతం విషయంలో మాదిరిగా కేవలం కుల ప్రాతిపదికపై ఆధారపడిన రాజకీయాలు ప్రజాస్వామ్యానికి అంత మంచివి కావు. ఇది పేదరికం, అభివృద్ధి మరియు అవినీతి వంటి ప్రాధాన్యతా అంశాల నుండి దృష్టిని మరల్చవచ్చు. కొన్ని సందర్భాలలో కుల విభజన ఉద్రిక్తతలు, సంఘర్షణలకే కాక హింసకు కూడా దారితీస్తుంది.








Chapter 3.indd 87 2/20/2024 4:04:36 PM

# Exercises



1. Mention different aspects of life in which women are discriminated or disadvantaged in India.
2. State different forms of communal politics with one example each.
3. State how caste inequalities are still continuing in India.
4. State two reasons to say that caste alone cannot determine election results in India.
5. What is the status of women's representation in India's legislative bodies?
6. Mention any two constitutional provisions that make India a secular state.
7. When we speak of gender divisions, we usually refer to:
   (a) Biological difference between men and women
   (b) Unequal roles assigned by the society to men and women
   (c) Unequal child sex ratio
   (d) Absence of voting rights for women in democracies
8. In India seats are reserved for women in
   (a) Lok Sabha
   (b) State legislative assemblies
   (c) Cabinets
   (d) Panchayati Raj bodies
9. Consider the following statements on the meaning of communal politics. Communal politics is based on the belief that:
   A. One religion is superior to that of others.
   B. People belonging to different religions can live together happily as equal citizens.
   C. Followers of a particular religion constitute one community.
   D. State power cannot be used to establish the domination of one religious group over others.

   Which of the statements are correct?

   (a) A, B, C, and D (b) A, B, and D (c) A and C (d) B and D
10. Which among the following statements about India's Constitution is wrong? It
    (a) prohibits discrimination on grounds of religion.
    (b) gives official status to one religion.
    (c) provides to all individuals freedom to profess any religion.
    (d) ensures equality of citizens within religious communities.
11. Social divisions based on __________ are peculiar to India.



Chapter 3.indd 88 2/20/2024 4:04:37 PM

1. భారతదేశంలో మహిళలు జీవితంలో వివక్షకు, వెనుకబాటుతనానికి గురవుతున్న వివిధ అంశాలను పేర్కొనండి.
2. మతతత్వ రాజకీయాల యొక్క వివిధ రూపాలను పేర్కొని, ప్రతిదానికి ఒక ఉదాహరణ ఇవ్వండి.
3. భారతదేశంలో ఇప్పటికీ కుల అసమానతలు ఎలా కొనసాగుతున్నాయో తెలియజేయండి.
4. భారత దేశంలో కులం మాత్రమే ఎన్నికల ఫలితాలను నిర్ధారించలేదని చెప్పడానికి రెండు కారణాలను తెలపండి.
5. భారతదేశ శాసనసభలలో మహిళా ప్రాతినిధ్యం యొక్క పరిస్థితి ఏమిటి?
6. భారతదేశాన్ని లౌకిక రాజ్యంగా చేసే ఏవైనా రెండు రాజ్యాంగ నిబంధనలను పేర్కొనండి.
7. మనం లింగ విభజనల గురించి మాట్లాడేటప్పుడు సాధారణంగా వీటిని ప్రస్తావిస్తాం:
   (ఎ) స్త్రీ పురుషుల మధ్య జైవిక భేదాలు.
   (బి) స్త్రీ పురుషులకు సమాజం నిర్దేశించిన అసమాన పాత్రలు.
   (సి) బాలల అసమాన లింగ నిష్పత్తి.
   (డి) ప్రజాస్వామ్యంలో మహిళలకు ఓటు హక్కు లేకపోవడం.
8. భారతదేశంలో మహిళలకు స్థానాలు వీటిలో రిజర్వ్ చేయబడ్డాయి:
   (ఎ) లోక్‌సభ
   (బి) రాష్ట్ర శాసన సభలు
   (సి) క్యాబినెట్‌లు
   (డి) పంచాయతీ రాజ్ సంస్థలు
9. మతతత్వ రాజకీయాలు అనే అర్థంలో క్రింది వాక్యాలను పరిశీలించండి.
   మతతత్వ రాజకీయాలు ఈ క్రింది నమ్మకాల ఆధారంగా ఉంటాయి.
   ఎ. ఒక మతం మిగిలిన ఇతర మతాల కంటే గొప్పది.
   బి. వివిధ మతాలకు చెందిన ప్రజలు సమాన పౌరులుగా కలిసిమెలిసి జీవించవచ్చు.
   సి. ఒక నిర్దిష్ట మత అనుయాయులంతా ఒక సమూహం.
   డి. ఒక మత సమూహ ఆధిపత్యాన్ని ఇతరులపై చలాయించడానికి రాజ్యాధికారాన్ని ఉపయోగించరాదు.
   క్రింది వాటిలో ఏ ప్రకటనలు సరైనవి

   (ఎ) ఎ, బి, సి, మరియు డి (బి) ఎ, బి మరియు డి (సి) ఎ మరియు సి (డి ) బి మరియు డి
10. భారత రాజ్యాంగం గురించిన క్రింది ప్రకటనలలో సరికానివి ఏవి? ఇది
   (ఎ) మత ఆధారిత వివక్షను నిషేధిస్తుంది.
   (బి) ఒక మతానికి అధికార హోదాను కల్పిస్తుంది.
   (సి) వ్యక్తులందరికీ తమ మతాన్ని బోధించే స్వేచ్ఛను కల్పిస్తుంది.
   (డి) మత సమూహాలలో గల పౌరుల సమానత్వానికి హామీనిస్తుంది.
11. _________ ఆధారంగా జరిగే సామాజిక విభజనలు భారతదేశానికి సంబంధించి ప్రత్యేకమైనవి.







Chapter 3.indd 89 2/20/2024 4:04:37 PM

Exercises

12. Match List I with List II and select the correct answer using the codes given below the Lists:

| | List I | List II |
|---|---|---|
| 1. | A person who believes in equal rights and opportunities for women and men | A. Communalist |
| 2. | A person who says that religion is the principal basis of community | B. Feminist |
| 3. | A person who thinks that caste is the principal basis of community | C. Secularist |
| 4. | A person who does not discriminate others on the basis of religious beliefs | D. Castiest |

| | 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|---|
| (a) | B | C | A | D |
| (b) | B | A | D | C |
| (c) | D | C | A | B |
| (d) | C | A | B | D |



12. జాబితా Iని జాబితా IIతో జతచేయండి. క్రింది జాబితాలలో ఇవ్వబడిన ఆధారాలను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

| | **జాబితా I** | **జాబితా II** |
|---|---|---|
| 1. | స్త్రీ పురుషులకు సమాన హక్కులు అవకాశాలు ఉండాలని విశ్వసించే వ్యక్తి | ఎ. మతతత్వవాది |
| 2. | ఒక వర్గానికి మతమే ప్రధాన ఆధారమని చెప్పే వ్యక్తి | బి. స్త్రీవాది |
| 3. | ఒక వర్గానికి కులమే ప్రధాన ఆధారమని భావించే వ్యక్తి | సి. లౌకికవాది |
| 4. | మత విశ్వాసాల ఆధారంగా ఇతరులపై వివక్ష చూపని వ్యక్తి | డి. కులతత్వవాది |

| | 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|---|
| (ఎ) | బి | సి | ఎ | డి |
| (బి) | బి | ఎ | డి | సి |
| (సి) | డి | సి | ఎ | బి |
| (డి) | సి | ఎ | బి | డి |







Chapter 3.indd 91 2/20/2024 4:04:37 PM

# Political Parties

1072CH04

Chapter 4

## Overview

In this tour of democracy, we have come across political parties several times. In Class IX, we noticed the role of political parties in the rise of democracies, in the formation of constitutional designs, in electoral politics and in the making and working of governments. In this textbook, we have glanced at political parties as vehicles of federal sharing of political power and as negotiators of social divisions in the arena of democratic politics. Before concluding this tour, let us take a close look at the nature and working of political parties, especially in our country. We begin by asking two common questions: Why do we need parties? How many parties are good for a democracy? In the light of these, we introduce the national and regional political parties in today's India and then look at what is wrong with political parties and what can be done about it.

# రాజకీయ పార్టీలు

V2N4G2

అధ్యాయం 4

## అవలోకనం

ఈ ప్రజాస్వామ్య అధ్యాయంలో మనం అనేక సార్లు రాజకీయ పార్టీలను గూర్చి చదివాం. 9 వ తరగతిలో ప్రజాస్వామ్యాల వికాసంలో, రాజ్యాంగ నిర్మాణాలలో, ఎన్నికల రాజకీయాలలో, ప్రభుత్వాల ఏర్పాటు, వాటి పనితీరులో రాజకీయ పార్టీల పాత్రను గమనించాం. ఈ పాఠ్య పుస్తకంలో మనం రాజకీయ పార్టీలను రాజకీయ అధికారంలో భాగం పంచుకునే సమాఖ్య వ్యవస్థకు వాహకాలుగాను, ప్రజాస్వామిక రాజకీయక్షేత్రంలో సామాజిక విభాగాల మధ్య సంధానకర్తలుగాను చూస్తాం. ఈ అధ్యాయాన్ని ముగించే ముందు ప్రధానంగా మన దేశంలో రాజకీయ పార్టీల స్వభావం, పనితీరును నిశితంగా పరిశీలిద్దాం. మనం రెండు సాధారణ ప్రశ్నలను అడగడం ద్వారా దీనిని ప్రారంభిద్దాం: మనకు పార్టీలు ఎందుకు అవసరం? ప్రజాస్వామ్యానికి ఎన్ని పార్టీలు ఉండటం మంచిది? ఈ ప్రశ్నల నేపథ్యంలో మనం నేడు భారతదేశంలో గల జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీలను పరిచయం చేసుకుందాం. అనంతరం రాజకీయ పార్టీల వలన సమస్యలేమిటో, వాటి గురించి ఏమి చేయవచ్చో చూద్దాం.

# Why do we need political parties?

Political parties are easily one of the most visible institutions in a democracy. For most ordinary citizens, democracy is equal to political parties. If you travel to remote parts of our country and speak to the less educated citizens, you could come across people who may not know anything about our Constitution or about the nature of our government. But chances are that they would know something about our political parties. At the same time, this visibility does not mean popularity. Most people tend to be very critical of political parties. They tend to blame parties for all that is wrong with our democracy and our political life. Parties have become identified with social and political divisions.

Therefore, it is natural to ask – do we need political parties at all? About hundred years ago, there were few countries of the world that had any political party. Now there are few that do not have parties. Why did political parties become so omnipresent in democracies all over the world? Let us first answer what political parties are and what they do, before we say why we need them.




## Meaning

A political party is a group of people who come together to contest elections and hold power in the government. They agree on some policies and programmes for the society with a view to promote the collective good. Since there can be different views on what is good for

© (1) M Govarthan (2) A Muralidharan (3) M Moorthy (4) T Singaravelou, *The Hindu*


(1)


(2)


(3)


(4)

*Election Commission has officially banned wall writing by parties during election times. Most political parties argue that was the cheapest way for their campaign. These election times used to create amazing graffiti on the walls. Here are some examples from Tamil Nadu.*

## మనకు రాజకీయ పార్టీలు ఎందుకు అవసరం?

ప్రజాస్వామ్యంలో ప్రధానంగా కనిపించే సంస్థలలో రాజకీయ పార్టీలు ఒకటి. అనేక మంది సాధారణ పౌరులకు ప్రజాస్వామ్యమంటే రాజకీయ పార్టీలే. మీరు మన దేశంలోని మారుమూల ప్రాంతాలకు వెళ్లి, అల్ప అక్షరాస్యులైన పౌరులతో మాట్లాడినట్లయితే మన రాజ్యాంగం గురించి లేదా మన ప్రభుత్వ స్వరూపం గురించి ఏమీ తెలియని వ్యక్తులు మీకు కనిపిస్తారు. కానీ మన రాజకీయ పార్టీల గురించి మాత్రం వారికి ఎంతో కొంత తెలిసే అవకాశం ఉంది. అదే సమయంలో ఈ కనబడేదంతా జనాదరణే అని అనుకోకూడదు. అనేక మంది రాజకీయ పార్టీలను తీవ్రంగా విమర్శిస్తుంటారు. మన ప్రజాస్వామ్యానికి, రాజకీయ మనుగడకూ సంబంధించిన తప్పులన్నింటికీ వారు పార్టీలనే నిందిస్తుంటారు. సామాజిక, రాజకీయ విభజనలతో పార్టీలు గుర్తింపు పొందుతున్నాయి.

కాబట్టి రాజకీయ పార్టీలు మనకు అవసరమా? అని అడగడం సహజం. సుమారు వంద సంవత్సరాల క్రితం ప్రపంచంలో రాజకీయ పార్టీలను కలిగిఉన్న దేశాలు చాలా తక్కువగా మాత్రమే ఉండేవి. నేడు పార్టీలు లేని దేశాలు చాలా తక్కువ. ప్రపంచవ్యాప్తంగా గల ప్రజాస్వామ్య దేశాలలో రాజకీయ పార్టీల ఉనికి ఎందుకు తప్పనిసరయింది? మనకు రాజకీయ పార్టీలు ఎందుకు అవసరమో చెప్పడానికి ముందు, అసలు రాజకీయ పార్టీలంటే ఏమిటి? అవి ఏమి చేస్తాయి అనే ప్రశ్నలకు సమాధానం చెబుదాం.

కాబట్టి మీరు నాతో ఏకీభవిస్తారు. పార్టీలనేవి పాక్షికమైనవి, పక్షపాత బుద్ధి కలిగినవి, విభజనలకు దారి తీసేవి. వాటికి ప్రజలను విడగొట్టడం తప్ప అవి ఇంకేమీ చేయవు. అదే వాటి ప్రధాన విధి!



### అర్థం

ఎన్నికల్లో పోటీ చేయడానికి, ప్రభుత్వాధికారం పొందడానికి ఏకమైన కొందరు వ్యక్తుల సముదాయమే రాజకీయ పార్టీ. సామూహిక శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సమాజం కోసం చేపట్టవలసిన కొన్ని విధానాలు, కార్యక్రమాలపై వారు ఏకాభిప్రాయాన్ని కలిగి ఉంటారు. సామూహిక శ్రేయస్సు ఏదనే విషయంలో భిన్నాభిప్రాయాలు ఉండవచ్చు కాబట్టి

1. ఎం.గోవర్ధన్ 2. ఎ.మురళీధరన్ 3. ఎం. మూర్తి 4. బి. శింగారవేలు, ద హిందూ



(1)



(2)



(3)



(4)

ఎన్నికల సమయంలో పార్టీలు గోడలపై రాయడాన్ని ఎన్నికల సంఘం అధికారికంగా నిషేధించింది. తమ ప్రచారానికి ఇది చవకైన మార్గమని అనేక రాజకీయ పార్టీలు వాదిస్తున్నాయి. ఈ ఎన్నికల సమయాలు గోడలపై అద్భుతమైన కళాఖండాలను సృష్టిస్తుంటాయి. తమిళనాడు నుండి కొన్ని ఉదాహరణలను ఇక్కడ చూడవచ్చు.




© RK Laxman - Brushing up the years

all, parties try to persuade people why their policies are better than others. They seek to implement these policies by winning popular support through elections.

Thus, parties reflect fundamental political divisions in a society. Parties are about a part of the society and thus, involve PARTISANSHIP. Thus, a party is known by which part it stands for, which policies it supports and whose interests it upholds. A political party has three components:

- the leaders,
- the active members and
- the followers

## Functions

What does a political party do? Basically, political parties fill political offices and exercise political power. Parties do so by performing a series of functions:


1 Parties **contest elections**. In most democracies, elections are fought mainly among the candidates put up by political parties. Parties select their candidates in different ways. In some countries, such as the USA, members and supporters of a party choose its candidates. Now more and more countries are following this method. In other countries like India, top party leaders choose candidates for contesting elections.

2 Parties put forward different **policies and programmes** and the voters choose from them. Each of us may have different opinions and views on what policies are suitable for the society. But no government can handle such a large variety of views. In a democracy, a large number of similar opinions have to be grouped together to provide a direction in which policies can be formulated by the governments. This is what the parties do. A party reduces a vast multitude of opinions into a few basic positions which it

### Glossary

*Partisan:* A person who is strongly committed to a party, group or faction. Partisanship is marked by a tendency to take a side and inability to take a balanced view on an issue.

ఆర్.కె. లక్ష్మణ్ – గతంలో జరిగిన సంఘటనను గుర్తుచేయడం




ఆయా పార్టీలు తమ విధానాలు ఇతరుల విధానాల కన్నా ఎందుకు మెరుగైనవో చెప్పి ప్రజలను ఒప్పించేందుకు ప్రయత్నిస్తాయి. ఎన్నికల ద్వారా అధిక సంఖ్యాకుల మద్దతు పొంది, ఆయా విధానాలను అమలు చేయాలని చూస్తాయి.

ఈ విధంగా పార్టీలు సమాజంలోని ప్రాథమిక రాజకీయ విభజనలను ప్రతిబింబిస్తాయి. ఈ విధంగా అవి సమాజంలోని ఒక ప్రాంతానికి సంబంధించినవై, పక్షపాతదృష్టిని కలిగి ఉంటాయి. ఈ విధంగా ఒక పార్టీ అది ఏ ప్రాంతం తరపున నిలబడుతుంది, ఏ విధానాలను సమర్థిస్తుంది, ఎవరి ప్రయోజనాలను కాపాడుతుంది అనే విషయాల ద్వారా గుర్తించబడుతుంది. రాజకీయ పార్టీ మూడు భాగాలను కలిగి ఉంటుంది:

- నాయకులు,
- క్రియాశీల సభ్యులు
- అనుచరులు

### విధులు:

రాజకీయ పార్టీ విధి ఏమిటి? ప్రాథమికంగా రాజకీయ పార్టీలు రాజకీయ పదవులను భర్తీ చేసి, రాజకీయ అధికారం చలాయిస్తాయి. కొన్ని కార్యకలాపాలను నిర్వర్తించడంద్వారా పార్టీలు ఈ పనిని చేస్తాయి

1 పార్టీలు **ఎన్నికల్లో పోటీ చేస్తాయి**: చాలా ప్రజాస్వామ్య దేశాల్లో, ఎన్నికలలో ప్రధానంగా రాజకీయ పార్టీలు నిలబెట్టే అభ్యర్థుల మధ్య పోటీ జరుగుతుంది. పార్టీలు తమ అభ్యర్థులను వివిధ మార్గాల్లో ఎంపిక చేసుకుంటాయి. USA వంటి కొన్ని దేశాల్లో ఒకే పార్టీకి చెందిన సభ్యులు, మద్దతుదారులు కలిసి తమ అభ్యర్థులను ఎన్నుకుంటారు. ఇప్పుడు చాలా దేశాలు ఈ పద్ధతినే అనుసరిస్తున్నాయి. భారతదేశం వంటి మరి కొన్ని దేశాలలో పార్టీల అగ్ర నాయకులు ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

2 పార్టీలు విభిన్న **విధానాలను, కార్యక్రమాలను** ముందుకు తెస్తాయి. ఓటర్లు వాటిలో తమకు నచ్చిన వాటిని ఎన్నుకుంటారు. ఏ విధానాలు సమాజానికి సరైనవనే విషయంలో మనలో ప్రతి ఒక్కరికి భిన్నమైన అభిప్రాయాలు, ఆలోచనలు ఉండవచ్చు. కానీ ఏ ప్రభుత్వమూ ఇంత పెద్ద ఎత్తున గల భిన్నాభిప్రాయాలను సంతృప్తి పరచలేదు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ విధానాలు ఏ దిశగా రూపొందాలో సూచించడం కోసం ఒకే విధమైన అభిప్రాయాలను పెద్ద సంఖ్యలో కూడగట్టాలి. పార్టీలు చేసే పని ఇదే. ఒక పార్టీ విస్తారమైన ఇటువంటి అభిప్రాయాలను తాను సమర్థించే కొన్ని ప్రాథమిక భావనల స్థాయికి తగ్గిస్తుంది.

### పద కోశం

***పక్షపాతి:*** ఒక పార్టీ, సమూహం లేదా శిబిరానికి బలంగా కట్టుబడి ఉన్న వ్యక్తి. పక్షపాత ధోరణి అనేది ఏదో ఒక పక్షం వహించి సమస్య పట్ల సమతౌల్య దృష్టి చూపలేకపోవడం చేత గుర్తించబడుతుంది.

supports. A government is expected to base its policies on the line taken by the RULING PARTY.

3 Parties play a decisive role in **making laws** for a country. Formally, laws are debated and passed in the legislature. But since most of the members belong to a party, they go by the direction of the party leadership, irrespective of their personal opinions.

4 Parties **form and run governments**. As we noted last year, the big policy decisions are taken by political executive that comes from the political parties. Parties recruit leaders, train them and then make them ministers to run the government in the way they want.

5 Those parties that lose in the elections play the **role of opposition** to the parties in power, by voicing different views and criticising government for its failures or wrong policies. Opposition parties also mobilise opposition to the government.

6 Parties **shape public opinion**. They raise and highlight issues. Parties have lakhs of members and activists spread all over the country. Many of the pressure groups are the extensions of political parties among different sections of society. Parties sometimes also launch movements for the resolution of problems faced by people. Often opinions in the society crystallise on the lines parties take.

7 Parties provide people **access to government machinery and welfare schemes** implemented by governments. For an ordinary citizen it is easy to approach a local party leader than a government officer. That is why, they feel close to parties even when they do not fully trust them. Parties have to be responsive to people's needs and demands. Otherwise people can reject those parties in the next elections.

## Necessity

This list of functions in a sense answers the question asked above: we need political parties because they perform all these functions. But we still need to ask why modern democracies cannot exist without political parties. We can understand the necessity of political parties by imagining a situation without parties. Every candidate in the elections will be independent. So no one will be able to make any promises to the people about any major policy changes. The government may be formed, but its utility will remain ever uncertain. Elected representatives will be accountable to their constituency for what they do in the locality. But no one will be responsible for how the country will be run.

We can also think about it by looking at the non-party based elections to the panchayat in many states. Although, the parties do not contest formally, it is generally noticed that the village gets split into more than one faction, each of which puts up a 'panel' of its candidates. This is exactly what the party does. That is the reason we find political parties in almost all countries of the world, whether these countries are big or small, old or new, developed or developing.

The rise of political parties is directly linked to the emergence of representative democracies.




**Glossary**

***Ruling Party***: Political party that runs government.

**అధికార పార్టీ** ఎంచుకున్న పంథాని ఆధారం చేసుకొని ప్రభుత్వం తన విధానాలను రూపొందించాలని ఆశించబడుతుంది.

3 ఒక దేశానికి **చట్టాలు చేయడంలో** పార్టీలు నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయి. అధికారికంగా చట్టాలను శాసనసభలో చర్చించి, ఆమోదిస్తారు. అయితే మెజారిటీ సభ్యులు ఏదో ఒక పార్టీకి చెందినవారు కాబట్టి, వారు తమ వ్యక్తిగత అభిప్రాయాలతో సంబంధం లేకుండా పార్టీ నాయకత్వం ఆదేశాల మేరకు స్పందిస్తారు.

4 పార్టీలు **ప్రభుత్వాలను ఏర్పాటు చేసి నడుపుతాయి.** మనం గత సంవత్సరం గుర్తించినట్లుగా పెద్ద విధాన నిర్ణయాలన్నీ రాజకీయ పార్టీల నుండి వచ్చిన రాజకీయ కార్యనిర్వాహకుల ద్వారా తీసుకోబడతాయి. పార్టీలు నాయకులను నియమించుకుని, వారికి శిక్షణ ఇచ్చి, తాము ఆశించిన విధంగా ప్రభుత్వాన్ని నడపడానికి వారిని మంత్రులుగా చేస్తాయి.

5 ఎన్నికల్లో ఓడిపోయిన పార్టీలు భిన్న స్వరాన్ని వినిపిస్తూ, ప్రభుత్వ వైఫల్యాలు లేదా తప్పుడు విధానాలను విమర్శిస్తూ అధికారంలో ఉన్న పార్టీలకు **ప్రతిపక్ష పాత్రను** పోషిస్తాయి. అంతేగాక ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వ వ్యతిరేకతను కూడగడతాయి.

6 పార్టీలు **ప్రజాభిప్రాయాన్ని రూపొందిస్తాయి.** అవి సమస్యలను లేవనెత్తి, వెలుగులోకి తెస్తాయి. పార్టీలు దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న లక్షలాది సభ్యులు, కార్యకర్తలను కలిగి ఉంటాయి. అనేక ప్రభావ వర్గాలు రాజకీయ పార్టీలకు అనుబంధంగా సమాజంలోని వివిధ విభాగాల్లో ఉంటాయి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పార్టీలు కొన్నిసార్లు ఉద్యమాలు కూడా ప్రారంభిస్తాయి. సమాజంలోని అభిప్రాయాలు తరచుగా రాజకీయ పార్టీల పంథా మీద ఆధారపడే రూపొందుతాయి.

7 **ప్రభుత్వ యంత్రాంగాన్ని, ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలను** పార్టీలు ప్రజలకు అందుబాటులోకి తెస్తాయి. ఒక సాధారణ పౌరుడికి ప్రభుత్వ అధికారి కంటే స్థానిక పార్టీ నాయకుడిని సంప్రదించడం సులభం. అందుకే పార్టీలను పూర్తిగా విశ్వసించక పోయినా ప్రజలు వాటిని సన్నిహితంగా భావిస్తారు. ప్రజల అవసరాలు, డిమాండ్లపై పార్టీలు స్పందించాలి. లేకుంటే తరువాతి ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీలను తిరస్కరించవచ్చు.

## ఆవశ్యకత

ఈ కార్యకలాపాల జాబితా అంతా పైన అడిగిన ప్రశ్నకు ఒక కోణంలో సమాధానం ఇస్తుంది: ఈ విధులన్నింటినీ నిర్వహిస్తాయి గనుక మనకు రాజకీయ పార్టీలు అవసరం. అయితే ఆధునిక ప్రజాస్వామ్యాలు రాజకీయ పార్టీలు లేకుండా ఎందుకు మనలేవని మనం ఇంకా అడగవలసి ఉంది. పార్టీలు లేని పరిస్థితిని ఊహించడం ద్వారా రాజకీయ పార్టీల ఆవశ్యకతను మనం అర్థం చేసుకోవచ్చు. ఎన్నికల్లో ప్రతిఅభ్యర్థులంతా స్వతంత్రులే అవుతారు. కాబట్టి ఏ ప్రధాన విధానపరమైన మార్పుల గురించైనా, ఎవరూ ఎలాంటి వాగ్దానాలూ చేయలేరు. ప్రజలకు ప్రభుత్వం ఏర్పడవచ్చు, కానీ దాని ప్రయోజనం ఎప్పటికీ అనిశ్చితంగా మిగిలిపోతుంది. ఎన్నికైన ప్రజాప్రతినిధులు వారి ప్రాంతంలో చేసే పనులకు తమ నియోజకవర్గానికి జవాబుదారీగా ఉంటారు. కానీ దేశం ఎలా నడవాలనే విషయానికి ఎవరూ బాధ్యత వహించరు.

అనేక రాష్ట్రాల్లో పార్టీలకు అతీతంగా జరిగే పంచాయతీ ఎన్నికలను చూడడం ద్వారా కూడా దీనిని గూర్చి మనం ఆలోచించవచ్చు. పార్టీలు అధికారికంగా పోటీ చేయనప్పటికీ, సాధారణంగా గ్రామం ఒకటి కంటే ఎక్కువ వర్గాలుగా చీలిపోయి, ఒక్కో వర్గం తమ అభ్యర్థులతో కూడిన 'జాబితా'ను ఉంచడాన్ని గమనించవచ్చు. పార్టీ చేసే పని సరిగ్గా ఇదే. పెద్దవైనా, చిన్నవైనా, చాలాకాలం నుండి స్వతంత్రంగా కొనసాగుతున్నవైనా, నూతనంగా ఏర్పడినవైనా, అభివృద్ధి చెందినవైనా, చెందుతున్నవైనా ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాలలో మనం రాజకీయ పార్టీలను చూడటం వెనుక గల కారణం ఇదే.

రాజకీయ పార్టీల ఎదుగుదల, ప్రాతినిధ్యం ప్రజాస్వామ్యాల ఆవిర్భావంతో నేరుగా ముడిపడి ఉంది.



సరే. రాజకీయ పార్టీలు లేకుండా మనం జీవించలేమనేది ఒప్పుకుందాం. అయితే ప్రజలు ఏ ప్రాతిపదికన ఒక రాజకీయ పార్టీని సమర్థించాలో చెప్పండి నాకు.

పద కోశం

**అధికార పక్షం:** ప్రభుత్వాన్ని నడిపే రాజకీయపార్టీ.

As we have seen, large societies need representative democracy. As societies became large and complex, they also needed some agency to gather different views on various issues and to present these to the government. They needed some ways, to bring various representatives together so that a responsible government could be formed. They needed a mechanism to support or restrain the government, make policies, justify or oppose them. Political parties fulfill these needs that every representative government has. We can say that parties are a necessary condition for a democracy.

Let us revise

Categorise these photographs by the functions of political parties they illustrate. Find one photograph or news clipping from your own area for each of the functions listed above.







© (1) C V Subrahmanyan (2) K Gopinathan (3) A Chakrabarty, *The Hindu*

**1**: *Activists of BJP Mahila Morcha demonstrate against hike in prices of onions and LPG in Visakhapatnam.*
**2**: *Minister distributes ₹ One lakh cheque to the families of hooch victims at their houses.*
**3**: *Activists of CPI (M), CPI, OGP and JD (S) take out a rally in Bhubaneswar to protest against POSCO, the Korean steel company for being permitted by the State Government to export iron ore from Orissa to feed steel plants in China and Korea.*

## How many parties should we have?

In a democracy any group of citizens is free to form a political party. In this formal sense, there are a large number of political parties in each country. More than 750 parties are registered with the Election Commission of India. But not all these parties are serious contenders in the elections. Usually only a handful of parties are effectively in the race to win elections and form the government. So the question is: how many major or effective parties are good for a democracy?

In some countries, only one party is allowed to control and run the government. These are called one-party systems. In Class IX, we noted that in China, only the Communist Party is allowed to

మనం గమనించినట్లుగా విశాలంగా ఉండే సమాజాలకు ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం అవసరం. సమాజాలు పెద్దవిగా, సంక్లిష్టమైనవిగా మారే కొద్దీ వాటికి వివిధ సమస్యలపై గల భిన్నమైన అభిప్రాయాలను సేకరించడానికి, ప్రభుత్వానికి అందించడానికి ఏదో ఒక సంస్థ అవసరమవుతుంది. విభిన్న ప్రతినిధులను ఏకతాటిపైకి తీసుకు వచ్చి బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి వారికి కొన్ని మార్గాలు అవసరమవుతాయి. ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడానికి లేదా నిరోధించడానికి, విధానాలను రూపొందించడానికి, వాటిని సమర్థించడానికి లేదా వ్యతిరేకించడానికి ఒక యంత్రాంగం వారికి అవసరమవుతుంది. ప్రతీ ప్రాతినిధ్య ప్రభుత్వానికీ ఉండే ఈ అవసరాలను రాజకీయ పార్టీలు నెరవేరుస్తాయి. ప్రజాస్వామ్యానికి పార్టీల ఉనికి ఒక తప్పనిసరి నియమమని మనం చెప్పవచ్చు.




రాజకీయ పార్టీలు అవి చూపుతున్న విధుల ఆధారంగా కింది ఛాయాచిత్రాలను వర్గీకరించండి. ఈ జాబితాలో చూపబడిన ప్రతి విధికి సంబంధించి మీ స్వంత ప్రాంతం నుండి ఒక ఛాయాచిత్రం లేదా వార్తల అంశాన్ని అన్వేషించండి.

© 1. కె.వి. సుబ్రమణ్యన్ 2. కె. గోపీనాథ్
3. ఎ. చక్రవర్తి, "ది హిందూ"







1. ఉల్లి, ఎల్‌పీజీ ధరల పెంపునకు వ్యతిరేకంగా విశాఖపట్నంలో ఆందోళన చేపట్టిన బీజేపీ మహిళా మోర్చా కార్యకర్తలు
2. కల్తీ మద్యం బాధిత కుటుంబాలకు వారి ఇళ్ల వద్ద లక్ష రూపాయల చెక్కును అందజేస్తున్న మంత్రి
3. చైనా, కొరియాలలోని ఉక్కు కర్మాగారాల అవసరాలను తీర్చడానికి ఒరిస్సా నుండి ఇనుము ఎగుమతి చేయడానికి ఆ రాష్ట్ర ప్రభుత్వం అనుమతించినందుకు కొరియన్ స్టీల్ కంపెనీ **పోస్కో**కు వ్యతిరేకంగా సిపిఐ(ఎం), సిపిఐ, ఒజిపి, జెడి (ఎస్) పార్టీల కార్యకర్తలు భువనేశ్వర్‌లో నిర్వహించిన ర్యాలీ.

## మనకు ఎన్ని పార్టీలు ఉండాలి?

ప్రజాస్వామ్యంలో ఏ పౌర సమూహానికైనా రాజకీయ పార్టీని ఏర్పాటు చేసుకునే స్వేచ్ఛ ఉంది. ఈ సంప్రదాయ అర్థాన్ని అనుసరించి ప్రతీ దేశంలోనూ పెద్ద సంఖ్యలో రాజకీయ పార్టీలు ఉన్నాయి. భారత ఎన్నికల సంఘం వద్ద 750కి పైగా పార్టీలు నమోదయ్యాయి. అయితే ఈ పార్టీలన్నీ ఎన్నికల్లో తీవ్రమైన పోటీదారులు కాదు. సాధారణంగా ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కొన్ని పార్టీలు మాత్రమే సమర్థవంతంగా పోటీ పడతాయి. కాబట్టి 'ప్రజాస్వామ్యానికి ఎన్ని ప్రధాన లేదా సమర్థవంతమైన పార్టీలు మంచివి?' అనేది ఇక్కడి ప్రశ్న.

కొన్ని దేశాలలో ప్రభుత్వాన్ని నియంత్రించడానికి, నడపడానికి ఒక పార్టీకి మాత్రమే అనుమతి ఉంటుంది. వీటిని ఏక పార్టీ వ్యవస్థలు అంటారు. IXవ తరగతిలో మనం చైనాలో కమ్యూనిస్ట్ పార్టీకి మాత్రమే పరిపాలించడానికి అనుమతి ఉందని తెలుసుకున్నాం

rule. Although, legally speaking, people are free to form political parties, it does not happen because the electoral system does not permit free competition for power. We cannot consider one-party system as a good option because this is not a democratic option. Any democratic system must allow at least two parties to compete in elections and provide a fair chance for the competing parties to come to power.

In some countries, power usually changes between two main parties. Several other parties may exist, contest elections and win a few seats in the national legislatures. But only the two main parties have a serious chance of winning majority of seats to form government. Such a party system is called two-party system. The United States of America and the United Kingdom are examples of two-party system.

If several parties compete for power, and more than two parties have a reasonable chance of coming to power either on their own strength or in alliance with others, we call it a multiparty system. Thus in India, we have a multiparty system. In this system, the government is formed by various parties coming together in a coalition. When several parties in a multi-party system join hands for the purpose of contesting elections and winning power, it is called an alliance or a front. For example, in India there were three such major alliances in 2004 parliamentary elections– the National Democratic Alliance, the United Progressive Alliance and the Left Front. The multiparty system often appears very messy and leads to political instability. At the same time, this system allows a variety of interests and opinions to enjoy political representation.

So, which of these is better? Perhaps the best answer to this very common question is that this is not a very good question. Party system is not something any country can choose. It evolves over a long time, depending on the nature of society, its social and regional divisions, its history of politics and its system of elections. These cannot be changed very quickly. Each country develops a party system that is conditioned by its special circumstances. For example, if India has evolved a multiparty system, it is because the social and geographical diversity in such a large country is not easily absorbed by two or even three parties. No system is ideal for all countries and all situations.







Let us apply what we have learnt about party systems to the various states within India. Here are three major types of party systems that exist at the State level. Can you find the names of at least two States for each of these types?

- Two-party system
- Multiparty system with two alliances
- Multiparty system

చట్టబద్ధంగా చూస్తే ప్రజలకు రాజకీయ పార్టీలను ఏర్పాటు చేసుకోవడానికి స్వేచ్ఛ ఉన్నప్పటికీ, అధికారం కోసం స్వేచ్ఛాయుత పోటీని ఎన్నికల వ్యవస్థ అనుమతించనందున అది జరగదు. మనం ఏక పార్టీ వ్యవస్థను ఉత్తమ ఎంపికగా పరిగణించలేము. ఎందుకంటే ఇది ప్రజాస్వామ్యయుత ఎంపిక కాదు కనుక ఏ ప్రజాస్వామ్య వ్యవస్థ అయినా కనీసం రెండు పార్టీలనైనా ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనుమతించాలి, పోటీ చేసే పార్టీలు అధికారంలోకి రావడానికి తగిన అవకాశం కల్పించాలి.

కొన్ని దేశాల్లో సాధారణంగా రెండు ప్రధాన పార్టీల మధ్య అధికారం మారుతూ ఉంటుంది. అనేక ఇతర పార్టీలు ఉనికిలో ఉండవచ్చు, ఎన్నికల్లో పోటీ చేసి జాతీయ చట్టసభల్లో కొన్ని సీట్లు గెలుచుకోవచ్చు. అయితే రెండు ప్రధాన పార్టీలకు మాత్రమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన మెజారిటీ సీట్లను గెలుచుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అటువంటి పార్టీ వ్యవస్థను ద్వి – పార్టీ వ్యవస్థ అంటారు. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా మరియు యునైటెడ్ కింగ్‌డమ్ లు ద్వి– పార్టీ వ్యవస్థకు ఉదాహరణలు.

అధికారం కోసం అనేక పార్టీలు పోటీ చేసి, రెండు కంటే ఎక్కువ పార్టీలు వారి స్వంత బలంతో గానీ, ఇతరులతో పొత్తుతో గానీ అధికారం లోకి వచ్చే అవకాశం ఉంటే దానిని బహుళ పార్టీ వ్యవస్థ అని పిలుస్తాము. ఈ విధంగా భారతదేశంలో మనకు బహుళ పార్టీ వ్యవస్థ ఉంది. ఈ వ్యవస్థలో వివిధ పార్టీలు సంకీర్ణ కూటమిగా ఏర్పడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయి. బహుళ–పార్టీ వ్యవస్థలో అనేక పార్టీలు ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలనీ, అధికారాన్ని గెలుచుకోవాలనే ఉద్దేశ్యంతో చేతులు కలిపితే దానిని కూటమి లేదా ఫ్రంట్ అంటారు. ఉదాహరణకు భారతదేశంలో 2004 పార్లమెంటరీ ఎన్నికలలో అటువంటి మూడు ప్రధాన కూటములు ఏర్పడ్డాయి. అవి– నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్, ది యునైటెడ్ ప్రోగెసివ్ అలయన్స్, లెఫ్ట్ ఫ్రంట్. బహుళ పార్టీ వ్యవస్థ తరచుగా చాలా గందరగోళంగా కనిపిస్తుంటుంది, రాజకీయ అస్థిరతకు దారి తీస్తుంటుంది. అదే సమయంలో ఈ వ్యవస్థ వివిధ రకాల ఆసక్తులకు, అభిప్రాయాలకు రాజకీయ ప్రాతినిధ్యాన్ని కల్పిస్తుంది.

కాబట్టి వీటిలో ఏది మంచిది? చాలా సాధారణమైన ఈ ప్రశ్నకు ఇది అంత మంచి ప్రశ్న కాదు అనేది బహుశా ఉత్తమ సమాధానం కావచ్చు. పార్టీ వ్యవస్థ అనేది ఏ దేశమైనా ఎంపిక చేసుకున్నంత మాత్రాన వచ్చేది కాదు. సుదీర్ఘ కాలక్రమంలో ఆ సమాజం యొక్క స్వభావం, దాని సామాజిక, ప్రాంతీయ విభజనలు, రాజకీయ చరిత్ర, దాని ఎన్నికల వ్యవస్థలపై ఇది ఆధారపడి రూపుదిద్దుకుంటుంది. ఇవి అంత త్వరగా మారవు. ప్రతి దేశం దాని ప్రత్యేక పరిస్థితులకు అనుగుణంగా పార్టీ వ్యవస్థను అభివృద్ధి చేస్తుంది. ఉదాహరణకు ఇంత పెద్ద దేశంలో సామాజిక, భౌగోళిక వైవిధ్యాన్ని రెండు లేదా మూడు పార్టీలు సులభంగా గ్రహించలేవు కాబట్టి భారతదేశం బహుళపార్టీ వ్యవస్థను అభివృద్ధి చేసింది. ఏ వ్యవస్థ కూడా అన్ని దేశాలకు, అన్ని సందర్భాలకు అనువైనదిగా ఉండదు.




రాజకీయనాయకులు ఈ సంకీర్ణాలను ఎలా నడుపుతారో, నాకు అబ్బురంగా ఉంటుంది. నేనైతే కనీసం అన్ని పార్టీల పేర్లు కూడా గుర్తుపెట్టుకోలేను.



**మనం పునః సమీక్షిద్దాం**


పార్టీ వ్యవస్థల గురించి మనం తెలుసుకున్న విషయాలను భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు అన్వయిద్దాం. రాష్ట్ర స్థాయిలో గల మూడు ప్రధాన పార్టీ వ్యవస్థలు ఇక్కడ ఇవ్వబడ్డాయి. వీటిలో ఒక్కో రకానికి జోడించగల కనీసం రెండు రాష్ట్రాలను మీరు కనుగొనగలరా?


- ద్వి పార్టీ వ్యవస్థ
- రెండు కూటములతో కూడిన బహుళ పార్టీ వ్యవస్థ
- బహుళ పార్టీ వ్యవస్థ


# Popular participation in political parties


It is often said that political parties are facing a crisis because they are very unpopular and the citizens are indifferent to political parties. The available evidence shows that this belief is only partly true for India. The evidence, based on a series of large sample surveys conducted over several decades, shows that:

- Political parties do not enjoy much trust among the people in South Asia. The proportion of those who say their trust in political parties is 'not much' or 'not at all' is more than those who have 'some' or 'great' trust.
- The same is true of most other democracies as well. Poli tical parties are one of the least trusted institutions all over the world.
- Yet the level of participation in the activities of political parties was fairly high. The proportion of those who said they were members of some political party was higher in India than many advanced countries like Canada, Japan, Spain and South Korea.
- Over the last three decades, the proportion of those who report to be members of political parties in India has gone up steadily.
- The proportion of those who say they feel 'close to a political party' has also gone up in India in this period.





Source: SDSA Team, *State of Democracy in South Asia,* Delhi: Oxford University Press, 2007

# రాజకీయ పార్టీలలో ప్రజల భాగస్వామ్యం

సాధారణంగా రాజకీయ పార్టీలు ప్రజాదరణ కోల్పోతున్నందున, వాటి పట్ల పౌరులు ఉదాసీనంగా ఉన్నందున అవి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని తరచుగా చెబుతుంటారు. అందుబాటులో ఉన్న ఆధారాల (evidence) ప్రకారం చూస్తే ఈ నమ్మకం భారతదేశానికి సంబంధించి కేవలం పాక్షికంగా మాత్రమే నిజమని తెలుస్తుంది. అనేక దశాబ్దాలుగా వరుసగా నిర్వహించిన భారీ నమూనా సర్వేల ఆధారంగా :


- దక్షిణాసియాలో రాజకీయ పార్టీలపై ప్రజల్లో అంతగా నమ్మకం లేదు. రాజకీయ పార్టీలపై తమకు 'కొంత' లేదా 'చాలా' నమ్మకం ఉందని చెప్పే వాళ్ళ కంటే 'అంతగా నమ్మకం లేదనో' లేదా 'అసలు నమ్మకం లేదనో' చెప్పే వాళ్ళే ఎక్కువ.
- అనేక ఇతర ప్రజాస్వామ్య దేశాల విషయంలో కూడా ఇదే వర్తిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా అతి తక్కువ విశ్వసనీయత కలిగిన సంస్థలలో రాజకీయ పార్టీలు ఒకటి.
- అయినప్పటికీ ప్రజలు రాజకీయ పార్టీల కార్యకలాపాల్లో పాల్గొనే స్థాయి మాత్రం చాలా ఎక్కువగానే ఉంది. ఏదో ఒక రాజకీయ పార్టీలో సభ్యులుగా ఉన్నామని చెప్పుకునే వారి నిష్పత్తి కెనడా, జపాన్, స్పెయిన్, దక్షిణ కొరియా వంటి అనేక అభివృద్ధి చెందిన దేశాల కంటే భారతదేశంలో ఎక్కువగా ఉంది.
- గత మూడు దశాబ్దాలుగా భారతదేశంలో రాజకీయ పార్టీలలో సభ్యులుగా చేరే వారి నిష్పత్తి క్రమంగా పెరుగుతున్నది.
- ఈ కాలంలోనే ఏదో ఒక రాజకీయ పార్టీని తాము సన్నిహితంగా భావిస్తున్నట్లు చెప్పుకునే వారి నిష్పత్తి కూడా భారతదేశంలో పెరుగుతున్నది.

**హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ, భారతదేశంలో పార్టీల గుర్తింపు పెరిగింది**





**భారత దేశంలో పార్టీ సభ్యత్వం పెరిగింది.**

తాము ఏదో ఒక రాజకీయపార్టీలో సభ్యులమని చెప్పే వారు





**ప్రపంచంలో ఇతర ప్రాంతాల కంటే దక్షిణాసియాలో పార్టీ సభ్యత్వం ఎక్కువగా ఉంది.**


తాము ఏదో ఒక రాజకీయపార్టీలో సభ్యులమని చెప్పే వారు




**దక్షిణాసియా**




మూలం : ఎస్.డి.ఎస్.ఎ టీం, స్టేట్ డెమోక్రసీ ఇన్ సౌత్ ఆసియా, ఢిల్లీ : ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్, 2007




© Tab - *The Calgary Sun*, Cagle Cartoons Inc.

*Does the cartoon reflect the data graphics shown on the previous page?*


## National parties

Democracies that follow a federal system all over the world tend to have two kinds of political parties: parties that are present in only one of the federal units and parties that are present in several or all units of the federation. This is the case in India as well. There are some country-wide parties, which are called 'national parties'. These parties have their units in various states. But by and large, all these units follow the same policies, programmes and strategy that is decided at the national level.

Every party in the country has to register with the Election Commission. While the Commission treats all parties equally, it offers some special facilities to large and established parties. These parties are given a unique symbol – only the official candidates of that party can use that election symbol. Parties that get this privilege and some other special facilities are 'recognised' by the Election Commission for this purpose. That is why these parties are called, 'recognised political parties'. The Election Commission has laid down detailed criteria of the proportion of votes and seats that a party must get in order to be a recognised party. A party that secures at least six per cent of the total votes in an election to the Legislative Assembly of a State and wins at least two seats is recognised as a State party. A party that secures at least six per cent of the total votes in Lok Sabha elections or Assembly elections in four States and wins at least four seats in the Lok Sabha is recognised as a national party.

According to this classification, there were seven recognised national parties in the country in 2019. Let us learn something about each of these parties.

For more details about registration and recognition of political parties by the Election Commission of India, visit https://eci.gov.in




*ఈ కార్టూన్ ముందర పేజీలో చూపిన గ్రాఫ్‌లలోని సమాచారాన్ని ప్రతిబింబిస్తుందా?*

## జాతీయ పార్టీలు

ప్రపంచవ్యాప్తంగా సమాఖ్య వ్యవస్థను అనుసరించే ప్రజాస్వామ్యాలు సాధారణంగా రెండు రకాల రాజకీయ పార్టీలను కలిగి ఉంటాయి: సమాఖ్య విభాగాలలో ఒకదానిలో మాత్రమే ఉన్న పార్టీలు, సమాఖ్య యొక్క అనేక లేదా అన్ని విభాగాలలోనూ ఉన్న పార్టీలు. భారతదేశంలోనూ ఇదే పరిస్థితి ఉన్నది. దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్న పార్టీలను 'జాతీయ పార్టీలు' అని పిలుస్తారు. ఈ పార్టీలకు వివిధ రాష్ట్రాల్లో విభాగాలు ఉన్నాయి. అయితే స్థూలంగా ఈ విభాగాలన్నీ జాతీయ స్థాయిలో నిర్ణయించిన విధానాలు, కార్యక్రమాలు, వ్యూహాలనే అనుసరిస్తుంటాయి.

దేశంలోని ప్రతి పార్టీ ఎన్నికల సంఘం వద్ద నమోదు కావలసి ఉంటుంది. ఎన్నికల సంఘం అన్ని పార్టీలను సమానంగా చూస్తూ, అదే సమయంలో పెద్దవైన, ప్రధాన పార్టీలకు కొన్ని ప్రత్యేక సౌకర్యాలను అందిస్తుంది. ఈ పార్టీలకు ప్రత్యేక గుర్తును కేటాయిస్తుంది. ఆ ఎన్నికల గుర్తును ఆయా పార్టీల అధికారిక అభ్యర్థులు మాత్రమే ఉపయోగించగలరు. ఈ విశేష అధికారాన్ని, మరి కొన్ని ప్రత్యేక సౌకర్యాలను ఏ పార్టీలు పొందవచ్చునేది ఎన్నికల సంఘం 'గుర్తిస్తుంది'. అందుకే ఈ పార్టీలను 'గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు' అంటారు. గుర్తింపు పొందిన పార్టీగా కొనసాగాలంటే ఆ పార్టీ తప్పనిసరిగా పొందాల్సిన ఓట్లు, సీట్ల నిష్పత్తికి సంబంధించిన వివరణాత్మక ప్రమాణాలను ఎన్నికల సంఘం నిర్దేశించింది. ఒక రాష్ట్ర శాసనసభకు జరిగే ఎన్నికల్లో మొత్తం ఓట్లలో కనీసం ఆరు శాతం ఓట్లను సాధించి కనీసం రెండు సీట్లు గెలుచుకున్న పార్టీని రాష్ట్ర పార్టీగా గుర్తిస్తారు. లోక్‌సభ ఎన్నికల్లో లేదా నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం ఓట్లలో కనీసం ఆరు శాతం ఓట్లను సాధించి, లోక్‌సభలో కనీసం నాలుగు సీట్లు గెలుచుకున్న పార్టీని జాతీయ పార్టీగా గుర్తిస్తారు.

ఈ వర్గీకరణ ప్రకారం 2019లో దేశంలో ఏడు గుర్తింపు పొందిన జాతీయ పార్టీలు ఉన్నాయి. ఈ పార్టీల గురించి మనం కొన్ని విషయాలను తెలుసుకుందాము.

రాజకీయ పార్టీల నమోదు, గుర్తింపుల గురించి మరిన్ని వివరాల కోసం భారత ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌ను సందర్శించండి https://eci.gov.in

**All India Trinamool Congress (AITC):** Launched on 1 January 1998 under the leadership of Mamata Banerjee. Recognised as a national party in 2016. The party's symbol is flowers and grass. Committed to secularism and federalism. Has been in power in West Bengal since 2011. Also has a presence in Arunachal Pradesh, Manipur and Tripura. In the General Elections held in 2019, it got 4.07 per cent votes and won 22 seats, making it the fourth largest party in the Lok Sabha.

**Bahujan Samaj Party (BSP):** Formed in 1984 under the leadership of Kanshi Ram. Seeks to represent and secure power for the bahujan samaj which includes the *dalits*, *adivasis*, OBCs and religious minorities. Draws inspiration from the ideas and teachings of Sahu Maharaj, Mahatma Phule, Periyar Ramaswami Naicker and Babasaheb Ambedkar. Stands for the cause of securing the interests and welfare of the *dalits* and oppressed people. It has its main base in the state of Uttar Pradesh and substantial presence in neighbouring states like Madhya Pradesh, Chhattisgarh, Uttarakhand, Delhi and Punjab. Formed government in Uttar Pradesh several times by taking the support of different parties at different times. In the Lok Sabha elections held in 2019, it polled about 3.63 per cent votes and secured 10 seats in the Lok Sabha.

**Bharatiya Janata Party (BJP):** Founded in 1980 by reviving the erstwhile Bharatiya Jana Sangh, formed by Syama Prasad Mukherjee in 1951. Wants to build a strong and modern India by drawing inspiration from India's ancient culture and values; and Deendayal Upadhyaya's ideas of integral humanism and *Antyodaya.* Cultural nationalism (or 'Hindutva') is an important element in its conception of Indian nationhood and politics. Wants full territorial and political integration of Jammu and Kashmir with India, a uniform civil code for all people living in the country irrespective of religion, and ban on religious conversions. Its support base increased substantially in the 1990s. Earlier limited to north and west and to urban areas, the party expanded its support in the south, east, the north-east and to rural areas. Came to power in 1998 as the leader of the National Democratic Alliance (NDA) including several regional parties. Emerged as the largest party with 303 members in the 2019 Lok Sabha elections. Currently leads the ruling NDA government at the Centre.

**Communist Party of India (CPI):** Formed in 1925. Believes in Marxism-Leninism, secularism and democracy. Opposed to the forces of secessionism and communalism. Accepts parliamentary democracy as a means of promoting the interests of the working class, farmers and the poor. Became weak after the split in the party in 1964 that led to the formation of the CPI(M). Significant presence in the states of Kerala, West Bengal, Punjab, Andhra Pradesh and Tamil Nadu. Its support base had gradually declined over the years. It secured less than 1 per cent votes and 2 seats in the 2019 Lok Sabha elections. Advocates the coming together of all left parties to build a strong left front.

**Communist Party of India - Marxist (CPI-M):** Founded in 1964. Believes in Marxism-Leninism. Supports socialism, secularism and democracy and opposes imperialism




**ఆలిండియా తృణమూల్ కాంగ్రెస్ (ఎఐటిసి):** 1 జనవరి, 1998న మమతా బెనర్జీ నాయకత్వంలో స్థాపించబడింది. 2016లో జాతీయ పార్టీగా గుర్తింపు పొందింది. పార్టీ గుర్తు 'పూలు, గడ్డి'. లౌకిక, సమాఖ్య విధానాలకు కట్టుబడి ఉన్నది. 2011 నుంచి పశ్చిమ బెంగాల్‌లో అధికారంలో ఉన్నది. అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, త్రిపురలలో కూడా ఉనికిని కలిగి ఉంది. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 4.07 శాతం ఓట్లు సాధించి 22 సీట్లు గెలుచుకుని లోక్‌సభలో నాలుగో అతిపెద్ద పార్టీగా అవతరించింది.



**బహుజన్‌సమాజ్ పార్టీ (బిఎస్‌పి):** 1984లో కాన్షీరామ్ నాయకత్వంలో ఏర్పడింది. **దళితులు, ఆదివాసీలు**, ఇతర వెనుకబడిన కులాలు (**ఓబీసీ**)లు, మతపరమైన మైనారిటీలను కలిగి ఉన్న బహుజన్ సమాజ్‌కు ప్రాతినిధ్యం వహించి, అధికారం పొందేందుకు ప్రయత్నిస్తుంది. సాహు మహారాజ్, మహాత్మా పూలే, పెరియార్ రామస్వామి నాయకర్, బాబాసాహెబ్ అంబేద్కర్ ల భావనలు, బోధనల నుండి ప్రేరణ పొందింది. **దళితులు,** అణగారిన వర్గాలకు చెందిన ప్రజల ప్రయోజనాలు, సంక్షేమం కోసం పాటుపడుతుంది. ఇది ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రధానంగా పట్టును కలిగి ఉంది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, ఢిల్లీ, పంజాబ్ వంటి పొరుగు రాష్ట్రాలలో చెప్పుకోదగిన ఉనికిని కలిగి ఉంది. ఉత్తరప్రదేశ్‌లో వివిధ సమయాల్లో వివిధ పార్టీల మద్దతు తీసుకుని అనేకసార్లు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో దాదాపు 3.63 శాతం ఓట్లు సాధించి లోక్‌సభలో 10 స్థానాలను కైవసం చేసుకుంది.

**భారతీయ జనతా పార్టీ (బిజేపి):** 1951లో శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఏర్పాటు చేసిన పూర్వపు భారతీయ



జనసంఘ్‌ను పునరుద్ధరించడం ద్వారా 1980లో స్థాపించబడింది. భారతదేశ ప్రాచీన సంస్కృతి, విలువల నుండి, దీనదయాళ్ ఉపాధ్యాయ్ ప్రబోధించిన సమగ్ర మానవతా వాదం, **అంత్యోదయ** వంటి భావనల నుండి స్ఫూర్తిని పొందడం ద్వారా బలమైన, ఆధునిక భారతదేశాన్ని నిర్మించాలని భావిస్తుంది. భారతీయ జాతీయత, రాజకీయాల గురించిన తన భావజాలంలో సాంస్కృతిక జాతీయవాదం (లేదా 'హిందుత్వ') అనేది ఒక ముఖ్యమైన అంశం. సంపూర్ణ ప్రాదేశిక రాజకీయ సమగ్రతతో జమ్మూ కాశ్మీర్ ను భారతదేశంలో అంతర్భాగం చేయడం, మతంతో సంబంధం లేకుండా దేశంలో నివసించే ప్రజలందరికీ ఉమ్మడి పౌరసత్వ చట్టం తేవడం, మత మార్పిడులపై నిషేధం అనే అంశాలను ఆశిస్తుంది. ఈ పార్టీకి 1990లలో గణనీయంగా మద్దతు పెరిగింది. అంతకు ముందు ఉత్తర భారతదేశం, పశ్చిమ భారతదేశం, పట్టణ ప్రాంతాలకు మాత్రమే పరిమితమై ఉండే పార్టీ దక్షిణ, తూర్పు, ఈశాన్య భారతానికీ, గ్రామీణ ప్రాంతాలకూ సైతం విస్తరించింది. 1998లో అనేక ప్రాంతీయ పార్టీలతో కూడిన 'నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్' (NDA) కు నాయకత్వం వహించిన పార్టీగా అధికారంలోకి వచ్చింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 303 మంది సభ్యులతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న NDA ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్నది.



**కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ):** 1925లో స్థాపించబడింది. మార్క్సిజం – లెనినిజం, లౌకికవాదం, ప్రజాస్వామ్యాలపై నమ్మకం కలిగినది. వేర్పాటువాద, మతతత్వ శక్తులను వ్యతిరేకిస్తుంది. కార్మికవర్గం, రైతులు, పేదల ప్రయోజనాలను ప్రోత్సహించే సాధనంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అంగీకరిస్తుంది. 1964లో పార్టీలో చీలిక వచ్చి సీపీఐ(ఎం) ఏర్పాటుకు దారితీసిన తర్వాత బలహీనపడింది. కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో ముఖ్యంగా ఉనికిలో ఉంది. కొన్ని సంవత్సరాలుగా ఈ పార్టీకి మద్దతు క్రమంగా క్షీణిస్తూ వచ్చింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో అది 1 శాతం కంటే తక్కువ ఓట్లు, 2 సీట్లు సాధించింది. బలమైన లెఫ్ట్ ఫ్రంట్ నిర్మాణానికి అన్ని వామపక్ష పార్టీలు కలిసి రావాలని ఈ పార్టీ చెబుతుంది.



**కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా – మార్క్సిస్ట్ (సిపిఐ–ఎం):** 1964లో స్థాపించబడింది. మార్క్సిజం–లెనినిజం సిద్ధాంతాలను నమ్ముతుంది. సోషలిజం, లౌకికవాదం, ప్రజాస్వామ్యాలను బలపరుస్తూ సామ్రాజ్యవాదాన్నీ,

and communalism. Accepts democratic elections as a useful and helpful means for securing the objective of socio-economic justice in India. Enjoys strong support in West Bengal, Kerala and Tripura, especially among the poor, factory workers, farmers, agricultural labourers and the intelligentsia. Critical of the new economic policies that allow free flow of foreign capital and goods into the country. Was in power in West Bengal without a break for 34 years. In the 2019 Lok Sabha elections, it won about 1.75 per cent of votes and 3 seats.



**Indian National Congress (INC):** Popularly known as the Congress Party. One of the oldest parties of the world. Founded in 1885 and has experienced many splits. Played a dominant role in Indian politics at the national and state level for several decades after India's Independence. Under the leadership of Jawaharlal Nehru, the party sought to build a modern secular democratic republic in India. Ruling party at the centre till 1977 and then from 1980 to 1989. After 1989, its support declined, but it continues to be present throughout the country, cutting across social divisions. A centrist party (neither rightist nor leftist) in its ideological orientation, the party espouses secularism and welfare of weaker sections and minorities. The INC supports new economic reforms but with a human face. Leader of the United Progressive Alliance (UPA) government from 2004 to 2019. In the 2019 Lok Sabha election, it won 19.5% votes and 52 seats.



**Nationalist Congress Party (NCP):** Formed in 1999 following a split in the Congress party. Espouses democracy, Gandhian secularism, equity, social justice and federalism. Wants that high offices in government be confined to natural born citizens of the country. A major party in Maharashtra and has a significant presence in Meghalaya, Manipur and Assam. A coalition partner in the state of Maharashtra in alliance with the Congress. Since 2004, a member of the United Progressive Alliance. In 2019 Lok Sabha election, it won 1.4% votes and 5 seats.

## State parties

Other than these seven parties, most of the major parties of the country are classified by the Election Commission as 'State parties'. These are commonly referred to as regional parties. Yet these parties need not be regional in their ideology or outlook. Some of these parties are all India parties that happen to have succeeded only in some states. Parties like the Samajwadi Party and Rashtriya Janata Dal have national level political organisation with units in several states. Some of these parties like Biju Janata Dal, Sikkim Democratic Front, Mizo National Front and Telangana Rashtra Samithi are conscious about their State identity.

Over the last three decades, the number and strength of these parties has expanded. This made the Parliament of India politically more and more diverse. No one national party is able to secure on its own a majority in the Lok Sabha, until 2014. As a result, the national parties are compelled to form alliances with State parties. Since 1996, nearly every one of the State parties has got an opportunity to be a part of one or the other national level coalition government. This has contributed to the strengthening of federalism and democracy in our country. (See the map on the next page for details of these parties).

మతతత్వాన్నీ వ్యతిరేకిస్తుంది. ప్రజాస్వామ్యయుత ఎన్నికలను భారతదేశంలో సామాజిక, ఆర్థిక, న్యాయసాధనకు ఒక ఉపయోగకరమైన, సహాయక సాధనంగా భావిస్తుంది. పశ్చిమ బెంగాల్, కేరళ, త్రిపురలలో ముఖ్యంగా పేదలు, ఫ్యాక్టరీ కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, మేధావులలో బలమైన మద్దతును కలిగి ఉన్నది. దేశంలోకి విదేశీ మూలధనం, వస్తువుల స్వేచ్ఛా ప్రవాహాన్ని అనుమతించే నూతన ఆర్థిక విధానాలను వ్యతిరేకిస్తుంది. పశ్చిమ బెంగాల్‌లో వరుసగా 34 ఏళ్లపాటు అధికారంలో కొనసాగింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో దాదాపు 1.75 శాతం ఓట్లు, 3 సీట్లు గెలుచుకుంది.



**ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (ఐఎన్ సి):** కాంగ్రెస్ పార్టీగా ప్రసిద్ధి చెందింది. ప్రపంచ పురాతన పార్టీలలో ఇది ఒకటి. 1885లో స్థాపించబడిన ఈ పార్టీ అనేక చీలికలను ఎదుర్కొంది. భారత స్వాతంత్ర్యం అనంతరం అనేక దశాబ్దాల పాటు జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో భారత రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషించింది. జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వంలో భారతదేశంలో ఆధునిక లౌకిక ప్రజాస్వామ్య గణతంత్రాన్ని నిర్మించాలని ఈ పార్టీ ప్రయత్నించింది. కేంద్రంలో 1977 వరకు, ఆపై 1980 నుండి 1989 వరకు అధికారంలో ఉంది. 1989 తర్వాత పార్టీకి మద్దతు తగ్గినా, సామాజిక విభజనలపై పోరాటం చేస్తూ దేశవ్యాప్తంగా కొనసాగుతోంది. సైద్ధాంతికంగా మధ్యస్థ పార్టీ (రైటిస్ట్ కాదు, వామపక్షం కాదు)గా ఉండి లౌకికవాదాన్ని, బలహీన వర్గాలు, మైనారిటీల సంక్షేమాన్ని సమర్థిస్తుంది. భారత జాతీయ కాంగ్రెస్ నూతన ఆర్థిక సంస్కరణలకు మద్దతిస్తుంది. కానీ అవి మానవీయ కోణాన్ని కలిగి ఉండాలని భావిస్తుంది. 2004 నుండి 2019 వరకు యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (UPA) ప్రభుత్వానికి నాయకత్వం వహించింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 19.5% ఓట్లు, 52 సీట్లు గెలుచుకున్నది.




**నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్ సి పి):** కాంగ్రెస్ నుండి చీలిపోయి1999లో ఏర్పడింది. ప్రజాస్వామ్యం, గాంధీ తరహా లౌకికవాదం, సమానత్వం, సామాజిక న్యాయం, సమాఖ్య వాదాలను సమర్థిస్తుంది. ప్రభుత్వంలోని ఉన్నత పదవులు దేశంలో సహజంగా జన్మించిన పౌరులకు మాత్రమే పరిమితం కావాలని కోరుకుంటుంది. మహారాష్ట్రలో ఒక ప్రధాన పార్టీగాను మేఘాలయ, మణిపూర్, అస్సాంలలో గణనీయమైన ఉనికిని కలిగి ఉన్న పార్టీ గాను ఉంది. మహారాష్ట్రలో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుని సంకీర్ణంలో భాగస్వామిగా ఉంది. 2004 నుండి యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్‌లో సభ్యునిగా ఉంది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 1.4% ఓట్లు, 5 సీట్లు గెలుచుకుంది.


## రాష్ట్ర పార్టీలు:

ఈ ఏడు పార్టీలు కాకుండా దేశంలోని చాలా ప్రధాన పార్టీలను ఎన్నికల సంఘం 'రాష్ట్ర పార్టీలు'గా వర్గీకరించింది. వీటిని సాధారణంగా ప్రాంతీయ పార్టీలుగా పేర్కొంటారు. అయితే ఈ పార్టీలు తమ భావజాలం లేదా దృక్పథంలో ప్రాంతీయంగా ఉండాల్సిన అవసరం లేదు. వీటిలో కొన్ని పార్టీలు కొన్ని రాష్ట్రాలలో మాత్రమే విజయం సాధించిన అఖిల భారత పార్టీలు. సమాజ్ వాదీ పార్టీ, రాష్ట్రీయ జనతాదళ్ వంటి పార్టీలు అనేక రాష్ట్రాల్లో తమ విభాగాలతో జాతీయ స్థాయి రాజకీయ సంస్థగా ఉన్నాయి. ఈ పార్టీలలో కొన్ని – బిజూ జనతాదళ్, సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్, మిజో నేషనల్ ఫ్రంట్, తెలంగాణ రాష్ట్ర సమితి వంటివి తమ రాష్ట్రాల పట్ల అస్తిత్వ స్పృహతో ఉన్నాయి.

గత మూడు దశాబ్దాలుగా ఈ పార్టీల సంఖ్య, బలం విస్తరించాయి. ఇది భారత పార్లమెంటును రాజకీయంగా మరింత వైవిధ్యంగా మార్చింది. 2014 వరకు లోక్‌సభలో ఏ ఒక్క జాతీయ పార్టీ సొంతంగా మెజారిటీ సాధించలేకపోయింది. ఫలితంగా జాతీయ పార్టీలు రాష్ట్ర పార్టీలతో పొత్తులు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. 1996 నుండి దాదాపు ప్రతి రాష్ట్ర పార్టీకి ఏదో ఒక జాతీయ స్థాయి సంకీర్ణ ప్రభుత్వంలో భాగమయ్యే అవకాశం లభించింది. ఇది మన దేశంలో సమాఖ్య వాదం, ప్రజాస్వామ్యం బలోపేతం కావడానికి దోహదపడింది. (ఈ పార్టీల వివరాల కోసం తరువాతి పేజీలోని పటాన్ని చూడండి).




Map not to scale



Map not to scale

## Challenges to political parties

We have seen how crucial political parties are for the working of democracy. Since parties are the most visible face of democracy, it is natural that people blame parties for whatever is wrong with the working of democracy. All over the world, people express strong dissatisfaction with the failure of political parties to perform their functions well. This is the case in our country too. Popular dissatisfaction and criticism has focussed on four problem areas in the working of political parties. Political parties need to face and overcome these challenges in order to remain effective instruments of democracy.

The first challenge is **lack of internal democracy** within parties. All over the world there is a tendency in political parties towards the concentration of power in one or few leaders at the top. Parties do not keep membership registers, do not hold organisational meetings, and do not conduct internal elections regularly. Ordinary members of the party do not get sufficient information on what happens inside the party. They do not have the means or the connections needed to influence the decisions. As a result, the leaders assume greater power to make decisions in the name of the party. Since one or few leaders exercise paramount power in the party, those who disagree with the leadership find

*Berlusconi Puppet Theatre*



© Riber Hansson - *Svenska Dagbladet*, Cagle Cartoons Inc.

*Berlusconi was the Prime Minister of Italy. He is also one of the top businessmen in Italy. He is the leader of the Forza Italia founded in 1993. His company owns TV channels, the most important publishing company, a foot ball club (AC Milan) and a bank. This cartoon was made during the last elections.*




Why don't parties give enough tickets to women? Is that also due to lack of internal democracy?

## రాజకీయ పార్టీలకు సవాళ్లు

ప్రజాస్వామ్యం మనుగడ సాగించేందుకు రాజకీయ పార్టీలు ఎంత కీలకమో మనం చూశాం. ప్రజాస్వామ్యం ప్రస్ఫుటంగా కనిపించే ముఖచిత్రం పార్టీలే కాబట్టి ప్రజాస్వామ్య పనితీరులో ఏ లోపం కనబడినా అందుకు కారణంగా ప్రజలు పార్టీలనే నిందించడం సహజం. ప్రపంచ వ్యాప్తంగా రాజకీయ పార్టీలు తమ విధులను సక్రమంగా నిర్వహించడంలో విఫలమవు తున్నాయని ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. మన దేశంలోనూ ఇదే పరిస్థితి. ఎక్కువ మంది ప్రజల అసంతృప్తి, విమర్శలు రాజకీయ పార్టీల పని తీరులో ఎదురౌతున్న నాలుగు సమస్యలపైనే కేంద్రీకృత మవుతున్నాయి. ప్రజాస్వామ్యం యొక్క సమర్థవంతమైన సాధనాలుగా ఉండాలంటే రాజకీయ పార్టీలు ఈ సవాళ్లను ఎదుర్కోవాలి, అధిగమించాలి.

**బెర్లుస్కాని తోలుబొమ్మల ప్రదర్శన శాల**



© బెన్ హెన్నె – సెన్సె ఓ టగ్ బ్రేట్, కాగల్ కార్టూన్స్

*బెర్లుస్కోనీ ఇటలీ ప్రధానమంత్రి. అతను ఇటలీలోని అగ్ర వ్యాపారవేత్తలలో ఒకరు కూడా. అతను 1993లో స్థాపించబడిన ఫోర్జా ఇటాలియాకు నాయకుడు. అతని కంపెనీ TV ఛానెల్‌లను, అత్యంత ప్రాముఖ్యత కలిగిన ప్రచురణ సంస్థను, ఒక ఫుట్ బాల్ క్లబ్ (AC మిలన్)ను, ఒక బ్యాంకును కలిగి ఉంది. ఈ వంగ్య చిత్రం గత ఎన్నికల సమయంలో వేయబడింది.*

పార్టీల్లో **అంతర్గత ప్రజాస్వామ్యం లేకపోవడం** మొదటి సవాలు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న రాజకీయ పార్టీల్లో అగ్రస్థానంలో ఉన్న ఏ ఒక్కరి వద్దనో లేక కొద్ది మంది నాయకుల వద్దనో అధికారం కేంద్రీకృతమయ్యే ధోరణి కొనసాగుతోంది. పార్టీలు సభ్యత్వ రిజిస్టర్లను నిర్వహించవు, సంస్థాగత సమావేశాలు నిర్వహించవు, క్రమ పద్ధతిలో అంతర్గత ఎన్నికలు నిర్వహించవు. పార్టీలోని సాధారణ సభ్యులకు పార్టీలో అంతర్గతంగా ఏమి జరుగుతుందో తగినంత సమాచారం ఉండదు. నిర్ణయాలను ప్రభావితం చేయడానికి అవసరమైన మార్గాలు లేదా సంబంధాలు వారికి ఉండవు. ఫలితంగా పార్టీ పేరు మీద నిర్ణయాలు తీసుకునే అధికారం నాయకులకే ఎక్కువగా ఉంటుంది. ఒక్కరో లేక కొద్ది మందో నాయకులు పార్టీలో సంపూర్ణ అధికారాన్ని చలాయిస్తుంటారు కాబట్టి, నాయకత్వంతో విభేదించే వారు





పార్టీలు మహిళలకు సరిపడా టిక్కెట్లు ఎందుకు ఇవ్వడం లేదు? అది కూడా అంతర్గత ప్రజాస్వామ్యం లోపించడం వల్లనేనా?

it difficult to continue in the party. More than loyalty to party principles and policies, personal loyalty to the leader becomes more important.

The second challenge of dynastic succession is related to the first one. Since most political parties do not practice open and transparent procedures for their functioning, there are very few ways for an ordinary worker to rise to the top in a party. Those who happen to be the leaders are in a position of unfair advantage to favour people close to them or even their family members. In many parties, the top positions are always controlled by members of one family. This is unfair to other members of that party. This is also bad for democracy, since people who do not have adequate experience or popular support come to occupy positions of power. This tendency is present in some measure all over the world, including in some of the older democracies.

The third challenge is about the growing role of **money and muscle power** in parties, especially during elections. Since parties are focussed only on winning elections, they tend to use short-cuts to win elections. They tend to nominate those candidates who have or can raise lots of money. Rich people and companies who give funds to the parties tend to have influence on the policies and decisions of the party. In some cases, parties support criminals who can win elections. Democrats all over the world are worried about the increasing role of rich people and big companies in democratic politics.

The fourth challenge is that very often parties do not seem to offer a **meaningful choice** to the voters. In order to offer meaningful choice, parties must be significantly different. In recent years, there has been a decline in the ideological differences among parties in most parts of the world. For example, the difference between the Labour Party and the Conservative Party in Britain is very little. They agree on more fundamental aspects but differ only in details on how policies are to be framed and implemented. In our country too, the differences among all the major parties on the economic policies have reduced. Those who want really different policies have no option available to them. Sometimes people cannot even elect very different leaders either, because the same set of leaders keep shifting from one party to another.





© Huffaker - Cagle Cartoons Inc., 16 June 2004

*This cartoon was drawn during the Presidency of George Bush of the Republican Party in the USA. The party's symbol is elephant. The cartoon seems to suggest that the Corporate America controls all major institutions of the country.*

పార్టీలో కొనసాగడం కష్టం. పార్టీ సూత్రాలు, విధానాల పట్ల విధేయత కంటే నాయకుడి పట్ల వ్యక్తిగత విధేయతే ముఖ్యమవుతుంది.

రాజకీయ వారసత్వమనే రెండవ సవాలు మొదటి దానికి సంబంధించినదే. చాలా రాజకీయ పార్టీలు వాటి నిర్వహణలో దాపరికం లేని, పారదర్శక విధానాలను పాటించడం లేదు కాబట్టి పార్టీలో ఉన్నత స్థాయికి ఎదగడానికి ఒక సాధారణ కార్యకర్తకు ఉండే అవకాశాలు అతి తక్కువ. నాయకులుగా ఉన్నవారు తమ సన్నిహిత వ్యక్తులకు లేదా కుటుంబ సభ్యులకు అనుచిత ప్రయోజనాలు చేకూర్చి పెట్టగల స్థితిలో ఉంటున్నారు. చాలా పార్టీలలో ఉన్నత పదవులు ఎల్లపుడూ ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తుల అధీనంలో ఉంటాయి. ఇది ఆ పార్టీలోని ఇతర సభ్యుల పట్ల జరిగే అన్యాయం. అంతేగాక తగినంత అనుభవం లేదా ప్రజాదరణ లేని వ్యక్తులు అధికార పదవులను ఆక్రమిస్తారు గనుక ఇది ప్రజాస్వామ్యానికి కూడా నష్టదాయకం. ఈ ధోరణి ఎంతో కాలం నుండి మనుగడ సాగిస్తున్న ప్రజాస్వామ్యాలతో సహా ప్రపంచవ్యాప్తంగా నెలకొని ఉంది.




© జుఫకర్ – కాగల్ కార్టూన్స్ – జూన్ 16, 2004

*ఈ వంగ్య చిత్రాన్ని USAలో రిపబ్లికన్ పార్టీకి చెందిన జార్జ్ బుష్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు గీశారు. ఆ పార్టీ గుర్తు ఏనుగు. దేశంలోని అన్ని ప్రధాన సంస్థలను కార్పొరేట్ అమెరికా నియంత్రిస్తున్నట్లు ఈ వంగ్య చిత్రం సూచించినట్లు కనిపిస్తోంది.*

పార్టీలలో, ముఖ్యంగా ఎన్నికల సమయంలో **డబ్బు, కండబలం** యొక్క పాత్ర పెరగడమనేది మూడవ సవాలు. పార్టీలు కేవలం ఎన్నికల్లో గెలుపొందడంపైనే దృష్టి సారిస్తుండటంతో గెలిచేందుకు అడ్డదారులు తొక్కుతున్నాయి. బాగా డబ్బులున్న లేదా డబ్బులు తేగలిగిన అభ్యర్థులను పార్టీలు ప్రతిపాదిస్తున్నాయి. పార్టీ విధానాల మీద, నిర్ణయాల మీద పార్టీలకు నిధులు ఇచ్చే ధనికులు, కంపెనీల ప్రభావం పడుతున్నది. కొన్ని సందర్భాల్లో ఎన్నికల్లో గెలవగల నేరస్థులకు పార్టీలు మద్దతిస్తున్నాయి. ప్రజాస్వామ్య రాజకీయాల్లో ధనవంతులు, పెద్ద కంపెనీల పాత్ర పెరుగుతోందని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజాస్వామ్యవాదులు ఆందోళన చెందుతున్నారు.

నాల్గవ సవాలు ఏమిటంటే చాలా తరచుగా పార్టీలు ఓటర్లకు **ఉపయోగకరమైన ఎంపికను** అందించడం లేదు. ఉపయోగకరమైన ఎంపికను అందించడానికి పార్టీలు చెప్పుకోదగినంత వైవిధ్యతను కలిగిఉండాలి. ఇటీవలి సంవత్సరాలలో ప్రపంచంలోని చాలా ప్రాంతాలలో పార్టీల మధ్య సైద్ధాంతిక విభేదాలు తగ్గుముఖం పట్టాయి. ఉదాహరణకు బ్రిటన్‌లోని లేబర్ పార్టీకి, కన్జర్వేటివ్ పార్టీకి మధ్య గల వ్యత్యాసం చాలా తక్కువ. విధానాల రూపకల్పన, అమలు తీరు పట్ల స్థూలంగా విభేదిస్తాయి తప్ప అనేక ప్రాథమికమైన అంశాల పట్ల వారు ఏకీభావం కలిగి ఉన్నారు. మన దేశంలో కూడా ఆర్థిక విధానాలపై అన్ని ప్రధాన పార్టీల మధ్య విభేదాలు తగ్గుముఖం పట్టాయి. నిజంగా భిన్నమైన విధానాలను కోరుకునే వారికి ఎటువంటి ఎంపిక అందుబాటులో లేదు. కొన్నిసార్లు ప్రజలు మరీ భిన్నమైన నాయకులను ఎన్నుకోలేరు కూడా ఎందుకనగా ఉన్న నాయకులే ఒక పార్టీ నుండి మరొక పార్టీకి మారుతూ ఉంటారు కనుక.




You already have so much money. Why do you want to contest the elections?

© Manjul - *DNA*




Does this suggest that in democracies people contest elections only to make money? But isn't it true that there are politicians committed to the well-being of the people?

Let us revise

Can you identify which of the challenges described in this section are being highlighted in these cartoons (on pages 57 to 59)? What are the ways to curb the misuse of money and muscle power in politics?

## How can parties be reformed?

In order to face these challenges, political parties need to be reformed. The question is: Are political parties willing to reform? If they are willing, what has prevented them from reforming so far? If they are not willing, is it possible to force them to reform? Citizens all over the world face this question. This is not a simple question to answer. In a democracy, the final decision is made by leaders who represent political parties. People can replace them, but only by another set of party leaders. If all of them do not wish to reform, how can anyone force them to change?

Let us look at some of the recent efforts and suggestions in our country to reform political parties and its leaders:

- The Constitution was amended to prevent elected MLAs and MPs from changing parties. This was done because many elected representatives were indulging in DEFECTION in order to become ministers or for cash rewards. Now the law says that if

Glossary

***Defection:*** Changing party allegiance from the party on which a person got elected (to a legislative body) to a different party.




మీ దగ్గర ఇప్పటికే చాలా డబ్బు ఉంది కదా. ఇంకా ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయాలనుకుంటున్నారు?

© మంజుల్ - ఔట్ లుక్




ప్రజాస్వామ్యంలో వ్యక్తులు డబ్బు సంపాదన కోసమే ఎన్నికల్లో పోటీ చేస్తారని ఇది సూచిస్తున్నదా? అయితే ప్రజల శ్రేయస్సు కోసం కట్టుబడి ఉన్న రాజకీయ నాయకులు ఉన్నారనేది నిజం కాదా?




ఈ విభాగంలో వివరించిన సవాళ్లలో ఏవి ఈ కార్టూన్లలో (పేజీలు 115 నుండి 119 వరకు) హైలైట్ చేయబడి ఉన్నాయో మీరు గుర్తించగలరా? రాజకీయాలలో డబ్బు, కండబలం దుర్వినియోగాన్ని అరికట్టడానికి మార్గాలు ఏమిటి?

## పార్టీలను ఎలా సంస్కరించవచ్చు?

ఈ సవాళ్లను ఎదుర్కోవాలంటే రాజకీయ పార్టీలను సంస్కరించాలి. ప్రశ్న ఏమిటంటే: రాజకీయ పార్టీలు సంస్కరణలకు సిద్ధంగా ఉన్నాయా? సిద్ధంగా ఉంటే, ఇప్పటివరకు సంస్కరణలకు గురి కాకుండా వాటిని అడ్డుకున్నది ఏమిటి? ఒకవేళ వాటికది ఇష్టం లేకపోతే సంస్కరణల కోసం వాటిని బలవంతం చేయడం సాధ్యమేనా? ప్రపంచవ్యాప్తంగా ఉన్న పౌరులంతా ఈ ప్రశ్నను ఎదుర్కొంటున్నారు. సమాధానం చెప్పడానికి ఇది అంత సులభమైన ప్రశ్న కాదు. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలకు ప్రాతినిధ్యం వహించే నేతలే తుది నిర్ణయం తీసుకుంటారు. ప్రజలు వారి స్థానంలో వేరే వారిని భర్తీ చేయగలరు, కానీ ఎవరితో? వేరొక పార్టీ నాయకులతో మాత్రమే. అయితే వారంతా సంస్కరణలను ఆహ్వానించని వారు అయిన పక్షంలో, మారాల్సిందేనని వారిని ఎవరు బలవంతం చేస్తారు?

రాజకీయ పార్టీలను, వాటి నాయకులను సంస్కరించడానికి మన దేశంలో ఇటీవల జరిగిన కొన్ని ప్రయత్నాలను, సూచనలను చూద్దాం:

- ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎంపీలు పార్టీలు మారకుండా రాజ్యాంగం సవరించబడింది. ఎన్నికైన ప్రజాప్రతినిధులు అనేక మంది మంత్రులు కావడం కోసమో, నగదు బహుమతుల కోసమో **ఫిరాయింపు**లకు పాల్పడుతున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఈ సవరణ జరిగింది. ఇప్పుడు చట్టం ప్రకారం

### పద కోశం

**ఫిరాయింపు:** ఏ పార్టీ నుంచి (శాసనసభకు) ఎన్నికయ్యారో, ఆ పార్టీ పట్ల విధేయతను మార్చుకుని మరో పార్టీ లోకి మారడం




© Keshav - The Hindu

*Do you agree that this form of reforming political parties will be acceptable to them?*

any MLA or MP changes parties, he or she will lose the seat in the legislature. This new law has helped bring defection down. At the same time, this has made any dissent even more difficult. MPs and MLAs have to accept whatever the party leaders decide.

- The Supreme Court passed an order to reduce the influence of money and criminals. Now, it is mandatory for every candidate who contests elections to file an AFFIDAVIT giving details of his property and criminal cases pending against him. The new system has made a lot of information available to the public. But there is no system to check if the information given by the candidates is true. As yet we do not know if it has led to decline in the influence of the rich and the criminals.
- The Election Commission passed an order making it necessary for political parties to hold their organisational elections and file their income tax returns. The parties have started doing so but sometimes it is mere formality. It is not clear if this step has led to greater internal democracy in political parties.

Besides these, many suggestions are often made to reform political parties:


- A law should be made to regulate the internal affairs of political parties. It should be made compulsory for political parties to maintain a register of its members, to follow its own constitution, to have an independent authority, to act as a judge in case of party disputes, to hold open elections to the highest posts.
- It should be made mandatory for political parties to give a minimum number of tickets, about one-third, to women candidates. Similarly, there should be a quota for women in the decision making bodies of the party.
- There should be state funding of elections. The government should give parties money to support their election expenses. This support could be given in kind: petrol, paper, telephone, etc. Or it could be given in cash on the basis of the votes secured by the party in the last election.

These suggestions have not yet been accepted by political parties. If and when these are accepted these could lead to some improvement. But we must be very careful about legal solutions to political problems. Over-regulation of political parties can be counter-productive. This would force all parties to find ways to cheat the law. Besides, political parties will not agree to pass a law that they do not like.

There are two other ways in which political parties can be reformed. One, people can put

**Glossary**

*Affidavit*: A signed document submitted to an officer, where a person makes a sworn statement regarding her personal information.




© కేశవ్ - దీ హిందూ

"ఎన్నికల క్రమశిక్షణ అనేది మాకు సంబంధించినది కాదు.."

*ఈ రకంగా రాజకీయ పార్టీలను సంస్కరించడం వారికి ఆమోదయోగ్యమవుతుందని మీరు అంగీకరిస్తారా?*

ఎవరైనా ఎమ్మెల్యే, ఎంపీలు పార్టీలు మారితే అతను లేదా ఆమె శాసన సభ్యత్వం రద్దవుతుంది. ఫిరాయింపులను తగ్గించేందుకు ఈ కొత్త చట్టం దోహదపడింది. అదే సమయంలో ఇది ఏ రకమైన అసమ్మతినైనా వ్యక్తం చేయడం మరింత కష్టమయ్యేలా చేసింది. పార్టీ నాయకులు తీసుకునే నిర్ణయాలను ఎంపీలు, ఎమ్మెల్యేలు అంగీకరించవలసిందే.

- డబ్బు, నేరస్తుల ప్రభావాన్ని తగ్గించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇప్పుడు ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థి తన ఆస్తి, తనపై కొనసాగుతున్న క్రిమినల్ కేసుల వివరాలను తెలుపుతూ **లిఖిత వాంగ్మూలాన్ని** దాఖలు చేయడం తప్పనిసరి. ఈ నూతనవిధానం ప్రజలకు చాలా సమాచారాన్ని అందుబాటులోకి తెచ్చింది. అయితే అభ్యర్థులు ఇచ్చే సమాచారం నిజమో కాదో తనిఖీ చేసే వ్యవస్థ లేదు. ఈ ఆదేశాల వల్ల ధనవంతులు, నేరస్తుల ప్రభావం ఏమైనా తగ్గిందో లేదో ఇప్పటికీ చెప్పలేము.

- రాజకీయ పార్టీలు తమ సంస్థాగత ఎన్నికలను నిర్వహించడం, ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయడం తప్పనిసరి చేస్తూ ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీలు అలా చేయడం ప్రారంభించాయి. కానీ కొన్నిసార్లు అది కేవలం లాంఛనంగానే జరుగుతున్నది. ఈ చర్య రాజకీయ పార్టీలలో మరింత అంతర్గత ప్రజాస్వామ్యానికి దారితీసిందో లేదో స్పష్టత లేదు.

వీటితో పాటు రాజకీయ పార్టీలను సంస్కరించడానికి తరచుగా అనేక సూచనలు చేయబడతాయి:

- రాజకీయ పార్టీల అంతర్గత వ్యవహారాలను నియంత్రించేందుకు ఒక చట్టం చేయాలి. రాజకీయ పార్టీలు తమ సభ్యుల రిజిస్టర్‌ను నిర్వహించడం, స్వీయకట్టుబాట్లను అనుసరించడం, స్వతంత్ర అధికారం కలిగి ఉండటం, పార్టీ వివాదాల విషయంలో న్యాయమూర్తిగా వ్యవహరించడం, అత్యున్నత పదవులకు బహిరంగ ఎన్నికలు నిర్వహించడం తప్పనిసరి చేయాలి.

- రాజకీయ పార్టీలు మహిళా అభ్యర్థులకు కనీసం మూడింట ఒక వంతు టిక్కెట్లు ఇవ్వడం తప్పనిసరి చేయాలి. అదేవిధంగా పార్టీ యొక్క నిర్ణయాకరణ విభాగంలో మహిళలకు కోటా ఉండాలి.

- ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వమే నిధులను అందించాలి. పార్టీలకు ఎన్నికల ఖర్చుల నిమిత్తం ప్రభుత్వమే డబ్బు ఇవ్వాలి. తన ఈ మద్దతును పెట్రోల్, పేపర్, టెలిఫోన్ మొదలైన వివిధ రూపాలలో అందించవచ్చు లేదా గత ఎన్నికల్లో ఆయా పార్టీలు సాధించిన ఓట్ల ఆధారంగా నగదు రూపంలో అందించవచ్చు.

ఈ సూచనలను రాజకీయ పార్టీలు ఇంకా ఆమోదించలేదు. వీటిని ఎప్పుడు ఆమోదిస్తే అప్పుడు ఇవి కొంత మెరుగుదలకు దారితీయవచ్చు. అయితే రాజకీయ సమస్యలకు చట్టపరమైన పరిష్కారాల విషయంలో మనం చాలా జాగ్రత్తగా ఉండాలి. రాజకీయ పార్టీలపై అధిక నియంత్రణ వ్యతిరేక ఫలితాలను కలిగించే అవకాశం ఉంది. ఇది అన్ని పార్టీలు చట్టాన్ని మోసం చేసేందుకు గల మార్గాలను అన్వేషించేందుకు ఒత్తిడి చేయవచ్చు. అంతేగాక తమకు నచ్చని చట్టాన్ని ఆమోదించడానికి రాజకీయ పార్టీలు అంగీకరించవు.

రాజకీయ పార్టీలను సంస్కరించడానికి మరో రెండు ఇతర మార్గాలు ఉన్నాయి. ఒకటి:

**పద కోశం**

***లిఖిత వాంగ్మూలం***: ఒక వ్యక్తి తన వ్యక్తిగత సమాచారానికి సంబంధించిన ప్రమాణ ప్రకటనను సంతకం చేసి అధికారికి సమర్పించే పత్రం.

pressure on political parties. This can be done through petitions, publicity and agitations. Ordinary citizens, pressure groups and movements and the media can play an important role in this. If political parties feel that they would lose public support by not taking up reforms, they would become more serious about reforms. Two, political parties can improve if those who want this, join political parties. The quality of democracy depends on the degree of public participation. It is difficult to reform politics if ordinary citizens do not take part in it and simply criticise it from the outside. The problem of bad politics can be solved by more and better politics. We shall return to this theme in the final chapter.

## Exercises



1. State the various functions political parties perform in a democracy.
2. What are the various challenges faced by political parties?
3. Suggest some reforms to strengthen parties so that they perform their functions well?
4. What is a political party?
5. What are the characteristics of a political party?
6. A group of people who come together to contest elections and hold power in the government is called a ______________________.
7. Match List I (organisations and struggles) with List II and select the correct answer using the codes given below the lists:

| | **List I** | **List II** |
|---|---|---|
| 1. | Congress Party | A. National Democratic Alliance |
| 2. | Bharatiya Janata Party | B. State party |
| 3. | Communist Party of India (Marxist) | C. United Progressive Alliance |
| 4. | Telugu Desam Party | D. Left Front |

| | 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|---|
| (a) | C | A | B | D |
| (b) | C | D | A | B |
| (c) | C | A | D | B |
| (d) | D | C | A | B |

8. Who among the following is the founder of the Bahujan Samaj Party?
   - A. Kanshi Ram
   - B. Sahu Maharaj
   - C. B.R. Ambedkar
   - D. Jotiba Phule
9. What is the guiding philosophy of the Bharatiya Janata Party?
   - A. Bahujan Samaj
   - B. Revolutionary democracy
   - C. Integral humanism
   - D. Modernity

ప్రజలు రాజకీయ పార్టీలపై ఒత్తిడి తీసుకురావచ్చు. దీనిని అర్జీలు, ప్రచారం, ఆందోళనలు నిర్వహించడం ద్వారా చేయవచ్చు. సాధారణ పౌరులు, ప్రభావ వర్గాలు, ఉద్యమాలు, ప్రసార సాధనాలు ఇందులో కీలక పాత్ర పోషిస్తాయి. సంస్కరణలను చేపట్టకపోతే ప్రజల మద్దతును కోల్పోతామని రాజకీయ పార్టీలు భావిస్తే వారు వాటి అవసర తీవ్రతను గుర్తిస్తారు. రెండు: వీటిని కోరుకునే వారు రాజకీయ పార్టీల్లో చేరితే అవి మెరుగవుతాయి. ప్రజాస్వామ్య నాణ్యత ప్రజల భాగస్వామ్య స్థాయిపై ఆధారపడి ఉంటుంది. రాజకీయాలలో సాధారణ పౌరులు పాల్గొనకపోతే, వాటిని బయటి నుండి విమర్శించడానికే పరిమితమైతే రాజకీయాలను సంస్కరించడం కష్టం. దౌర్భాగ్య రాజకీయాలు అనే సమస్య మరింత మెరుగైన రాజకీయాలతో పరిష్కారమవుతుంది. చివరి అధ్యాయంలో ఈ ఇతివృత్తానికి మనం తిరిగి వద్దాం.

1. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు నిర్వహించే వివిధ విధులను పేర్కొనండి.
2. రాజకీయ పార్టీలు ఎదుర్కొంటున్న వివిధ సవాళ్లు ఏమిటి?
3. పార్టీలు తమ విధులను మెరుగ్గా నిర్వహించేలా వాటిని బలోపేతం చేయడానికి కొన్ని సంస్కరణలను సూచించండి.
4. రాజకీయ పార్టీ అంటే ఏమిటి?
5. రాజకీయ పార్టీ లక్షణాలు ఏమిటి?
6. ఎన్నికల్లో పోటీ చేసి అధికారం పొందడానికి కలిసి వచ్చే వ్యక్తుల సమూహాన్ని --------------- అంటారు.
7. జాబితా I (సంస్థలు, పోరాటాలు)ని జాబితా IIతో జతపరచండి. జాబితాల క్రింద ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానం ఎంచుకోండి.

| | **జాబితా I** | **జాబితా II** |
|---|---|---|
| 1. | కాంగ్రెస్ పార్టీ | ఎ. నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ |
| 2. | భారతీయ జనతా పార్టీ | బి. రాష్ట్ర పార్టీ |
| 3. | కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) | సి. యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ |
| 4. | తెలుగుదేశం పార్టీ | డి. లెఫ్ట్ ఫ్రంట్ |

| | 1 | 2 | 3 | 4 |
|---|---|---|---|---|
| (ఎ) | సి | ఎ | బి | డి |
| (బి) | సి | డి | ఎ | బి |
| (సి) | సి | ఎ | డి | బి |
| (డి) | డి | సి | ఎ | బి |

8. కింది వారిలో బహుజన సమాజ్ పార్టీ స్థాపకుడు ఎవరు?
   - ఎ. కాన్షీరామ్
   - బి. సాహు మహారాజ్
   - సి. బి.ఆర్. అంబేద్కర్
   - డి. జ్యోతిబా పూలే

9. భారతీయ జనతా పార్టీకి మార్గదర్శకమైన తాత్వికత ఏమిటి?
   - ఎ. బహుజన సమాజ్
   - బి. విప్లవ ప్రజాస్వామ్యం
   - సి. సమగ్ర మానవతావాదం
   - డి. ఆధునికత



# Exercises

10. Consider the following statements on parties.

    A. Political parties do not enjoy much trust among the people.

    B. Parties are often rocked by scandals involving top party leaders.

    C. Parties are not necessary to run governments.

    Which of the statements given above are correct?

    (a) A, B, and C (b) A and B (c) B and C (d) A and C

11. Read the following passage and answer the questions given below:

> *Muhammad Yunus is a famous economist of Bangladesh. He received several international honours for his efforts to promote economic and social development for the benefit of the poor. He and the Grameen Bank that he started jointly, received the Nobel Peace Prize for the year 2006. In February 2007, he decided to launch a political party and contest in the parliamentary elections. His objective was to foster proper leadership, good governance and build a new Bangladesh. He felt that only a political party different from the traditional ones would bring about new political culture. His party would be democratic from the grassroots level.*
>
> *The launching of the new party, called Nagarik Shakti (Citizens' Power), has caused a stir among the Bangladeshis. While many welcomed his decision, some did not like it. "Now I think Bangladesh will have a chance to choose between good and bad and eventually have a good government," said Shahedul Islam, a government official. "That government, we hope, would not only keep itself away from corruption but also make fighting corruption and black money a top priority."*
>
> *But leaders of traditional political parties who dominated the country's politics for decades were apprehensive. "There was no debate (over him) winning the Nobel, but politics is different – very challenging and often controversial," said a senior leader of the Bangladesh Nationalist Party. Some others were highly critical. They asked why he was rushing into politics. "Is he being planted in politics by mentors from outside the country," asked one political observer.*

Do you think Yunus made a right decision to float a new political party?

Do you agree with the statements and fears expressed by various people? How do you want this new party organised to make it different from other parties? If you were the one to begin this political party, how would you defend it?



10. పార్టీలపై కింది ప్రకటనలను గమనించండి.

ఎ. రాజకీయ పార్టీలపై ప్రజల్లో అంతగా నమ్మకం లేదు.

బి. పార్టీ అగ్రనేతల ప్రమేయం ఉన్న కుంభకోణాలతో తరచుగా పార్టీలు కుదేలవుతున్నాయి.

సి. ప్రభుత్వాలను నడపడానికి పార్టీలు అవసరం లేదు.

పైన ఇచ్చిన ప్రకటనలలో ఏది సరైనది?

(ఎ) ఎ, బి మరియు సి (బి) ఎ మరియు బి (సి) బి మరియు సి (డి) ఎ మరియు సి

*11. కింది పేరాను చదివి, దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి:*

*ముహమ్మద్ యూనస్ బంగ్లాదేశ్‌కు చెందిన ప్రముఖ ఆర్థికవేత్త. పేదలకు ప్రయోజనం చేకూర్చే ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషికి అనేక అంతర్జాతీయ గౌరవాలు అందుకున్నారు. తను ప్రారంభించిన గ్రామీణ బ్యాంకుతో కలిసి సంయుక్తంగా 2006 సంవత్సరానికి నోబెల్ శాంతి బహుమతిని అందుకున్నారు. ఫిబ్రవరి 2007లో ఒక రాజకీయ పార్టీని ప్రారంభించి పార్లమెంటు ఎన్నికలలో పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. సరైన నాయకత్వం, సుపరిపాలనలను అందించి నూతన బంగ్లాదేశ్‌ను నిర్మించడం అతని లక్ష్యం. సంప్రదాయ పార్టీలకు భిన్నంగా ఉన్న రాజకీయ పార్టీ మాత్రమే నూతన రాజకీయ సంస్కృతిని తీసుకురాగలదని ఆయన భావించారు. ఆయన పార్టీ అట్టడుగు స్థాయి నుంచి ప్రజాస్వామికంగా ఉంటుంది.*

*నాగరిక్ శక్తి (పౌరుల శక్తి) పేరుతో కొత్త పార్టీని ప్రారంభించడం బంగ్లాదేశీయులలో కలకలం రేపింది. ఆయన నిర్ణయాన్ని పలువురు స్వాగతించగా, కొందరికి నచ్చలేదు. "ఇప్పుడు బంగ్లాదేశ్‌కు మంచి, చెడుల మధ్య ఎంచుకునే అవకాశం ఉంటుందని, చివరకు మంచి ప్రభుత్వం వస్తుందని నేను భావిస్తున్నాను" అని ఒక ప్రభుత్వ అధికారి అయిన షాహెదుల్ ఇస్లాం అన్నారు. "ఆ ప్రభుత్వం, అవినీతికి దూరంగా ఉండటమే కాకుండా, అవినీతి, నల్లధనంపై పోరాటానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మేము ఆశిస్తున్నాం." అని ఆయన చెప్పారు.*

*అయితే దశాబ్దాలుగా దేశ రాజకీయాలను శాసించిన సంప్రదాయ రాజకీయ పార్టీల నేతలు ఆందోళనకు గురయ్యారు. "ఆయన నోబెల్ గెలుపొందడంపై ఎలాంటి చర్చ జరగలేదు, కానీ రాజకీయాలు భిన్నమైనవి – చాలా సవాళ్ళతో కూడినవి, తరచుగా వివాదాస్పదమైనవి" అని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ సీనియర్ నాయకుడొకరు వ్యాఖ్యానించారు. మరికొందరు తీవ్ర విమర్శలు చేశారు. రాజకీయాల్లోకి తను ఎందుకు వస్తున్నారని ప్రశ్నించారు. "అతని రాజకీయ రంగ ప్రవేశం వెనుక దేశం బయట నుండి అతడిని నడిపించే శక్తులేవైనా ఉన్నాయా?" అని ఒక రాజకీయ పరిశీలకుడు ప్రశ్నించాడు.*

కొత్త రాజకీయ పార్టీని స్థాపించాలన్న యూనస్ నిర్ణయం సరైనదేనని మీరు భావిస్తున్నారా?

వివిధ వ్యక్తులు చేసిన ప్రకటనలు, వెలిబుచ్చిన భయాలతో మీరు ఏకీభవిస్తారా? ఇతర పార్టీల కంటే భిన్నంగా ఉండేలా ఈ కొత్త పార్టీని ఎలా నిర్వహించాలని మీరు కోరుకుంటున్నారు? ఈ రాజకీయ పార్టీని ప్రారంభించినది మీరే అయితే, మీరు దానిని ఎలా సమర్థించుకుంటారు?



# Outcomes of Democracy

1072CH05

Chapter 5

## Overview

As we begin to wind up our tour of democracy, it is time to move beyond our discussion of specific themes and ask a general set of questions: What does democracy do? Or, what outcomes can we reasonably expect of democracy? Also, does democracy fulfil these expectations in real life? We begin by thinking about how to assess the outcomes of democracy. After some clarity on how to think on this subject, we proceed to look at the expected and actual outcomes of democracy in various respects: quality of government, economic well-being, inequality, social differences and conflict and finally freedom and dignity.



Chapter 5.indd 126 2/20/2024 4:23:17 PM

# ప్రజాస్వామ్య ఫలితాలు

R6D4T9

అధ్యాయం 5

## అవలోకనం

ప్రజాస్వామ్యం గురించిన అధ్యాయాన్ని ముగించడానికి ముందు, నిర్దిష్ట అంశాలు పక్కన పెట్టి క్రింది సాధారణ ప్రశ్నలను అడగడానికి ఇది సరైన సమయం: ప్రజాస్వామ్యం ఏమి చేస్తుంది? లేదా ప్రజాస్వామ్యం నుండి మనం ఎటువంటి సహేతుక ఫలితాలను ఆశించవచ్చు? అలాగే నిజ జీవితంలో ఈ అంచనాలను ప్రజాస్వామ్యం నెరవేరుస్తుందా? ప్రజాస్వామ్యం యొక్క ఫలితాలను ఎలా అంచనా వేయాలో ఆలోచించడం ద్వారా మనం ఈ పాఠాన్ని ప్రారంభిద్దాం. ఈ విషయం పై కొంత స్పష్టత వచ్చిన తరువాత క్రింది వివిధ అంశాలలో ప్రజాస్వామ్యం నుండి ఆశించిన, వాస్తవంగా సాధించిన ఫలితాలను పరిశీలిద్దాం. అవి: ప్రభుత్వ నాణ్యత, ఆర్థిక శ్రేయస్సు, అసమానత, సామాజిక విభేదాలు, సంఘర్షణ మరియు చివరగా స్వేచ్ఛ మరియు గౌరవం.





Chapter 5.indd 127 2/20/2024 4:23:17 PM

## How do we assess democracy's outcomes?



Did we reach these conclusions in Madam Lyngdoh's class? I loved that class because students were not being dictated any conclusions.


Do you remember how students in Madam Lyngdoh's class argued about democracy? This was in Chapter 2 of Class IX textbook. It emerged from that conversation that democracy is a better form of government when compared with dictatorship or any other alternative. We felt that democracy was better because it:

- Promotes equality among citizens;
- Enhances the dignity of the individual;
- Improves the quality of decision-making;
- Provides a method to resolve conflicts; and
- Allows room to correct mistakes.

Are these expectations realised under democracies? When we talk to people around us, most of them support democracy against other alternatives, such as rule by a monarch or military or religious leaders. But not so many of them would be satisfied with the democracy in practice. So we face a dilemma: democracy is seen to be good in principle, but felt to be not so good in its practice. This dilemma invites us to think hard about the outcomes of democracy. Do we prefer democracy only for moral reasons? Or are there some prudential reasons to support democracy too?

Over a hundred countries of the world today claim and practice some kind of democratic politics: they have formal constitutions, they hold elections, they have parties and they guarantee rights of citizens. While these features are common to most of them, these democracies are very much different from each other in terms of their social situations, their economic achievements and their cultures. Clearly, what may be achieved or not achieved under each of these democracies will be very different. But is there something that we can expect from every democracy, just because it is democracy?

Our interest in and fascination for democracy often pushes us into taking a position that democracy can address all socio-economic and political problems. If some of our expectations are not met, we start blaming the idea of democracy. Or, we start doubting if we are living in a democracy. The first step towards thinking carefully about the outcomes of democracy is to recognise that democracy is just a form of government. It can only create conditions for achieving something. The citizens have to take advantage of those conditions and achieve those goals. Let us examine some of the things we can reasonably expect from democracy and examine the record of democracy.




© RK Laxman - *Brushing up the years*

*Is democracy all about coping with multiple pressures and accommodating diverse demands?*



Chapter 5.indd 128 2/20/2024 4:23:17 PM

## ప్రజాస్వామ్యం యొక్క ఫలితాలను మనం ఎలా అంచనా వేస్తాము?



లింగ్డో మేడమ్
తరగతిలో
మనం ఈ ముగింపుకు
వచ్చామా?
ఈ తరగతి నాకు ఇష్టం,
ఎందుకంటే
విద్యార్థులకు
ఎటువంటి ముగింపులు
నిర్దేశించబడవు.


లింగ్డో మేడమ్ తరగతిలోని విద్యార్థులు ప్రజాస్వామ్యం గురించి ఎలా వాదించారో మీకు గుర్తుందా? ఇది IX తరగతి పాఠ్యపుస్తకంలోని 2వ అధ్యాయంలో ఉంది. నియంతృత్వం లేదా మరేదైనా ప్రత్యామ్నాయ పరిపాలనతో పోల్చితే ప్రజాస్వామ్యం మెరుగైన ప్రభుత్వ రూపమని ఆ సంభాషణల ద్వారా తెలిసింది. ప్రజాస్వామ్యం మెరుగైనదిగా మనం భావించాం. ఎందుకంటే ఇది:

- పౌరుల మధ్య సమానత్వాన్ని ప్రోత్సహిస్తుంది;
- వ్యక్తుల యొక్క గౌరవాన్ని పెంచుతుంది;
- నిర్ణయీకరణ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది;
- వైరుధ్యాలను పరిష్కరించడానికి ఒక మార్గాన్ని అందిస్తుంది; మరియు
- తప్పులను సరిదిద్దడానికి అవకాశాలను కల్పిస్తుంది.

ప్రజాస్వామ్యంలో ఈ అంచనాలు నెరవేరతాయా? మన చుట్టూ ఉన్న ప్రజలతో మనం మాట్లాడేటప్పుడు వారిలో ఎక్కువ మంది నియంత లేదా సైనిక లేదా మత పెద్దల పాలన వంటి ఇతర ప్రత్యామ్నాయ పాలనకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యానికి మద్దతునిస్తారు. కానీ ఆచరణలో ఉన్న ప్రజాస్వామ్యం పట్ల వారిలో చాలా మంది సంతృప్తి చెందరు. కాబట్టి మనం ఒక సందిగ్ధంలో ఉంటాం: సిద్ధాంత పరంగా చూస్తే ప్రజాస్వామ్యం చూడడానికి ఉత్తమంగా కనిపిస్తుంది. కానీ దాని ఆచరణలో మాత్రం అంత ఉత్తమమైనది కాదని భావిస్తారు. ఈ సందిగ్ధత ప్రజాస్వామ్యపు ఫలితాలను గూర్చి మరింత లోతుగా ఆలోచించమని మనల్ని ఆహ్వానిస్తుంది. నైతిక కారణాల వలన మాత్రమే మనం ప్రజాస్వామ్యాన్ని ఎంచుకుంటామా? లేదా ప్రజాస్వామ్యానికి మద్దతు ఇవ్వడానికి కొన్ని సముచితమైన కారణాలు ఏమైనా ఉన్నాయా?

ప్రపంచంలో వందకు పైగా దేశాలు నేడు కొన్ని రకాల ప్రజాస్వామ్య రాజకీయాలను కోరుకొని, ఆచరిస్తున్నాయి: వాటికి చట్టపరమైన రాజ్యాంగాలు ఉన్నాయి, అవి ఎన్నికలను నిర్వహిస్తాయి. పార్టీలను కలిగి ఉంటాయి మరియు పౌరుల హక్కులకు హామీ ఇస్తున్నాయి. ఈ లక్షణాలన్నీ చాలా దేశాలలో సాధారణమైనవే అయినప్పటికీ, వారి సామాజిక పరిస్థితులు, ఆర్థిక విజయాలు మరియు వారి సంస్కృతుల దృష్ట్యా ఈ ప్రజాస్వామ్యాలు చాలా భిన్నంగా ఉంటాయి. మొత్తంగా ఈ ప్రతీ ప్రజాస్వామ్య దేశం సాధించగలిగే లేదా సాధించలేని విషయాలు చాలా భిన్నంగా ఉంటాయి. ప్రజాస్వామ్యాన్ని అనుసరించే అన్ని దేశాల నుండి మనం తప్పనిసరిగా ఆశించగలిగేది ఏదైనా ఉందా?

ప్రజాస్వామ్యం పట్ల మనకున్న ఆసక్తి, ఆకర్షణ తరచుగా మనల్ని, ''ప్రజాస్వామ్యం అన్ని సామాజిక-ఆర్థిక మరియు రాజకీయ సమస్యలను పరిష్కరించగలదు'' అనే స్థితికి నెట్టివేస్తుంది. మనం ఆశించిన ఫలితాలు రాకపోతే, ప్రజాస్వామ్య భావనను మనం నిందించడం ప్రారంభిస్తాం. లేదా మనం ప్రజాస్వామ్యంలోనే జీవిస్తున్నామా అనే సందేహం మనకు కలుగుతుంది. ప్రజాస్వామ్యం కేవలం ఒక ప్రభుత్వ రూపమే అని గుర్తించగలగడమే ప్రజాస్వామ్య ఫలితాలను గురించి జాగ్రత్తగా ఆలోచించడానికి మొదటి మెట్టు. ఏదైనా సాధించడానికి తగిన పరిస్థితులను మాత్రమే ఇది సృష్టించగలదు. పౌరులు ఆ పరిస్థితులను సద్వినియోగం చేసుకొని, ఆ లక్ష్యాలను సాధించాలి. ప్రజాస్వామ్యం నుండి మనం ఏమేం ఆశించడం సబబు, వాటిని నెరవేర్చే విషయంలో ప్రజాస్వామ్య రికార్డు ఎలా ఉంది అనే రెండు అంశాలను పరిశీలిద్దాం.




© RK Laxman - *Brushing up the years*

*బహుళ ఒత్తిళ్లను ఎదుర్కోవడం, విభిన్న డిమాండ్లను సర్దుబాటు చేయడమే ప్రజాస్వామ్యమా?*





Chapter 5.indd 129 2/20/2024 4:23:17 PM


## Accountable, responsive and legitimate government

There are some things that democracy must provide. In a democracy, we are most concerned with ensuring that people will have the right to choose their rulers and people will have control over the rulers. Whenever possible and necessary, citizens should be able to participate in decision making, that affects them all. Therefore, the most basic outcome of democracy should be that it produces a government that is accountable to the citizens, and responsive to the needs and expectations of the citizens.

Before we go into this question, we face another common question: Is the democratic government efficient? Is it effective? Some people think that democracy produces less effective government. It is, of course, true that non-democratic rulers do not have to bother about deliberation in assemblies or worry about majorities and public opinion. So, they can be very quick and efficient in decision making and implementation. Democracy is based on the idea of deliberation and negotiation. So, some delay is bound to take place. Does that make democratic government inefficient?

Let us think in terms of costs. Imagine a government that may take decisions very fast. But it may take decisions that are not accepted by the people and may therefore face problems. In contrast, the democratic government will take more time to follow procedures before arriving at a decision. But because it has followed procedures, its decisions may be both more acceptable to the people and more effective. So, the cost of time that democracy pays is perhaps worth it.

*Governmental Secrecy*




© Mike Keefe - Cagle Cartoons Inc.

Now look at the other side – democracy ensures that decision making will be based on norms and procedures. So, a citizen who wants to know if a decision was taken through the correct procedures can find this out. She has the right and the means to examine the process of decision making. This is known as transparency. This factor is often missing from a non-democratic government. Therefore, when we are trying to find out the outcomes of democracy, it is right to expect democracy to produce a government that follows procedures and is accountable to the people. We can also expect that the democratic government develops mechanisms for citizens to hold the government accountable and mechanisms for citizens to take part in decision making whenever they think fit.

If you wanted to measure democracies on the basis of this expected outcome, you would look for the following practices and institutions: regular, free and fair elections; open public debate on

*Can you think of what and how the government knows about you and your family (for example ration cards and voter identity cards)? What are the sources of information for you about the government?*


## జవాబుదారీ, బాధ్యతాయుత మరియు చట్టబద్ధమైన ప్రభుత్వం

ప్రజాస్వామ్యం తప్పనిసరిగా కల్పించాల్సిన అంశాలు కొన్ని ఉన్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ పాలకులను ఎన్నుకునే హక్కును కలిగి ఉంటారని, పాలకులపై నియంత్రణ కలిగి ఉంటారని మనకు బాగా తెలుసు. ప్రజలను ప్రభావితం చేసే నిర్ణయాలు తీసుకునే సందర్భాలు వచ్చినప్పుడు అవసరాన్ని, అవకాశాన్ని బట్టి ప్రజలు కూడా నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో పాల్గొంటారు. అందువలన పౌరులకు జవాబుదారీ వహించే, పౌరుల అవసరాలు మరియు అంచనాలపై స్పందించే ప్రభుత్వాన్ని అందించడం ప్రజాస్వామ్యపు అత్యంత ప్రాథమిక ఫలితం.

మనం ఈ ప్రశ్నలోకి వెళ్ళే ముందు, మరొక సాధారణ ప్రశ్నను ఎదుర్కొంటాం: ప్రజాస్వామ్య ప్రభుత్వం సమర్థవంతమైనదేనా? ఇది కార్యసాధకంగా ఉంటుందా? ప్రజాస్వామ్యం అంత ప్రభావవంతంగా పని చేయని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని కొందరు ప్రజలు భావిస్తారు. ప్రజాస్వామ్యేతర పాలకులు శాసనసభలలో చర్చలను, అధిక సంఖ్యాకుల మరియు ప్రజాభిప్రాయాన్ని పట్టించుకోరనేది నిజమే. కాబట్టి వారు చాలా వేగంగా నిర్ణయాలు తీసుకోవడం, అమలు చేయడం చేయగలరు. ప్రజాస్వామ్యం చర్చలు, సంప్రదింపులు అనే భావనపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి కొంత జాప్యం తప్పదు. ఆ జాప్యం ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని అసమర్థంగా చేస్తుందా?

ఇందులో గల లాభనష్టాలను ఆలోచిద్దాం. అత్యంత వేగంగా నిర్ణయాలు తీసుకునే ప్రభుత్వాన్ని ఊహించండి. అయితే ఆ తీసుకొనే నిర్ణయాలను ప్రజలు ఆమోదించకపోవచ్చు, దానివల్ల సమస్యలను ఎదుర్కోవచ్చు. దీనికి విరుద్ధంగా ఒక నిర్ణయానికి వచ్చే ముందు విధి విధానాలను అనుసరించడానికి ప్రజాస్వామ్య ప్రభుత్వం అధిక సమయం తీసుకుంటుంది. కానీ అది సరైన పద్ధతులను అనుసరించడం వలన ఆ నిర్ణయాలు రెండు విధాలుగా అనగా ప్రజలకు ఆమోదయోగ్యంగాను, ప్రభావవంతంగాను ఉంటాయి. కాబట్టి ప్రజాస్వామ్యం వెచ్చించే సమయం బహుశా విలువైనది.

ప్రభుత్వ రహస్యం




© Mike Keefe - Cagle Cartoons Inc.


ఇప్పుడు మరోవైపు చూద్దాం – నిర్ణయాకరణమనేది సరైన విధివిధానాలపై ఆధారపడి ఉండేలా ప్రజాస్వామ్యం జాగ్రత్తలు తీసుకుంటుంది. కాబట్టి ఒక పౌరురాలు నిర్ణయాకరణం సరైన విధివిధానాల ద్వారా తీసుకోబడిందో, లేదో తెలుసుకోగోరితే తెలుసుకోవచ్చు. నిర్ణయాకరణ ప్రక్రియను పరిశీలించే హక్కు, అవకాశం ఆమెకు ఉంటుంది. దీనినే పారదర్శకత అంటారు. ఈ అంశం ప్రజాస్వామ్యేతర ప్రభుత్వాలలో కనబడదు. కాబట్టి మనం ప్రజాస్వామ్యం యొక్క ఫలితాలను తెలుసుకోవాలని ప్రయత్నించేటప్పుడు విధివిధానాలను అనుసరిస్తూ మరియు ప్రజలకు జవాబుదారీ గల ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యం ఏర్పరుస్తుందని ఆశించవచ్చు. ప్రభుత్వాన్ని జవాబుదారీగా ఉంచుతూ, పౌరులు కోరుకున్న సందర్భాలలో వారు కూడా నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో భాగస్తులయ్యేందుకు తగిన యంత్రాంగాన్ని ప్రజాస్వామ్య ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని మనం ఆశించవచ్చు.

ఆశించిన ఫలితం ఆధారంగా ప్రజాస్వామ్యాలను మీరు అంచనావేయాలనుకుంటే ఇక్కడ ఇవ్వబడిన పద్ధతులు, సంస్థలను చూడండి: నియమిత, స్వేచ్ఛా, న్యాయబద్ధ ఎన్నికలు; ప్రధాన విధాన నిర్ణయాలు, శాసన నిర్ణయాలపై

*ప్రభుత్వానికి మీ గురించి, మీ కుటుంబం గురించిన సమాచారం (ఉదాహరణకు రేషన్ కార్డులు మరియు ఓటరు గుర్తింపు కార్డులు) ఏమి తెలుసు, ఎలా తెలుసు అని మీరు ఆలోచించగలరా? మీకు ప్రభుత్వం గురించిన సమాచారం గురించి తెలుసుకోడానికి మీకు గల ఆధారాలు ఏమిటి?*




Chapter 5.indd 131 2/20/2024 4:23:17 PM




major policies and legislations; and citizens' right to information about the government and its functioning. The actual performance of democracies shows a mixed record on this. Democracies have had greater success in setting up regular and free elections and in setting up conditions for open public debate. But most democracies fall short of elections that provide a fair chance to everyone and in subjecting every decision to public debate. Democratic governments do not have a very good record when it comes to sharing information with citizens. All one can say in favour of democratic regimes is that they are much better than any non-democratic regime in these respects.

In substantive terms, it may be reasonable to expect from democracy a government that is attentive to the needs and demands of the people and is largely free of corruption. The record of democracies is not impressive on these two counts. Democracies often frustrate the needs of the people and often ignore the demands of a majority of its population. The routine tales of corruption are enough to convince us that democracy is not free of this evil. At the same time, there is nothing to show that non-democracies are less corrupt or more sensitive to the people.

There is one respect in which democratic government is certainly better than its alternatives: democratic government is legitimate government. It may be slow, less efficient, not always very responsive or clean. But a democratic government is people's own government. That is why, there is an overwhelming support for the idea of democracy all over the world. As the accompanying evidence from South Asia shows, the support exists in countries with democratic regimes as well as countries without democratic regimes. People wish to be ruled by representatives elected by them. They also believe that democracy is suitable for their country. Democracy's ability to generate its own support is itself an outcome that cannot be ignored.





Democracy is preferred over dictatorship everywhere except Pakistan

Those who agree with one of the statements

| | Bangladesh | India | Nepal | Pakistan | Sri Lanka |
|---|---|---|---|---|---|
| Democracy is preferable | 69 | 70 | 62 | 37 | 71 |
| Sometimes dictatorship is better | 6 | 9 | 10 | 14 | 11 |
| Doesn't matter to me | 25 | 21 | 28 | 49 | 18 |


Very few doubt the suitability of democracy for their own country

How suitable is democracy for your country?




Overwhelming support for democracy

Those who agree with the rule of leaders elected by the people




Source: SDSA Team, *State of Democracy in South Asia*, Delhi: Oxford University Press, 2007


Chapter 5.indd 132 2/20/2024 4:23:18 PM


కాబట్టి, ప్రజాస్వామ్యం యొక్క ఉత్తమమైన ఫలితం అది ప్రజాస్వామ్యం కావటమే! ఈ మానసిక విన్యాసాల అన్నింటి తర్వాత మనం కనుగొన్నది ఇది!





బహిరంగ చర్చ; ప్రభుత్వం, దాని పనితీరుపై పౌరులకు సమాచార హక్కు. ఈ అంశాలలో ప్రజాస్వామ్యాల వాస్తవ పనితీరు మిశ్రమ ఫలితాలనే చూపుతుంది. నియమిత కాలంలో స్వేచ్ఛాయుత ఎన్నికల ఏర్పాటులో, బహిరంగ ప్రజా చర్చలకు అనుగుణమైన పరిస్థితులను కల్పించడంలో ప్రజాస్వామ్యాలు గొప్ప విజయాన్ని సాధించాయి. కానీ ఎన్నికలలో ప్రతి ఒక్కరికీ సముచిత అవకాశం కల్పించడంలో, ప్రతీ నిర్ణయాన్నీ బహిరంగ చర్చకు పెట్టడంలో చాలా ప్రజాస్వామ్యాలు వెనుకబడి ఉన్నాయి. పౌరులతో సమాచారాన్ని పంచుకునే విషయంలో ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు ఏమంత మంచి రికార్డు లేదు. అయితే, ఈ అంశాలలో ఇతర ప్రజాస్వామ్యేతర పాలనా రూపాల కన్నా ప్రజాస్వామ్య పాలన మెరుగ్గా ఉందని ప్రతీ ఒక్కరు అంగీకరిస్తారు.

వాస్తవంగా ప్రజల అవసరాలు, కోరికల పట్ల శ్రద్ధవహించే మరియు అవినీతి రహిత ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యం నుండి ఆశించడం సరైనదే: పై రెండు అంశాలలో ప్రజాస్వామ్య విజయాల రికార్డు చెప్పదగినంత గొప్పగా ఏమీ లేదు. అవి: ప్రజాస్వామ్యాలు ఎప్పుడూ ప్రజల ఆకాంక్షలను నిరాశపరుస్తుంటాయి, తరచుగా తమ జనాభాలో అధిక సంఖ్యాకుల కోరికలను విస్మరిస్తుంటాయి. నిత్యం అలవాటుగా వినే అవినీతి కథలు ప్రజాస్వామ్యం ఈ చెడు లక్షణాలనుండి నుండి విముక్తి పొందలేదని మనల్ని ఒప్పుకోనేటట్లు చేస్తాయి. అదే సమయంలో ప్రజాస్వామ్యేతర దేశాలు తక్కువ అవినీతివంతమైనవని లేదా ప్రజల సమస్యల పట్ల బాగా స్పందిస్తాయని చెప్పడానికి ఏమీ లేదు.

ప్రజాస్వామ్య ప్రభుత్వం దాని ప్రత్యామ్నాయాల కంటే కనీసం ఒక అంశంలో కచ్చితంగా మెరుగైనది: ప్రజాస్వామ్య ప్రభుత్వం చట్టబద్ధమైన ప్రభుత్వం. ఇది నెమ్మదిగాను, తక్కువ సమర్థత కలిగినది గాను, ఎల్లప్పుడూ సరిగా స్పందించనిదిగాను, పారదర్శకం కానిదిగాను ఉండవచ్చు. కానీ ప్రజాస్వామ్య ప్రభుత్వం అనేది ప్రజల సొంత ప్రభుత్వం. అందుకే ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య భావనకు విస్తృతమైన సమర్థన ఉంది. దక్షిణాసియా నుండి వచ్చిన ఋజువులను బట్టి, ప్రజాస్వామ్య పాలనలో గల దేశాలకు ఉన్న సమర్థత ప్రజాస్వామ్యేతర దేశాలకు కూడా ఉంది. ప్రజలు తాము ఎన్నుకోబడిన ప్రతినిధులచే పాలించబడాలని కోరుకుంటారు. ప్రజాస్వామ్యం తమ దేశానికి తగినదని కూడా వారు నమ్ముతున్నారు. తనకు కావలిసిన మద్దతుని తానే సృష్టించుకోగల సామర్థ్యాన్ని కలిగి ఉండడం ప్రజాస్వామ్యం విస్మరించలేని ఫలితాల్లో ఒకటి.




| | బంగ్లాదేశ్ | ఇండియా | నేపాల్ | పాకిస్తాన్ | శ్రీలంక |
|---|---|---|---|---|---|
| ప్రజాస్వామ్యం కోరదగినది | 69 | 70 | 62 | 37 | 71 |
| కొన్నిసార్లు నియంతృత్వమే నయం | 6 | 9 | 10 | 14 | 11 |
| నాకు ఏదైనా ఒక్కటే | 25 | 21 | 28 | 49 | 18 |








Chapter 5.indd 133 2/20/2024 4:23:18 PM

## Economic growth and development


If democracies are expected to produce good governments, then is it not fair to expect that they would also produce development? Evidence shows that in practice, many democracies did not fulfil this expectation.

If you consider all democracies and all dictatorships for the fifty years between 1950 and 2000, dictatorships have slightly higher rate of economic growth. The inability of democracy to achieve higher economic development worries us. But this alone cannot be reason to reject democracy. As you have already studied in economics, economic development depends on several factors: country's population size, global situation, cooperation from other countries, economic priorities adopted by the country, etc. However, the difference in the rates of economic development between less developed countries with dictatorships and democracies is negligible. Overall, we cannot say that democracy is a guarantee of economic development. But we can expect democracy not to lag behind dictatorships in this respect.

When we find such significant difference in the rates of economic growth between countries under dictatorship and democracy, it is better to prefer democracy as it has several other positive outcomes.

*Cartoon on this page and next three pages tell us about the disparities between the rich and poor. Should the gains of economic growth be evenly distributed? How can the poor get a voice for a better share in a nation? What can the poor countries do to receive a greater share in the world's wealth?*

*The Rich Get Buff*




© RJ Matson - Cagle Cartoons Inc.



Chapter 5.indd 134 2/20/2024 4:23:18 PM


## ఆర్థికవృద్ధి, అభివృద్ధి

ప్రజాస్వామ్యాలు మంచి ప్రభుత్వాలను అందించాలని ఆశించినప్పుడు, ఆయా ప్రభుత్వాలు అభివృద్ధిని సాధించాలని అనుకోవడం తప్పా? ఆచరణలో చాలా ప్రజాస్వామ్యాలు ఈ ఆకాంక్షలను నెరవేర్చలేదని ఆధారాలు తెలియజేస్తున్నాయి.

1950 మరియు 2000 మధ్య అనగా గత యాభై సంవత్సరాలలో అన్ని ప్రజాస్వామ్యాలను, అన్ని నియంతృత్వాలను పరిగణనలోకి తీసుకుంటే, నియంతృత్వాలు కొద్దిమేర అధిక ఆర్థిక వృద్ధిని సాధించినట్లు మీరు గమనిస్తారు. ప్రజాస్వామ్యాలు అధిక ఆర్థికాభివృద్ధిని సాధించలేకపోవడం మనల్ని ఆందోళనకు గురిచేస్తోంది. అయితే ప్రజాస్వామ్యాన్ని తిరస్కరించడానికి ఇదొక్కటే కారణం కాదు. మీరు ఇప్పటికే ఆర్థికశాస్త్రంలో చదువుకున్నట్లుగా, ఆర్థికాభివృద్ధి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది: దేశ జనాభా పరిమాణం, ప్రపంచ పరిస్థితి, ఇతర దేశాల సహకారం, దేశం అనుసరించిన ఆర్థిక ప్రాధాన్యతలు మొదలైనవి. అయితే తక్కువ అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్య, నియంతృత్వ దేశాల మధ్య ఆర్థికాభివృద్ధి రేటులో వ్యత్యాసం ఏమంత పరిగణించదగినది కాదు. మొత్తం మీద, ప్రజాస్వామ్యం ఆర్థికాభివృద్ధికి హామీ అని మనం చెప్పలేము. అయితే ప్రజాస్వామ్యం ఈ విషయంలో నియంతృత్వాల కంటే వెనుకబడి ఉండదని మనం ఆశించవచ్చు.

నియంతృత్వం, ప్రజాస్వామ్య దేశాల మధ్య ఆర్థిక వృద్ధి రేటులో ఇంత ముఖ్యమైన వ్యత్యాసాన్ని మనం కనుగొన్నప్పుడు, ప్రజాస్వామ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం మంచిది, ఎందుకంటే ఇది అనేక ఇతర సానుకూల ఫలితాలను కలిగి ఉంది.

*ఈ పేజీలోని మరియు తదుపరి మూడు పేజీలలోని వ్యంగ్య చిత్రాలు ధనిక, పేదల మధ్య అసమానతలను తెలియజేస్తాయి. ఆర్థిక వృద్ధి లాభాలు సమానంగా పంపిణీ చేయాలా? దేశంలో మెరుగైన వాటా కోసం పేదలు తమ గొంతుకను ఎలా వినిపించవచ్చు? ప్రపంచ సంపదలో ఎక్కువ వాటా పొందడానికి పేద దేశాలు ఏమి చేయాలి?*




*రిచ్ గేట్ బఫ్*

© RJ Matson - Cagle Cartoons Inc.




Chapter 5.indd 135 2/20/2024 4:23:18 PM

# Economic outcomes of democracy

Arguments about democracy tend to be very passionate. This is how it should be, for democracy appeals to some of our deep values. These debates cannot be resolved in a simple manner. But some debates about democracy can and should be resolved by referring to some facts and figures. The debate about the economic outcomes of democracy is one such debate. Over the years, many students of democracy have gathered careful evidence to see what the relationship of democracy with economic growth and economic inequalities is. The tables and the cartoon here present some of the evidences:

*Poor Kids*




© Jimmy Margulies - Cagle Cartoons Inc.

- Table 1 shows that on an average dictatorial regimes have had a slightly better record of economic growth. But when we compare their record only in poor countries, there is virtually no difference.
- Table 2 shows that within democracies there can be very high degree of inequalities. In democratic countries like South Africa and Brazil, the top 20 per cent people take away more than 60 per cent of the national income, leaving less than 3 per cent for the bottom 20 per cent population. Countries like Denmark and Hungary are much better in this respect.
- You can see in the cartoon, there is often inequality of opportunities available to the poorer sections.

**What would be your verdict on democracy if you had to base it purely on economic performance of democratic regimes in terms of growth and equal distribution?**

### Table 1

### Rates of economic growth for different countries, 1950 – 2000

| Type of regimes and countries | Growth Rate |
|---|---|
| All democratic regimes | 3.95 |
| All dictatorial regimes | 4.42 |
| Poor countries under dictatorship | 4.34 |
| Poor countries under democracy | 4.28 |

Source: A Przeworski, M E Alvarez, J A Cheibub and F Limongi, *Democracy and Development: Political Institutions and Well-Being in the World, 1950 -1990.* Cambridge, Cambridge University Press, 2000.

### Table 2

### Inequality of income in selected countries

| Name of the Countries | % share of national income | |
|---|---|---|
| | Top 20 % | Bottom 20 % |
| South Africa | 64.8 | 2.9 |
| Brazil | 63.0 | 2.6 |
| Russia | 53.7 | 4.4 |
| USA | 50.0 | 4.0 |
| United Kingdom | 45.0 | 6.0 |
| Denmark | 34.5 | 9.6 |
| Hungary | 34.4 | 10.0 |






Chapter 5.indd 136 2/20/2024 4:23:18 PM

# ప్రజాస్వామ్యం యొక్క ఆర్థిక ఫలితాలు

ప్రజాస్వామ్యం గురించిన వాదనలు చాలా ఉద్వేగ భరితంగా ఉంటాయి. ఇది అలాగే ఉండాలి. ఎందుకంటే ప్రజాస్వామ్యం అంతర్లీనంగా మనలో లోతైన విలువలను తట్టి లేపుతుంది. ఈ వాదనలను సులువైన పద్ధతిలో పరిష్కరించలేము. కానీ ప్రజాస్వామ్య వ్యవస్థ గురించిన కొన్ని వాదనలను కొన్ని వాస్తవాలు, గణాంకాల ఆధారంగా పరిష్కరించవచ్చు, పరిష్కరించాలి.అటువంటి వాదనలలో ప్రజాస్వామ్య ఆర్థిక ఫలితాల గురించిన వాదన ఒకటి. అనేక సంవత్సరాలుగా ప్రజాస్వామ్యాన్ని అధ్యయనం చేసేవారు ప్రజాస్వామ్యానికి ఆర్థిక వృద్ధి, ఆర్థిక అసమానతలతో గల సంబంధాన్ని గురించిన ఋజువులను జాగ్రత్తగా సేకరించారు. ఇక్కడ ఉన్న పట్టికలు, వ్యంగ్య చిత్రం కొన్ని సాక్ష్యాలను అందిస్తున్నాయి:

పేద పిల్లలు




© Jimmy Margulies - Cagle Cartoons Inc.

- మొత్తం మీద నియంతృత్వ ప్రభుత్వాలు కొంచెం మెరుగైన ఆర్థికావృద్ధిని నమోదు చేస్తున్నట్లు పట్టిక 1 చూపుతుంది. కానీ నియంతృత్వ ప్రభుత్వాలు ఉన్న పేద దేశాల రికార్డులతో పోలిస్తే వాస్తవానికి ఏ విధమైన తేడా లేదు.
- ప్రజాస్వామ్య దేశాల మధ్య చాలా ఎక్కువ స్థాయిలో అసమానతలు ఉన్నట్లు పట్టిక 2 చూపుతుంది. దక్షిణాఫ్రికా, బ్రెజిల్ వంటి ప్రజాస్వామ్య దేశాలలో పై 20 శాతం మంది ప్రజలు జాతీయ ఆదాయంలో 60 శాతానికి పైగా పొందుతుండగా, అట్టడుగు 20 శాతం మంది ప్రజలు మూడు శాతం కంటే తక్కువ జాతీయాదాయాన్ని మాత్రమే పొందగలుగుతున్నారు. డెన్మార్క్, హంగరీ వంటి దేశాలు ఈ విషయంలో చాలా మెరుగ్గా ఉన్నాయి.
- పేద వర్గాలకు అందుబాటులో ఉన్న అవకాశాలలో ఎప్పుడూ అసమానతలు ఉండడం మీరు వ్యంగ్య చిత్రంలో చూడవచ్చు.

**ప్రజాస్వామ్య దేశాల ఆర్థిక పనితీరును పూర్తిగా వృద్ధి, సమాన పంపిణీ అనే అంశాల ఆధారంగానే కొలవవలసివస్తే ప్రజాస్వామ్యంపై నీ తీర్పు ఏమిటి?**

పట్టిక 1

1950–2000 మధ్య వివిధ దేశాల ఆర్థికవృద్ధి రేట్లు

| ప్రభుత్వ మరియు దేశం యొక్క రకం | వృద్ధి రేటు |
|---|---|
| అన్ని ప్రజాస్వామ్య ప్రభుత్వాలు | 3.95 |
| అన్ని నియంతృత్వ ప్రభుత్వాలు | 4.42 |
| నియంతృత్వ పరిపాలనలోని పేద దేశాలు | 4.34 |
| ప్రజాస్వామ్య పరిపాలనలోని పేద దేశాలు | 4.28 |

మూలం: A Przeworski, M E Alvarez, J A Cheibub and F Limongi, *ప్రజాస్వామ్యం మరియు అభివృద్ధి: రాజకీయ సంస్థలు మరియు ప్రపంచంలోని శ్రేయస్సు, 1950 - 1990* కేంబ్రిడ్జ్, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ 2000.

పట్టిక 2

ఎంపిక చేసిన దేశాల ఆదాయాలలో అసమానతలు

| దేశాల పేర్లు | జాతీయ ఆదాయ వాటా % | |
|---|---|---|
| | 20 % కన్నా ఎక్కువ | 20 % కన్నా తక్కువ |
| దక్షిణాఫ్రికా | 64.8 | 2.9 |
| బ్రెజిల్ | 63.0 | 2.6 |
| రష్యా | 53.7 | 4.4 |
| అమెరికా | 50.0 | 4.0 |
| యునైటెడ్ కింగ్ డం | 45.0 | 6.0 |
| డెన్మార్క్ | 34.5 | 9.6 |
| హంగేరి | 34.4 | 10.0 |






Chapter 5.indd 137 2/20/2024 4:23:18 PM

## Reduction of inequality and poverty

Perhaps more than development, it is reasonable to expect democracies to reduce economic disparities. Even when a country achieves economic growth, will wealth be distributed in such a way that all citizens of the country will have a share and lead a better life? Is economic growth in democracies accompanied by increased inequalities among the people? Or do democracies lead to a just distribution of goods and opportunities?

*Voice of the Poor*




© Ares - *Best of Latin America*, Cagle Cartoons Inc.

Democracies are based on political equality. All individuals have equal weight in electing representatives. Parallel to the process of bringing individuals into the political arena on an equal footing, we find growing economic inequalities. A small number of ultra-rich enjoy a highly disproportionate share of wealth and incomes. Not only that, their share in the total income of the country has been increasing. Those at the bottom of the society have very little to depend upon. Their incomes have been declining. Sometimes they find it difficult to meet their basic needs of life, such as food, clothing, house, education and health.

In actual life, democracies do not appear to be very successful in reducing economic inequalities. In Class IX Economics textbook, you have already studied about poverty in India. The poor constitute a large proportion of our voters and no party will like to lose their votes. Yet democratically elected governments do not appear to be as keen to address the question of poverty as you would expect them to. The situation is much worse in some other countries. In Bangladesh, more than half of its population lives in poverty. People in several poor countries are now dependent on the rich countries even for food supplies.



Democracy is a rule of the majority. The poor are in majority. So democracy must be a rule of the poor. How can this not be the case?



Chapter 5.indd 138 2/20/2024 4:23:18 PM

## అసమానత, పేదరికాల తగ్గింపు

ప్రజాస్వామ్యాలలో అభివృద్ధి కంటే ఆర్థిక అసమానతల తగ్గింపును ఆశించడం సముచితమని భావించవచ్చు. ఒక దేశం ఆర్థిక అభివృద్ధిని సాధించినప్పటికీ ఆ దేశ పౌరులందరికీ సంపదలో సరైన భాగము లభించేలా, వారు మెరుగైన జీవనం గడిపేలా సంపదను పంపిణీ చేయగలమా? ప్రజాస్వామ్యాలలో ఆర్థిక వృద్ధితో పాటు ప్రజల మధ్య అసమానతలు కూడా పెరుగుతున్నాయా? లేక ప్రజాస్వామ్యాల వలన వస్తువులు, అవకాశాల న్యాయబద్ధ పంపిణీ జరుగుతుందా?

*పేదల గళం*




© Ares - *Best of Latin America*, Cagle Cartoons Inc.

ప్రజాస్వామ్యాలు రాజకీయ సమానత్వం పై ఆధారపడి ఉంటాయి. ప్రతినిధులను ఎన్నుకోవడంలో వ్యక్తులందరికీ సమాన ప్రాధాన్యత ఉంటుంది.సమానత్వం ప్రాతిపదికన రాజకీయ రంగంలోకి వ్యక్తులందరినీ తీసుకువచ్చే ప్రక్రియకు సమాంతరంగా ఆర్థిక అసమానతలు పెరగడం కూడా మనం గమనిస్తాం. కొద్దిమంది అతిసంపన్నులు సంపద, ఆదాయాలలో ఎక్కువ భాగాన్ని అనుభవిస్తున్నారు. అంతేకాదు, దేశం యొక్క మొత్తం ఆదాయంలో వీరి వాటా పెరుగుతూనే ఉంది. సమాజంలో అట్టడుగున ఉన్నవారు కనీస అవసరాలకు కూడా నోచుకోవడం లేదు. వారి ఆదాయాలు క్షీణిస్తూనే ఉన్నాయి. కొన్నిసార్లు వారు తమ కనీస జీవన అవసరాలైన ఆహారం, దుస్తులు, ఇల్లు, విద్య మరియు ఆరోగ్య అవసరాలను తీర్చుకోవడం కూడా కష్టంగా ఉంటుంది.


వాస్తవ జీవితంలో ఆర్థిక అసమానతలను తగ్గించడంలో ప్రజాస్వామ్యాలు పెద్దగా విజయవంతమైనట్లు కనిపించడం లేదు. IX తరగతి అర్థశాస్త్రం పాఠ్యపుస్తకంలో మీరు ఇప్పటికే భారతదేశంలో పేదరికం గురించి అధ్యయనం చేశారు. మన ఓటర్లలో పేదల శాతం చాలా ఎక్కువ, ఏ పార్టీ కూడా వారి ఓట్లను వదులుకోవడానికి ఇష్టపడదు. అయినప్పటికీ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలు పేదరికాన్ని నివారించడానికి మీరు ఆశించినంతగా శ్రద్ధ వహిస్తున్నట్లు కనిపించడం లేదు. మరికొన్ని దేశాలలో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. బంగ్లాదేశ్‌లో దాని జనాభాలో సగానికిపైగా పేదరికంలో నివసిస్తున్నారు. అనేక పేద దేశాలలో ప్రజలు ప్రస్తుతం తమ కనీస ఆహార అవసరాల కోసం ధనిక దేశాలపై ఆధారపడుతున్నారు.



ప్రజాస్వామ్యం అంటే అధిక సంఖ్యాకుల పాలన. పేదలే అధిక సంఖ్యాకులుగా ఉన్నారు. కాబట్టి ప్రజాస్వామ్యం పేదల పాలనగా ఉండాలి. ఇలా కాకుండా ఎలా?


Chapter 5.indd 139 2/20/2024 4:23:18 PM

*World's Wealth Owned by a Few*




© Manny Francisco - *The Phillippines*, Cagle Cartoons Inc.

## Accommodation of social diversity

Do democracies lead to peaceful and harmonious life among citizens? It will be a fair expectation that democracy should produce a harmonious social life. We have seen in the earlier chapters how democracies accommodate various social divisions. We saw in the first chapter how Belgium has successfully negotiated differences among ethnic populations. Democracies usually develop a procedure to conduct their competition. This reduces the possibility of these tensions becoming explosive or violent.


No society can fully and permanently resolve conflicts among different groups. But we can certainly learn to respect these differences and we can also evolve mechanisms to negotiate the differences. Democracy is best suited to produce this outcome. Non-democratic regimes often turn a blind eye to or suppress internal social differences. Ability to handle social differences, divisions and conflicts is thus a definite plus point of democratic regimes. But the example of Sri Lanka reminds us that a democracy must fulfil two conditions in order to achieve this outcome:

- It is necessary to understand that democracy is not simply rule by majority opinion. The majority always needs to work with the minority so that governments function to represent the general view. Majority and minority opinions are not permanent.
- It is also necessary that rule by majority does not become rule by majority community in terms of religion or race or linguistic group, etc. Rule by majority means that in case of every decision or in case of

All you are saying is that democracy ensures that people do not break each other's head. This is not harmony. Should we be happy about it?



ప్రపంచ సంపద కొందరికే సొంతం




© Manny Francisco - *The Phillippines*, Cagle Cartoons Inc.

